తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
మహబూబ్‌నగర్ : fb.com/vaartha
PUBLISHED FROM MAHABUBNAGAR, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
24-3-2024 ఆదివారం సంపుటి : 30 సంచిక : 53, పేజీలు : 10+4 వెల : 8.00





శనివారం థింపూలో ప్రధాని మోడీకి వీడ్కోలు పలుకుతున్న భూటాన్ రాజు జిగ్మే ఖేసర్ నామ్‌గేల్ వాంగ్‌చుక్

## భూటాన్ 13వ పంచవర్ష ప్రణాళికకు 10వేల కోట్ల ప్యాకేజ్

>> జిగ్మే ఖేసర్ నామ్‌గేల్ వాంగ్‌చుక్ తనకు వీడ్కోలు చెప్పేందుకు ప్రధాని షేరింగ్ టోబ్గేతో కలిసి ఎయిర్‌పోర్టుకు వచ్చారు. తాను ఢిల్లీకి బయలుదేరుతుండగా విమానాశ్రయానికి వచ్చినందుకు భూటాన్ రాజుకు ధన్యవాదాలని, ఇదినేను మీనుండి పొందినప్రత్యేక గౌరవంగాభావిస్తున్నట్లు తెలిపారు. 2దేశాలమధ్య జరిగిన చర్చలు పరస్పర స్నేహాన్ని మరింత బలపరుస్తాయని దేశ అత్యున్నతపురస్కారం ప్రధానంచేసినందుకు కృతజ్ఞతలు అని మోడీ తన సోషల్‌మీడియాలో రాసుకొచ్చారు.

## స్థానిక అవసరాలకు 'ఉచిత ఇసుక'

>> రవాణాకు అనుమతించాలని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చింది. వివిధ గ్రామాల నుంచి తమ ఇళ్ల నిర్మాణాలు, స్థానిక అవసరాలకు ఇసుక రవాణాకు అనుమతి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వానికి వరుసగా విజ్ఞప్తులు వేస్తున్నాయి. తమ ప్రాంతాల్లోని ఇసుకను ఇతర ప్రాంతాలను తరలించకుండా... అందుబాటులో ఉండాలని గ్రామీణ ప్రాంతాల ప్రజల నుంచి విజ్ఞప్తులు అందాయి, ఈ నేపథ్యంలో గ్రామాల్లో నిర్మాణాలకు ఆటంకం లేకుండా స్థానిక అవసరాల కోసం సమీప వాగుల నుంచి ఉచితంగా ఇసుక రవాణా చేసుకునేందుకు అనుమతి ఇవ్వాలని ప్రభుత్వం భావించింది. ఈ మేరకు కలెక్టర్లకు గనుల శాఖ ముఖ్య కార్యదర్శి మహేశ్ దత్ ఎక్కా శనివారం ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఇసుక మైనింగ్ గనిబంధనలు–2015 కచ్చితంగా అమలు చేయాలని పేర్కొన్నారు. ఇసుక తవ్వకాలు,రవాణా,స్థానికంగా అందుబాటులో ఉండడం,ఇళ్ల నిర్మాణ పథకాలకు ఉచితంగా సరఫరా వంటి నిబంధనలు అమలు చేయాలని స్పష్టం చేశారు. గ్రామాల్లో నిర్మాణాలు ఆగిపోవద్దని, ఇళ్ల నిర్మాణాలు చేసుకునే వారు,అవసరం ఉన్నవారు ట్రాక్టర్లు,ఎడ్లబండ్ల ద్వారా ఉచితంగా ఇసుక రవాణా చేసుకునేందుకు అధికారులు అనుమతులు ఇవ్వాలని కలెక్టర్లను ఆదేశించారు. నిబంధనలు ఉల్లంఘించినట్లయితే సంబంధిత బాధ్యులపై చర్యలు తీసుకుంటామని మహేశ్ దత్ ఎక్కా తన ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు.

## చీకటిలో హైదరాబాద్.. గంటసేపు ఎర్త్ అవర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి23:** విద్యుత్ వెలుగులతో రాత్రుళ్ళ జిగేల్ మనేలా ఉండే హైదరాబాద్ శనివారం రాత్రి గంటపాటు చీకటిగా మారింది. రాజ్‌భవన్, సచివాలయం, అసెంబ్లీ, అంబేద్కర్ విగ్రహం పరిసరాలు,బుద్ధ విగ్రహం,దుర్గంచెరువు కేబుల్ బ్రిడ్జీ,చార్మినార్, ప్రభుత్వ ప్రధాన కార్యాలయాలతో పాటు అపార్ట్‌మెంట్లు,ఇలా కమ్యూనిటీల్లోనూ గంటసేపు స్వచ్ఛందంగా ప్రజలు విద్యుత్‌ను నిలిపివేశారు. వరల్డ్ వైడ్ ఫండ్ ఫర్ నేచర్(డబ్ల్యూడబ్ల్యూఎఫ్) సంస్థ శనివారం రాత్రి 8–30 నుంచి 9–30 గంటల వరకు ఎర్త్ అవర్(ఎర్త్ అవర్ 2024)కు పిలుపునిచ్చింది. ఆ సమయంలో ప్రపంచవ్యాప్తంగా విద్యుత్ అత్యవసరం.కాని విద్యుత్ వాడకాన్ని నిలిపివేశారు. తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ఒక గంట పాటు లైట్లు ఆఫ్ చేసి దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఎర్త్ అవర్‌లో పాలుపంచుకున్నారు. అటవీ పర్యావరణ శాఖ ముఖ్యకార్యదర్శి వాణి ప్రసాద్, సంయుక్త కార్యదర్శి సూర్య భాస్కర్,ఇతర ఉన్నతాధికారులు,సచివాలయ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వరల్డ్ వైడ్ ఫండ్ ఫర్ నేచర్ సంస్థ ప్రతినిధులు 60 నెంబర్ ఆకృతిగా ఏర్పడి కొవ్వొత్తులు ప్రదర్శించారు.

## జనంలోనే ఉంటా

>> జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో సందర్శకులను కలుసుకుని వారి బాధలను నేరుగా వినడంతో పాటు సంబంధిత శాఖలకు సూచనలు కూడా చేశారు. కొన్ని సమస్యలను ఎన్నికల నియమావళి ముగియగానే చర్యలు తీసుకుంటామని సిఎం రేవంత్ స్పష్టం చేశారని తెలుస్తోంది. అలాగే 317 జీవో బాధిత ఉద్యోగులు కూడా కలిశారు. ఇందులో భాగంగా మహబూబ్‌నగర్‌కు చెందిన రెవెన్యూ ఉద్యోగి దయాకర్ కలిశారు. 317 జీవో కారణంగా ఎదురవుతున్న ఇబ్బందులను ముఖ్యమంత్రికి వివరించారు. దీనికి స్పందించిన సిఎం రేవంత్ లోక్‌సభ ఎన్నికల నియమావళి ముగియగానే 317 ఇబ్బందులను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఉద్యోగి దయాకర్ ముఖ్యమంత్రిని కలిసి ఆయన మెడలో కండువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చారు. ఆ తర్వాత ఓ దరఖాస్తును ముఖ్యమంత్రి చేతికి ఇచ్చారు. తర్వాత ఆయనతో కలిసి ఫోటో దిగారు. ఇందుకు సంబంధించిన వీడియోను రేవంత్‌రెడ్డి షేర్ చేస్తూ ట్వీట్ చేశారు. 'నేను చేరలేని దూరం కాదు, దొరకనంత దుర్గం కాదు,సామాన్యుడి మనిషిని నేను.. సకల జనహితుడను నేను' అని ఆ ట్వీట్‌లో పేర్కొన్నారు. తాను ముఖ్యమంత్రి అయ్యినప్పటికీ సామాన్య జనంతో కలిసిపోయే వ్యక్తిత్వం కలిగిన వ్యక్తిగా భావం వచ్చేటట్లు ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

## మరో ముగ్గురు

>> మిగిలిన ఆరు స్థానాల్లో నాలుగు రెడ్లకు, ఒకటి కమ్మకు, ఒకటి వెలమ సామాజిక వర్గానికి బిఆర్ఎస్ టిక్కెట్ ఇచ్చారు. హైదరాబాద్ టిక్కెట్ కూడా బీసీ వర్గానికి ఇవ్వబోతున్నట్లు సమాచారం.

## మే లేదా జూన్‌లో కులగణన

>> నెలలో నిర్వహించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. కులగణను రాష్ట్రంలో పూర్తిస్థాయిలో ఎలా నిర్వహించాలి, ఎప్పటి లోగా పూర్తి చేయాలి.. ఎవరు నిర్వహిస్తారనే వాటిపై మార్గదర్శకాలను రూపొందించనున్నారు. సీఎంతో బీసీ కమిషన్ భేటీ అనంతరం ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలు జారీ అయ్యే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.

## కవిత ఇడి కస్టడీ మరో 3 రోజులు

>> ఆమెతరపు న్యాయవాదులు కట్టుకథలుఅల్లుతున్నారని,ఇదంతా అవాస్తవమని వారు వెల్లడించారు. కవితను హైదరాబాద్‌లోని ఆమె నివాసంలో అరెస్టు చేసిన సమయంలో ఆమె బంధువులు, సన్నిహితులు కొందరి ఫోన్‌లను జప్తు చేయడం జరిగిందని, ఇందులో కవిత సమీప బంధువు శరణ్ కూడా వున్నాడని, ఆ ఐతే ఆయన ఇప్పటి వరకు పత్తాలేకుండా పోయాడని ఈడీ అధికారులు కోర్టుకు తెలిపారు. కవిత కుటుంబ సభ్యుల వ్యాపార లావాదేవీలపై విచారణ జరుగుతోందని, అయితే బంధువుల వ్యాపారాల తాలూకు వివరాలను కవిత తమకు చెప్పడంలేదని ఈడీ అధికారులు కోర్టుకు తెలిపారు. కవిత అరెస్టు ముందు ఈ స్కాంలో ఆమె పాత్ర గురించి సమాచార సేకరణకోసం ఆమె ఫోన్లను కోరగా అప్పటికే వాటిలోని సమాచారాన్ని ఆమె ధ్వంసం చేసిందని ఈడీ అధికారులు కోర్టుకు తెలిపారు. ఆమె మొబైల్ డాటాలో ఎలాంటి సమాచారం లేదని, ముందుగానే కవిత వాటిని తొలగించారని ఈడీ అధికారులు వెల్లడించారు. ఈ కేసులో కవిత సమీప బంధువు మేక శరణ్ పాత్రపై తమకు ఆధారాలు లభించగా కవిత మాత్రం అతనెవరో తనకు తెలియదని బుకాయిస్తున్నారని ఈడీ అధికారులు కోర్టుకు తెలిపారు. ఇక కవిత కుటుంబ సభ్యులు ములాఖత్‌లో భాగంగా ఆమెను కలుసుకున్న సమయంలో కొన్ని పత్రాలను తాము కోరితే వాటిని ఇప్పటివరకు ఇవ్వలేదని, దీనిపై ప్రశ్నిస్తే నోరు మెదపడంలేదని ఈడీ అధికారులు కోర్టుకు తెలిపారు. ఈ నేపథ్యంలోనే హైదరాబాద్‌లోని కవిత సమీప బంధువు శరణ్ సహా ఆరు కుటుంబ సభ్యుల ఇళ్లలో సోదాలు చేపట్టామని ఈడీ అధికారులు కోర్టుకు వివరించారు. ఈ కేసులో కవిత పాత్రపై మరిన్ని విషయాలు వెలుగులోకి రావాల్సి వుందని, ఇవన్నీ బయటకు రావాలంటే కేజ్రీవాల్, సమీర్ మహేంద్రుతో కలిసి కవితను విచారించాల్సి వుందని వారు తెలిపారు. ప్రస్తుతం జైల్లో వున్న సమీర్ మహేంద్రును కస్టడీకి ఇవ్వాలని కోరుతున్నామని ఈడీ అధికారులు తెలిపారు. ఈ క్రమంలోనే కవిత కస్టడీని మరో ఐదు రోజుల పాటు పొడిగించాలని వారు కోరారు. అయితే ఈడీ అధికారుల వాదనలను కవిత తరఫు న్యాయవాదులు తోసిపుచ్చారు. కవితను వారం రోజుల పాటు విచారణ పేరిట మానసికంగా హింసించారని, ప్రశ్నల పేరుతో వేధించారని, అడిగినప్రశ్నలే మళ్లీమళ్లీ అడిగి కొత్తసమాధానాలు చెప్పాలని కోరుతున్నారని కవిత తరపు న్యాయవాదులు కోర్టుకు వివరించారు. కవిత కస్టడీ పొడిగింపును తాము వ్యతిరేకిస్తున్నామని, ఆమెకు వెంటనే బెయిల్ మంజూరు చేయాలని వారు కోర్టును కోరారు. ఇరువర్గాల వాదనలు విన్న తరువాత కవితను మరో మూడు రోజుల పాటు కస్టడీకి ఇస్తూ రౌస్ అవెన్యూ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ నెల 26వ తేదీన కవిత కస్టడీ ముగియగానే తిరిగి కోర్టులో హాజరు పరచాలని న్యాయమూర్తి ఆదేశించారు. ఇదిలావుండగా లిక్కర్ స్కాం కేసుకు సంబంధించి ఈడీ అధికారులు హైదరాబాద్‌లో కవిత బంధువుల ఇళ్లలో శనివారం ఉదయం నుంచి సోదాలు చేపట్టారు. సాయంత్రం ఐదు గంటల వరకు సాగిన ఈ సోదాలు కవిత భర్త అనిల్ కుమార్ కుటుంబీకులతో పాటు వీరి సమీప బంధువు మేక శరణ్ సహా మరికొందరి ఇళ్లలో సాగాయి. సోదాల సందర్భంగా ఈడీ అధికారులు కవిత బంధువుల ఇళ్లలో కొన్ని పత్రాలను జప్తు చేశారు. వారి వాంగ్మూలం తీసుకున్నారు. మరోవైపు లిక్కర్ స్కాంలో అరెస్టయిన ఢిల్లీ సిఎం కేజ్రీవాల్‌ను ఈడీ అధికారులు శనివారం మొదటి రోజు కస్టడీలో విచారించారు. ఉదయం పదిగంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ఆయనను విచారించిన ఈడీ అధికారులు మధ్యాహ్నవేళ గంటపాటు లంచ్‌బ్రేక్ ఇచ్చారు. సాయంత్రం ములాఖత్ కు అవకాశం కల్పించారు. కాగా మొదటి రోజు విచారణలో ఈడీ అధికారులు లిక్కర్ స్కాం ఎలా మొదలయ్యిందనే దాని గురించి కేజ్రీవాల్‌ను ప్రశ్నించారని తెలిసింది. దీంతోపాటు సౌత్ గ్రూప్ వివరాలు, కవిత పాత్ర గురించి అడిగారని సమాచారం.కాగాఆదివారం కేజ్రీవాల్‌ను,కవితను ఒకేచోటువుంచి ప్రశ్నించే అవకాశాలున్నాయి.



కేజ్రీవాల్ అరెస్టుకు నిరసనగా ఢిల్లీలోని షాహేదీ పార్క్‌లో శనివారం ఆందోళన చేస్తున్న ఆప్ నాయకులు

## తుక్కుగూడ సభకు ఖర్గే, రాహుల్

>> టిపిసిసిఅధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఇతర ముఖ్యనాయకులు కలిసి నిర్ణయం తీసుకున్నారు. లోక్‌సభ ఎన్నికలలో 14 ఎంపి సీట్లు గెలుపొందేందుకు ఇప్పటికే మూడంచెల ఎన్నికల ప్రణాళికను తయారించి ఆచరణ దిశగా కసరత్తును టిపిసిసి అధ్యక్షుడు పకడ్బందిగా చేస్తున్నారు. తుక్కుగూడలో వంద ఎకరాల విస్తీర్ణం కలిగిన మైదానంలో గత సెప్టెంబర్ 17న విజయభేరి సభను నిర్వహించి అసెంబ్లీ ఎన్నికలలో విజయం సాధించి అధికారంలోకి కాంగ్రెస్ వచ్చింది. ఆనాటి విజయభేరి సభలో కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ ఆరు గ్యారెంటీలను ప్రకటించారు. హైదరాబాద్‌లో సిడబ్ల్యుసి సమావేశానికి వచ్చిన అగ్రనేతలు బహిరంగసభలో పాల్గొన్నారు. సభ నుంచి నేరుగా ఒక్కొ అగ్రనేత తెలంగాణలోని మొత్తం అసెంబ్లీ నియోజకవర్గాలకు వెళ్ళి ఆనాటి రాత్రి బసచేసి తెల్లవారి సామాన్య కార్యకర్తలతో నియోజకవర్గంలో సమావేశాలు కూడా నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికలలో తుక్కుగూడ సెంటిమెంట్ ఫలించి ఇండియా కూటమి అధికారంలోకి రావాలనే లక్ష్యంతో భారీ బహిరంగసభను ఏర్పాటు చేసేందుకు టిపిసిసి సిద్ధమైంది. లోక్‌సభ ఎన్నికలలో జయకేతనం ఎగురవేసేలా ఐదు గ్యారెంటీ హామీలను తెలుగులో విడుదల చేస్తారు. మహిళలు ,బిసిలు ఎస్సీలుఎస్టీలు రైతులు నిరుద్యోగులు లక్ష్యంగా గ్యారెంటీలు ఉన్నాయి. టిపిసిసి గతంలో మాదిరిగానే మూడువందల మంది నాయకులు కూర్చొనే రీతిలో వేదికను ఏర్పాటు చేయనున్నారు. కుడివైపు కళాకారులకోసం ఎడమవైపు రాష్ట్ర సీనియర్ నేతలు కూర్చొనేలా స్టేజి నిర్మించే అవకాశం ఉంది. తెలంగాణ మంత్రులు తుక్కుగూడ వేదికను సందర్శించి వేదిక ఏర్పాట్లు క్షేత్రస్థాయిలో సమీక్షించారు.

## 'ప్రణీత్ గోల్‌మాల్'లో మరో ఇద్దరు

>> డేటా, హార్డ్ డిస్క్‌ల విధ్వంసం ఉదంతంపై పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు చేశారు. ఇందులో ప్రణీత్‌రావును మొదటి నిందితుడుగా పేర్కొనడంతో పాటు మరికొందరు కూడా వున్నట్లు తెలిపారు. దీని తరువాత వరుసగా వేగంగా చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో ప్రణీత్ రావు అరెస్టు కావడంతో పాటు వారం రోజుల కస్టడీకి పోలీసులు అదుపులో తీసుకున్నారు. ఇందులో భాగంగా వికారాబాద్, నాగోల్‌లోని మూసీ నదిలో పడవేసిన హార్డ్ డిస్క్‌ల శకలాలలో కొన్నింటిని పోలీసులు జప్తు చేశారు. ఇందులో భాగంగా ప్రణీత్‌రావు ఇచ్చిన వాంగ్మూలం మేరకు శుక్రవారం రాత్రి ఎస్ఐబి నాటి ఓఎస్‌డి ప్రభాకర్ రావు, ఓ న్యూస్ ఛానల్ అధిపతి శ్రవణ్, టాస్క్‌ఫోర్స్ మాజీ డిసిపి రాధాకిషన్ రావు ఇంట్లో పశ్చిమ పోలీసులు సోదాలు నిర్వహించారు. ఇందులో ప్రభాకర్‌రావు, రాధాకిషన్ రావు ఇద్దరు విదేశా ల్లో వున్నట్లు తేలడంతో వారి కుటుంబ సభ్యులను విచారించారని తెలిసింది. అనంతరం న్యూస్ ఛానల్ అధిపతి శ్రవణ్ ఇంట్లో సోదాలు చేబట్టి రెండు లాప్‌టాప్‌లు, నాలుగు ట్యాబ్‌లు, ఐదు పెన్ డ్రైవ్‌లు, హార్డ్ డిస్క్‌లు జప్తు చేశారని తెలిసింది. మరోవైపు ప్రణీత్‌రావు కస్టడీ శనివారంతో ముగియడంతో ఉదయం నుంచి ఈ కేసు విచారణను పోలీసులు వేగవంతం చేశారు. దీని తరువాత శనివారం ఉదయం భూపాలపల్లి జిల్లా అదనపు ఎస్పీగా వున్న భుజంగ రావు, ని ఘా విభాగంలో అదనపు ఎస్పిగా వున్న తిరుపతన్నలను విచారణ కోసం బంజారాహిల్స్ పోలీసు స్టేషన్‌కు పిలిపించారు. మధ్యాహ్నం వేళ వారిద్దరు పోలీసే స్టేషన్‌కు రాగా ఇద్దరిని వేరు వేరుగా నాలుగు గంటల పాటు విచారించి అనంతరం అదుపులోకి తీసుకున్నారు. వీరిని ఇంకా విచారిస్తున్నట్లు తెలిసింది. వీరిలో తిరుపతన్న గతం లో ఎస్ఐబిలో డిఎస్‌పిగా పనిచేయగా భుజంగరావు నిఘా విభాగంలో డిఎస్‌పిగానూ అదనపు ఎస్‌పిగానూ పనిచేశారు. అదనపు ఎస్‌పిగా వున్న సమయంలో రాజకీయ వ్యవహారాలు చూసేవారని తెలిసింది. ఈ క్రమంలోనే భుజంగరావు, తిరుపతన్న, ప్రణీత్‌రాలు కలిసి అప్పట్లో ప్రతిపక్ష రాజకీయ నేతల ఫోన్‌లను ట్యాపింగ్ చేసినట్లు పశ్చిమ మండల పోలీసుల విచారణలో వెలుగు చూసినట్లు సమాచారం. ఇదంతా నాటి ఎస్ఐబి ఓఎస్‌డి ప్రభాకర్ రావు ఆదేశాల మేరకే జరిగిందని కూడా పోలీసుల విచారణలో తేలిందని తెలిసింది. అప్పట్లో ప్రభాకర్ రావు ఇజ్రాయిల్, రష్యా దేశాలలో పర్యటించి ఫోన్ ట్యాపింగ్ పరికరాలను కొనుగోలు చేసినట్లు తాజా విచారణలో వెలుగు చూసినట్లు సమాచారం. ప్రభాకర్‌రావు ఉమ్మడి నల్లగొండ జిల్లాకు ఎస్‌పిగా పనిచేసిన సమయంలో నక్సల్స్ కార్యకలాపాలను సమర్థవంతంగా అణచి వేసిన అ ధికారిగా పేరుగడించారు. దీని తరువాత ఆయనకు ఎస్ఐబిలో నియమించారు. అక్కడ వుండగానే డిఐజిగానూ, ఐజిగానూ పదోన్నతి లభించింది. చివరగా అక్కడ వు ండగానే 2020లో ఆయన పదవీ విరమణ చేయగా సర్కారు ఎస్ఐబి విభాగానికి ఓఎస్‌డిగా నియమించింది. దీని తరువాత నిఘా విభాగం అధిపతిగా వున్న నవీన్ చంద్ పదవీ విరమణ చేస్తే క్యాడర్ ఐజిగా ఓ డైరెక్ట్ రిక్రూట్ ఐపిఎస్ అధికారి వున్నా కూడా అప్పటి కెసిఆర్ సర్కారు అప్పటికే పదవీ విరమణ చేసి ఓఎస్‌డిగా వున్న ప్రభాకర్‌రావును నిఘా విభాగం అధిపతిగా నియమించింది. అప్పట్లో ఈ ఘటన పోలీసు శాఖలో తీవ్ర దుమారం రేపింది. దీని తరువాత నాలుగు నెలలకు అనిల్ కు మార్ అనే ఐజిని నిఘా విభాగం బాస్‌గా నియమించి ప్రభాకర్‌రావును ఎస్ఐబికి పరిమితం చేసింది. కాగా అప్పట్లో ప్రతిపక్ష రాజకీయ నేతల ఫోన్‌లను ట్యాపింగ్ చే సినట్లు అనేక మంది నాయకులు ఆరోపించగా ప్రణీత్‌రావు వ్యవహారం వెలుగు చూడడంతో ఇది నిజమని తేలి అప్పటి ఎస్ఐబి అధికారుల మెడకు చుట్టుకుంది. నాటి ఘటనకు ప్రభాకర్‌రావు సూత్రధారి కాగా ఇందులో ప్రణీత్‌రావుతో పాటు భుజంగరావు, తిరుపతన్న సహా ఇంకొందరు వున్నట్లు పశ్చిమ మండల పోలీసులు గుర్తించిన ట్లు తెలిసింది. ఇందులో ప్రణీత్‌రావును ఇప్పటికే అరెస్టు చేయగా భుజంగరావు, తిరుపతన్నలు పోలీసుల అదుపులో వున్నారు. వీరితో పాటు మరికొందరు అరెస్టయ్యే వీ లుందని సమాచారం. దీని తరువాత ప్రభాకర్‌రావుపైనా చర్యలు తీసుకునే అవకాశాలున్నాయి. ప్రభాకర్‌రావు ప్రస్తుతం విదేశాల్లో వుండడంతో ఆయనను వెనక్కు పిలిపి ంచి విచారించే వీలుంది.

## వారం - వర్జ్యం

**తేది: 24-03-2024,ఆదివారం,**
**శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,**
**ఫాల్గుణ మాసం, ఉత్తరాయనం,**
**శిశిర ఋతువు, శుక్ల పక్షం**
చతుర్దశి ఉ 9:56 , పుబ్బ ఉ 7:33
వ,ము 02:40 -5:28,
దు:సా 04:46 - 05:35,
శుభసమయం ఉ.7:00-8:00,
రాహుకాలం - సా . 04:30-6:00 వరకు

## వార్తాఫలం

**మేషం:** ఇంటర్వ్యూలలో పాల్గొంటారు. క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు.

**వృషభ:** పనులలో జాప్యం జరిగినా చివరికి పూర్తి చేస్తారు.భూవివాదాలు తీరి లబ్ధి పొందుతారు .

**మిథునం:** బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు. ఇంటర్వ్యూలలో విజయం.

**కర్కాటకం:** పాతమిత్రులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూలం.

**సింహం:** పాతమిత్రులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూలం.

**కన్య:** భాగస్వామ్య వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు. భూ వివాదాలు తీరి లబ్ధి పొందుతారు.

**తుల :** బంధువులను కలిసి కీలక వార్తలు వింటారు. ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

**వృశ్చికం:** విలువైన ఆభరణాలు, వాహనాలు కొనుగోలు చేస్తారు. కాంట్రాక్టులు లభిస్తాయి.

**ధనుస్సు:** జీవిత భాగస్వామి సలహాతో కీలక నిర్ణయాలు తీసుకుంటారు.

**మకరం :** ముఖ్యమైన పనులు విజయవంతంగా పూర్తి చేస్తారు. కాంట్రాక్టులు లభిస్తాయి.

**కుంభం:** బంధువులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. కళల పట్ల ఆకర్షణ కలుగుతుంది.

**మీనం:** అనుకోని అవకాశాలు లభిస్తాయి. వాటిని సద్వినియోగం చేసుకోండి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## సాధ్యం కాదు

>> విచారణచేయాలని కేజ్రీవాల్ తరపు న్యాయవాదులు కోరారు. ఢిల్లీ హైకోర్టు పిటిషన్‌ను స్వీకరించి బుధవారం ఈ పిటిషన్ విచారిస్తామని ప్రకటించింది. హైకోర్టు రిజిస్ట్రీకూడా ఈ సమాచారాన్ని ధృవీకరించింది. తన అరెస్టు చెల్లనేరదని,ఎలాంటి అక్రమాలు లేవని, రద్దయిన ఎక్సైజ్‌పాలసీపై అనవసర రాద్ధాంతం చేస్తున్నారని, కేవలం రాజకీయ కుట్రతోనే తనను ఈకేసులో చేర్చారని ముఖ్యమంత్రి అరవింద్‌కేజ్రీవాల్ వాదిస్తున్న సంగతి తెలిసిందే. ఈ పిటిషన్‌ను స్వీకరించిన ఢిల్లీ హైకోర్టు బెంచ్ అత్యవసర విచారణ అవసరం లేదని, బుధవారం విచారణచేస్తామని స్పష్టంచేయడంతో ఆప్ నేతలకు నిరాశ ఎదురయింది. కాగా మద్యం విధానానికి సంబంధించిమనీలాండరింగ్‌కేసులో అరెస్టు అయిన ఢిల్లీముఖ్యమంత్రి అరవింద్‌కేజ్రీవాల్ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. ఈడీ విభాగం తనను అరెస్టుచేయడాన్ని ఆయన సవాల్ చేసారు. ఇడీ కస్టడీకి అప్పగించడం చట్టవిరుద్ధమని ఆయన తరపు న్యాయవాదులు పిటిషన్ దాఖలుచేసారు. అత్యవసర పిటిషన్‌కింద విచారణచేపట్టి వెంటనే విడుదలచేయాలని న్యాయస్థానాన్ని అభ్యర్థించారు. దీనిపై ఢిల్లీకోర్టు విచారణచేపట్టాల్సి ఉంది. ఢిల్లీలోని కేజ్రీవాల్‌నివాసంలో రెండురోజులక్రితమే ఈడీ అధికారులు సీఎం కేజ్రీవాల్‌ను అరెస్టుచేసిన అంశం తెలిసిందే. తర్వాతరోజు రౌస్ అవెన్యూ న్యాయస్థానంలో హాజరుపరిచి ఏడురోజుల ఈడీ కస్టడీకి తీసుకున్నారు. విచారణసందర్భంగా మద్యం కుంభకోణంలో కీలక సూత్రధారి కేజ్రీవాలేనని ఈడీ ఆరోపించింది. ఆయన కేబినెట్‌లోని మంత్రులు ఆప్‌నేతలు ఈకుట్రలో భాగస్వాములని తెలిపింది. పదిరోజుల కస్టడీకి అనుమతించాలనికోరింది. వాదనలు విన్న న్యాయస్థానం కేజ్రీవాల్‌ను ఏడురోజులపాటు కస్టడీకి అనుమతించింది. తిరిగి ఈనెల 28వ తేదీ కోర్టులో హాజరుపరచాలని ఆదేశించింది.

## హస్తినకు బిజెపి నేతలు

>> బిఆర్ఎస్ ఎంపి నామా నాగేశ్వర రావుకు బిజెపిలో చేర్చుకుని టికెట్ ఇస్తారా అన్నది స్పష్టత రావాల్సి ఉంది. మరోవైపు కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నికలకు బిజెపి ఎలక్షన్ కమిటీ అభ్యర్థిని ఎంపి చేయాల్సి ఉంది. కంటోన్మెంట్ టికెట్ రేసులో మన్నె శ్రీనివాస్, రజని, కడియం కళ్యాణ్‌లు ఉన్నారు. వీలైనంత త్వరగా ఎన్నికల ప్రచారం ప్రారంభించాలని బిజెపి భావిస్తోంది.

### SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:23/03/24

DAY - SINGAM SERIES Dr No:231
1st Prize Rs.100000/- 953936
2nd Prize Rs.7000/- 52567
3rd Prize Rs.3500/-
24802 25758 32937 34086 37727
38621 45847 52962 70082 72437
4th Prize Rs.200/-
0553 1325 2832 2844 3309 4417 4844
5462 9729 9862
5th Prize Rs.100/-
0951 1723 5785 6349 7128 7363 7590
8423 9019 9475
6th Prize Rs.50/-
0045 1298 3081 4694 5787 7032 8920
0060 1374 3344 4763 5824 7052 9119
0107 1391 3531 4867 5989 7113 9150
0119 1392 3661 4924 5990 7159 9335
0139 1522 3773 5097 6085 7238 9461
0177 1544 3809 5118 6103 7378 9526
0186 1687 3826 5201 6146 7414 9592
0250 2155 3953 5281 6182 7620 9686
0373 2396 4105 5331 6254 7635 9815
0502 2411 4145 5426 6295 7678 9984
0719 2413 4166 5494 6495 7907
0968 2501 4239 5558 6552 7976
1026 2533 4256 5686 6606 8076
1093 2632 4266 5696 6618 8803
1257 2989 4377 5702 6669 8876

DAY - KUIL SERIES Dr No:231
1st Prize Rs.100000/- 327681
2nd Prize Rs.7000/- 91913
3rd Prize Rs.3500/-
07113 11603 19502 27971 56870
57827 68901 84404 91182 93968
4th Prize Rs.200/-
1769 4207 5525 5862 6034 7222 7233
8023 8578 9583
5th Prize Rs.100/-
1541 1707 1978 4022 4664 4910 5210
6132 7682 8725
6th Prize Rs.50/-
0046 1846 3585 5509 6582 7552 8802
0167 1851 3682 5529 6646 7555 8825
0217 1987 3693 5663 6679 7675 8916
0317 1991 3962 5697 6874 7820 8997
0335 2024 3981 5800 6903 7828 9072
0414 2098 4031 6107 7008 7877 9132
0445 2289 4056 6163 7018 8117 9352
0544 2297 4121 6169 7059 8145 9503
0830 2583 4148 6182 7064 8335 9682
0978 2604 4399 6209 7095 8352 9996
1198 2630 4722 6272 7170 8486
1279 2696 4846 6317 7382 8545
1517 3031 4875 6480 7422 8601
1681 3365 4980 6529 7480 8631
1761 3575 5276 6543 7525 8728

### ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:23/03/24

DAY - ROSA SERIES Dr No:231
1st Prize Rs.100000/- 386462
2nd Prize Rs.7000/- 21861
3rd Prize Rs.3500/-
05940 23288 27346 30970 52768
53286 57743 58337 59291 84295
4th Prize Rs.200/-
1322 1324 1986 2849 4048 4207 4873
5005 7202 9301
5th Prize Rs.100/-
1188 1462 1868 1889 3860 4024 5576
6112 6511 7011
6th Prize Rs.50/-
0095 2470 4122 5229 6764 7986 8928
0402 2637 4197 5315 6798 8073 9140
0689 2659 4240 5362 6841 8111 9237
0706 2784 4345 5404 7068 8194 9417
0748 2905 4554 5451 7086 8331 9620
0857 2915 4567 5466 7413 8506 9672
0987 2935 4617 5486 7425 8586 9791
0990 3093 4656 5517 7430 8588 9807
1210 3348 4770 5520 7561 8603 9821
1248 3394 4811 5579 7621 8671 9983
1256 3496 4827 5727 7631 8675
1774 3737 4849 5737 7880 8719
1967 3772 4899 5943 7915 8776
2149 3931 5098 6096 7943 8840
2316 4094 5154 6410 7949 8905

DAY - DEAR SERIES Dr No:231
1st Prize Rs.100000/- 577869
2nd Prize Rs.7000/- 89007
3rd Prize Rs.3500/-
03051 09956 13520 13575 25638
34818 41879 52091 61791 75599
4th Prize Rs.200/-
0377 1465 2327 2403 3205 5804 5817
6060 7009 8488
5th Prize Rs.100/-
0539 1292 2276 6256 6294 6297 6564
9313 9369 9373
6th Prize Rs.50/-
0069 1444 2597 3718 5007 6616 8988
0084 1590 2710 3744 5043 6723 9032
0338 1659 2714 3785 5152 6904 9033
0358 1817 2752 3831 5386 6922 9231
0509 1821 2768 3882 5622 7057 9350
0563 1889 2789 4013 5686 7225 9704
0652 1892 2849 4250 5762 7263 9738
0672 1893 3132 4297 5777 7684 9747
0812 1951 3242 4363 5863 7865 9910
0942 1961 3365 4467 6048 7920 9914
0946 2046 3397 4709 6275 8376
1148 2082 3511 4714 6350 8588
1336 2477 3581 4757 6458 8688
1343 2483 3620 4762 6487 8768
1376 2590 3633 4942 6605 8899

### THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:23/03/24

DAY - THANGAM SERIES Dr No:231
1st Prize Rs.100000/- 135855
2nd Prize Rs.7000/- 42421
3rd Prize Rs.3500/-
10971 14941 39542 42967 54207
58970 82005 85283 95171 96607
4th Prize Rs.200/-
0122 0397 0714 2172 2451 3134 4006
4499 5911 6530
5th Prize Rs.100/-
0538 1629 3207 3730 4147 5112 6907
8151 8463 9953
6th Prize Rs.50/-
0101 1876 3376 5033 6647 7919 9406
0143 1949 3409 5098 6687 7958 9458
0260 2061 3435 5179 6858 8053 9512
0319 2179 3507 5406 6911 8106 9560
0415 2386 3568 5545 6937 8267 9566
0607 2407 3572 5578 7014 8278 9631
0679 2495 3595 5800 7125 8333 9723
0690 2707 3641 5927 7131 8348 9735
0777 2870 4641 5977 7179 8582 9737
0790 2876 4717 5983 7360 8724 9760
0912 3098 4820 6031 7456 8801
1271 3111 4873 6052 7465 9072
1339 3121 4874 6220 7642 9175
1534 3217 4884 6584 7742 9216
1777 3234 4889 6597 7908 9329

DAY - VAIRAM SERIES Dr No:90
1st Prize Rs.50000/- 946953
2nd Prize Rs.7000/- 83393
3rd Prize Rs.3500/-
03306 04156 30483 43027 46143
49420 57903 63075 85749 90491
4th Prize Rs.200/-
1295 3901 3994 4124 4225 5367 5933
6216 7685 8370
5th Prize Rs.100/-
0883 3761 3854 4085 4250 4503 5724
9626 9778 9950
6th Prize Rs.50/-
0068 2260 3166 4663 5726 7357 8983
0150 2302 3440 4670 5807 7617 9003
0537 2505 3577 4682 6195 7660 9216
0551 2610 3633 4739 6204 7665 9266
0643 2624 3866 4957 6234 7907 9465
0993 2659 3872 4970 6263 7931 9585
1035 2749 3875 4995 6303 8061 9657
1066 2818 3895 5060 6377 8096 9767
1136 2819 3946 5234 6398 8242 9939
1508 2825 3961 5375 6644 8532 9998
1588 2870 4019 5423 6720 8594
1592 2944 4089 5507 6743 8692
1748 3073 4184 5585 6821 8871
1767 3090 4298 5610 7224 8933
2006 3138 4577 5688 7353 8969

### NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:23/03/24

DAY - NALLANERAM SERIES Dr No:231
1st Prize Rs.50000/- 661114
2nd Prize Rs.7000/- 67079
3rd Prize Rs.3500/-
25323 27155 30252 36844 38955
46567 67351 84306 88382 91301
4th Prize Rs.200/-
0803 1930 2272 3123 3436 4938 6603
7144 7654 9364
5th Prize Rs.100/-
0450 1278 1942 2384 2967 2995 3081
5248 6597 7387
6th Prize Rs.50/-
0050 1722 2537 4522 6436 7822 8926
0054 1723 2673 4769 6513 7843 9048
0137 1777 2700 4806 6602 7845 9278
0142 1822 3062 4949 6678 7890 9298
0185 1910 3095 5218 6882 7990 9401
0190 2010 3165 5377 6968 8035 9656
0245 2023 4072 5636 7020 8136 9716
0381 2028 4088 5665 7075 8268 9766
0551 2091 4126 5676 7182 8362 9900
0647 2125 4301 5822 7472 8394 9951
0981 2211 4375 5951 7499 8517
1072 2228 4392 5956 7628 8621
1159 2311 4453 6251 7699 8683
1165 2341 4504 6274 7734 8740
1459 2369 4518 6405 7764 8783

DAY - MANI SERIES Dr No:90
1st Prize Rs.50000/- 276815
2nd Prize Rs.7000/- 62735
3rd Prize Rs.3500/-
03572 08801 09081 12114 12168
12243 14530 22291 53217 71273
4th Prize Rs.200/-
0561 1584 2274 2903 3567 4353 5812
7206 8390 9902
5th Prize Rs.100/-
1342 1640 2896 5538 7037 7560 7684
7772 7960 8556
6th Prize Rs.50/-
0220 1218 3998 6227 6997 8443 9256
0305 1240 4255 6245 7104 8489 9312
0359 1292 4300 6398 7441 8541 9329
0362 1346 4356 6413 7557 8547 9348
0479 1425 4381 6423 7773 8600 9459
0524 1539 4418 6473 7798 8619 9494
0529 1614 4822 6527 7841 8715 9526
0546 1734 4913 6545 8022 8735 9557
0555 2195 5024 6631 8038 8805 9621
0770 2660 5119 6640 8141 8811 9778
0794 2824 5126 6651 8221 8919
0902 3015 5470 6677 8234 8997
1041 3225 5835 6838 8298 9059
1044 3259 5880 6885 8323 9158
1191 3850 6141 6959 8372 9207

### KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:23/03/24

DAY - KUMARAN SERIES Dr No:231
1st Prize Rs.50000/- 448537
2nd Prize Rs.7000/- 27563
3rd Prize Rs.3500/-
21155 27023 28221 34353 35013
63555 67931 69250 92169 97928
4th Prize Rs.200/-
0153 1520 2490 2666 4880 5762 6127
6652 7285 9815
5th Prize Rs.100/-
0042 1195 2056 2103 3125 4107 6911
7591 8405 9094
6th Prize Rs.50/-
0036 1475 3333 4508 6233 7783 9035
0161 1506 3416 4524 6264 7825 9101
0189 1527 3457 4666 6321 7882 9233
0372 1710 3499 4705 6392 7967 9308
0496 1886 3604 4762 6526 7981 9363
0534 1900 3853 4827 6607 8331 9429
0648 1916 3893 4987 6718 8362 9499
0755 2044 3937 5088 6994 8416 9639
0793 2352 3970 5574 7171 8524 9916
0900 2697 4018 5754 7194 8553 9966
0904 2829 4201 5763 7269 8557
0961 2857 4225 5776 7274 8872
0984 3004 4266 5857 7395 8893
1151 3253 4268 6026 7492 8985
1196 3287 4433 6061 7522 8988

DAY - VISHNU SERIES Dr No:231
1st Prize Rs.50000/- 975302
2nd Prize Rs.7000/- 58409
3rd Prize Rs.3500/-
01710 04621 15544 20990 43660
62597 62687 68242 90430 93715
4th Prize Rs.200/-
0414 0798 1216 1859 4509 5323 6236
6418 6753 8742
5th Prize Rs.100/-
1728 1887 4371 5213 5270 5963 6873
9013 9765 9963
6th Prize Rs.50/-
0024 1661 2877 4311 5749 6562 8598
0103 1722 3002 4510 5756 6629 8901
0234 1747 3045 4534 5818 6651 8993
0496 1764 3068 4703 5869 6877 9562
0662 1802 3080 4782 5952 7075 9568
0771 1996 3129 4873 5980 7114 9657
0793 2053 3169 4994 6035 7312 9831
0799 2281 3371 5062 6143 7542 9909
1150 2415 3390 5180 6232 7635 9960
1153 2466 3443 5275 6234 7642 9980
1177 2581 3596 5360 6272 7716
1282 2604 3643 5524 6356 7978
1452 2681 3674 5628 6538 8090
1477 2740 3872 5672 6546 8228
1660 2873 4291 5709 6551 8329

### SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:23/03/24

SWARNALAXMI SERIES Dr No:231
1st Prize Rs.50000/- 258336
2nd Prize Rs.7000/- 36708
3rd Prize Rs.3500/-
14474 14891 25823 47420 69385
71261 82203 82745 93226 93644
4th Prize Rs.200/-
0037 0587 1021 1619 1725 1856 3367
4009 4206 4337
5th Prize Rs.100/-
1693 1732 1918 4262 5000 6161 6518
6989 7609 9234
6th Prize Rs.50/-
0057 1636 3275 4694 6162 7634 9022
0101 1737 3292 4858 6177 7682 9200
0134 1823 3481 5050 6387 7745 9216
0170 2087 3491 5147 6500 7810 9347
0176 2116 3494 5316 6527 7882 9438
0224 2362 3512 5451 6738 8045 9524
0408 2365 3589 5504 6772 8123 9794
0685 2398 3612 5512 6893 8254 9798
0754 2406 3783 5597 6895 8258 9945
0789 2523 4041 5786 6969 8458 9991
0821 2615 4061 5805 7077 8698
1023 2684 4121 5873 7142 8796
1248 2756 4187 5881 7244 8842
1270 2850 4322 5924 7358 8965
1397 2924 4487 6055 7606 9006

DAY - LION SERIES Dr No:90
1st Prize Rs.50000/- 946154
2nd Prize Rs.7000/- 46967
3rd Prize Rs.3500/-
13896 24346 35578 46380 57964
68386 68904 79682 81638 92537
4th Prize Rs.200/-
3779 4793 4849 6269 6326 6490 7313
7463 7472 8952
5th Prize Rs.100/-
1174 2508 3703 3740 4590 4723 5525
7544 7768 9473
6th Prize Rs.50/-
0010 1687 2832 4355 5854 7075 8854
0309 1756 2994 4439 5905 7299 8975
0506 1786 3019 4455 6070 7312 9043
0547 1788 3088 4580 6247 7556 9059
0588 1846 3194 4817 6444 7744 9124
0717 1940 3202 4922 6452 7775 9137
0843 2107 3279 4974 6555 8055 9397
0899 2242 3332 5019 6578 8140 9426
0955 2295 3340 5270 6626 8192 9880
1002 2364 3786 5535 6643 8196 9999
1030 2466 3817 5581 6661 8219
1165 2573 3842 5595 6935 8304
1290 2618 3932 5706 6978 8410
1394 2700 3998 5825 7023 8459
1484 2704 4067 5835 7062 8547

హాయిగా (గత వారంరోజులపై విశ్లేషణ)
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్ : fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

24-3-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 53 పేజీలు: 10+4 వెల: 8.00


దండకారణ్యంలో ఎన్‌కౌంటర్: ఇద్దరు మావోయిస్టులు మృతి

భద్రాద్రిలో భారీగా గంజాయి పట్టివేత

9లో

## భూటాన్ 13వ పంచవర్ష ప్రణాళికకు 10వేల కోట్ల ప్యాకేజి

### రెండు రోజుల పర్యటన ముగించుకున్న ప్రధాని మోడీ



శనివారం థింపూలో తల్లీ పిల్లల ఆసుపత్రిని ప్రారంభించిన ప్రధాని మోడీ, భూటాన్ ప్రధాని టోబ్గే

**థింపు(భూటాన్), మార్చి 23:** ప్రధాని నరేంద్రమోడీ తన రెండురోజుల భూటాన్‌పర్యటనలో ఆదేశానికి పదివేల కోట్ల ప్యాకేజిని ప్రకటించారు. భూటాన్ 13వ పంచవర్ష ప్రణాళికకోసం ఈనిధుల ప్యాకేజిని ఇస్తున్నట్లు ప్రధాని తెలిపారు. ఈ ప్యాకేజి పంచవర్ష ప్రణాళికతో రెండుదేశాలమధ్య బంధం మరింత పటిష్టం అవుఏతుందన్నారు. మోడీచేసిన ఈ సాయానికి భూటాన్‌ప్రధాని టోబ్గే మాట్లాడుతూ మోడీని తమ సోదరుడుగా భావిస్తున్నట్లు తెలిపారు. భారత ప్రధాని మోడీకి భూటాన్‌అత్యున్నత పౌరపురస్కారం ఆర్డర్ ఆఫ్‌ది డ్రగ్ గ్యాల్పో అందచేసింది. ఈఅవార్డును అందుకున్న తొలి విదేశీప్రభుత్వాధినేత మోడీయే కావడం గమనార్హం. రెండురోజులపర్యటనలో ప్రధాని భూటాన్ ప్రధాని త్సేరింగ్ టోబ్గేతో ద్వైపాక్షిక ఇంధన సహకారానికి సంబంధించిన అంశాలను సమీక్షించారు. పునరుత్పాదక ఇంధనం, వ్యవసాయం, పర్యావరణం పర్యాటకం రంగాల్లో సహకారాన్ని మరింత పెంపొందించుకోడంపై అవగాహన ఏర్పాటుచేసుకున్నారు. రెండురోజులపాటు భూటాన్‌లోపర్యటించిన ప్రధాని భూటాన్‌రాజు >>2



అత్యవసర విచారణ

## సాధ్యం కాదు

### కేజ్రీవాల్ పిటిషన్‌కు ఢిల్లీ హైకోర్టు తిరస్కృతి


### బుధవారానికి వాయిదా

**న్యూఢిల్లీ, మార్చి 23:** ఈడీ అధికారులు తనను అరెస్టుచేయడాన్ని సవాల్ చేస్తూ ఢిల్లీహైకోర్టులో పిటిషన్ దాఖలుచేసి అత్యవసర విచారణచేయాలన్న ఢిల్లీసీఎం అభ్యర్థనను ఢిల్లీ హైకోర్టు తోసిపుచ్చింది. ఈకేసులో ఉన్న తీవ్రతను పరిగణనలోనికి తీసుకుని ఆదివారం నాడు అత్యవసర >>2

### నేనెప్పటికీ ఢిల్లీ ప్రజల మనిషినే..

కేజ్రీవాల్ లేఖను విడుదల చేసిన సతీమణి సునీత 7లో

## మే లేదా జూన్‌లో కులగణన




### వారం, పది రోజుల్లో మార్గదర్శకాలు

### త్వరలో బిసి కమిషన్‌తో భేటీ కానున్న సిఎం రేవంత్

### ఇంటింటి సర్వే నిర్వహించాలని ఇప్పటికే సర్కార్ ఉత్తర్వులు

**హైదరాబాద్, మార్చి 23, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో మే లేదా జూన్ నెలలో కుల గణన కోసం ఇంటింటి సర్వేను నిర్వహించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ఏప్రిల్ 4 నుంచి 11 వరకు 10వ తరగతి మూల్యాంకనం జరగనుంది. ఆ తరువాత ఉపాధ్యాయులకు ఏప్రిల్ 24 నుంచి వేసవి సెలవులు కొనసాగనున్నాయి. వేసవి సెలవులు జూన్ 11 వరకు కొనసాగనున్నాయి. ఈ నేపథ్యంలో మే నెలలోనే కుల గణనను పూర్తి చేయించే అవకాశం ఉంటుందని విశ్వసనీయంగా తెలుస్తోంది. ఒకవేళ మే నెలలో కుదరకపోతే జూన్ 5 తరువాత నుంచి నెలా ఖరులోగా పూర్తి చేయించాలనే యోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నట్టు తెలుస్తోంది. ఇందుకు సంబంధించి కుల గణన సర్వేను ఎలా నిర్వహించాలనే అంశంపై మార్గదర్శకాలను రూపొందించి.. వారం, పది రోజుల్లో జారీ చేయనున్నట్టు తెలుస్తోంది. త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ స్టేట్ బీసీ కమిషన్‌తో సమావేశం ఏర్పాటు చేసి ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలపై చర్చించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే రాష్ట్రంలో ఇంటింటి సర్వే నిర్వహించడానికి ఐ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. రాష్ట్రంలో సమగ్ర కుల గణన కోసం జీవో ఎంఎస్ నంబర్ 26ను ప్రభుత్వం ఈ నెల 15న జారీ చేసింది. సమగ్ర కుల గణన నిర్వహించడానికి రూ. 150 కోట్లను కేటాయించినట్టు ఉత్తర్వులో పేర్కొన్నారు. సమగ్ర కులగణనలో భాగంగా రాష్ట్రంలో ఉన్న ప్రతి ఇంటింటికి వెళ్లి పూర్తి సమాచారం తీసుకోనున్నారు. సామాజిక, విద్య, ఆర్థిక, ఉపాధి, రాజకీయ, కుల గణను చేపట్టాలని జీవోలో స్పష్టం చేశారు. కుల గణన పూర్తి అయిన తరువాత వాటికి సంబంధించిన నివేదికను పూర్తిస్థాయిలో బీసీ కమిషన్ పరిశీలించిన తరువాతనే ప్రభుత్వానికి సమర్పించే అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలోనే బీసీ కమిషన్‌తో చర్చించి మార్గదర్శకాలను రూపొందించే అవకాశం ఉంది. ఇప్పటికే రాష్ట్రంలో కుల గణనను చేయాలని బీసీ కమిషన్ ప్రభుత్వానికి సూచించిన నేపథ్యంలో.. రాష్ట్రంలో సమగ్ర కులగణనను చేయడం కోసం ఉత్తర్వులను జారీ చేసింది. రాష్ట్రంలో స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల కోసం కూడా కుల గణన వివరాలు అవసరం ఉంటాయి. రాష్ట్రంలో బీసీ జనాభా ఎంత మేరకు ఉన్నారో తెలిస్తే దానిని బట్టి స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను ఫైనల్ చేసే అవకాశం ఉంటుంది. రాష్ట్రంలో పంచాయతీల కాలపరిమితి జనవరి 31తో ముగియడంతో ఎన్నికలను వాయిదావేస్తూ.. 6 నెలలపాటు స్పెషల్ అధికారుల పాలన కోసం స్పెషల్ అధికారులను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుని ప్రత్యేక అధికారులను నియమించింది. వారి పదవి కాలం కూడా జులై 30తో ముగియనుంది. దీంతో పంచాయతీలకు ఎన్నికలను జులై 30లో నిర్వహించాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలోనే సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ వచ్చినందున మే 13న పోలింగ్.. జూన్ 4న లెక్కింపు ఉంటుంది. కాబట్టి అప్పటి వరకు ఎన్నికల కోడ్ అమలులో ఉంటుంది. అయితే ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు ఇప్పటికే జారీ చేసి ఉన్నందున మే, జూన్ >>2



శనివారం సిఎం రేవంత్‌కు వినతి పత్రం అందజేస్తున్న 317 జిఒ బాధితులు

## జనంలోనే ఉంటా

### సిఎం రేవంత్‌రెడ్డిని కలిసిన 317 జీఓ బాధితులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి23:** గత బిఆర్‌ఎస్ ప్రభుత్వంలో ముఖ్య మంత్రి మాదిరి కాకుండా తాను సామాన్య జనానికి సైతం అందుబాటులో ఉన్నట్లు సిఎం రేవంత్‌రెడ్డి ఆసక్తికర ట్వీట్ చేశారు. ఈ మేరకు ఆయన ఓ వీడియోను ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. శనివారం సాయంత్రం రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సందర్శకులను ఆయననేరుగా కలుసుకున్నారు. >>2

## బిఆర్‌ఎస్ నుంచి మరో ముగ్గురు



కంచర్ల కృష్ణారెడ్డి, క్యామ మల్లేష్, టి పద్మారావు గౌడ్

**ఎంపి అభ్యర్థుల ఖరారు**

**నల్లగొండ: కంచర్ల కృష్ణారెడ్డి**

**భువనగిరి: క్యామ మల్లేష్**

**సికింద్రాబాద్-టి.పద్మారావు**

**ఖరారు కాని హైదరాబాద్**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 23:** భారత రాష్ట్ర సమితి శనివారంనాడు మరో మూడు లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసింది. నల్లగొండ నుంచి కంచర్ల కృష్ణారెడ్డి పేరును ప్రకటించింది. ఇక భువనగిరి నియోజకవర్గ అభ్యర్థిగా నుంచి క్యామ మల్లేశ్ పేరును బిఆర్‌ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్ర శేఖరరావు ప్రకటించారు. సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానం నుంచి మాజీ మంత్రి, ఎమ్మెల్యే తిగుళ్ల పద్మారావు గౌడ్ పేరును కెసిఆర్ ప్రకటించారు. శాసనసభ్యులు,ప్రజా ప్రతినిధులు, ఇతర ముఖ్యనేతలతో జరిగిన సమావేశంలో చర్చించి అందరి అభిప్రాయం సేకరించిన అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నారు. అందరి ఏకాభిప్రాయం మేరకు ముగ్గురు అభ్యర్థులను బరిలోకి దింపాలని బిఆర్‌ఎస్ అధినేత కెసిఆర్ నిర్ణయించారు. రాష్ట్రంలోని 17 పార్లమెంట్ స్థానాలకు బిఆర్‌ఎస్ పార్టీ 16 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. ఇంకా హైదరాబాద్ పార్లమెంట్‌కు అభ్యర్థిని ప్రకటించాల్సి ఉంది. నాగర్‌కర్నూల్ నుంచి రిటైర్డ్ ఐపిఎస్ అధికారి ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్, మెదక్ నుంచి రిటైర్డ్ ఐఎఎస్ అధికారి వెంకట్రామిరెడ్డి, మహబూబ్‌నగర్ నుంచి సిట్టింగ్ ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి, కరీంగనర్ నుంచి మాజీ ఎంపీ వినోద్‌కుమార్, పెద్దపల్లి నుంచి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, జహీరాబాద్ నుంచి గాలి అనిల్‌కుమార్, ఖమ్మం నుంచి సిట్టింగ్ ఎంపీ నామా నాగేశ్వరరావు, చేవెళ్ల నుంచి మాజీ ఎమ్మెల్యే కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, మహబూబాబాద్ నుంచి సిట్టింగ్ ఎంపీ మాలోత్ కవిత, మల్కాజ్‌గిరి నుంచి రాగిడి లక్ష్మారెడ్డి, ఆదిలాబాద్ నుంచి మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, నిజామాబాద్ నుంచి మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, వరంగల్ నుంచి కడియం కావ్య బరిలో ఉన్నారు.

**లోక్‌సభ అభ్యర్థుల ఎంపికలో బీసీలకు పెద్ద పీట**

పార్లమెంట్ ఎన్నికల్లో సామాజిక న్యాయానికి బిఆర్‌ఎస్ దన్నుగా నిలిచింది. పార్లమెంట్ ఎన్నికలలో అభ్యర్థుల ప్రకటనలో బిఆర్‌ఎస్ పార్టీ సామాజిక న్యాయాన్ని పాటిస్తూ బీసీలకు పెద్ద పీట వేసింది. ఎస్సీ,ఎస్టీ రిజర్వుడు స్థానాల్లో కూడా సామాజిక న్యాయాన్ని పాటించింది. హైదరాబాద్ మినహా ఇప్పటికే 16 స్థానాలకు అభ్యర్థులను పార్టీ అధినేత కెసిఆర్ ఎంపిక చేశారు. ఎస్టీ రిజర్వ్ స్థానాల్లో ఒకటి లంబాడ మహిళకి(మహబూబాబాద్)కేటాయించగా, మరో స్థానాన్ని (ఆదిలాబాద్) ఆదివాసీ వర్గానికి కేటాయించారు. మూడు ఎస్సీ రిజర్వ్ స్థానాలలో రెండు స్థానాలను మాదిగలకు(నాగర్‌కర్నూల్, వరంగల్) కేటాయించగా, పెద్దపల్లి స్థానాన్ని మాల సామాజిక వర్గానికి కేటాయించారు. మిగతా11 స్థానాల్లో 5 స్థానాలను బీసీలకు కేటాయించారు. మున్నూరుకాపులకు(జహీరాబాద్, నిజామాబాద్), ముదిరాజ్(చేవేళ్ల)కు ఒక స్థానాన్ని, ఒక స్థానాన్ని (సికింద్రాబాద్)గౌడ్ సామాజిక వర్గాలకు కేటాయించి పార్లమెంట్ ఎన్నికల్లో సామాజిక న్యాయాన్ని అమలు పరచడంలో బిఆర్‌ఎస్ ముందుందని ఆ పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. >>2

## కవిత ఇడి కస్టడీ మరో 3 రోజులు

### లిక్కర్ స్కాంలో ఆమె బంధువుల ఇళ్లలోనూ సోదాలు

### రిమాండు రిపోర్టులో మరిన్ని సంచలన విషయాలు వెలుగులోకి

### కవిత కీలక నిందితురాలు: ఇడి

### నేడు కేజ్రీవాల్‌తో కలిపి కవితను ప్రశ్నించే అవకాశం



శనివారం కవితను కోర్టుకు తరలిస్తున్న పోలీసులు

**హైదరాబాద్, మార్చి 23, ప్రభాతవార్త:** ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో అరెస్టయిన బిఆర్‌ఎస్ ఎంఎల్‌సి కవితకు మరో మూడురోజులు ఈడీ కస్టడీ విధిస్తూ ఢిల్లీలోని రౌస్‌అవెన్యూకోర్టు శనివారం ఆదేశాలుజారీ చేసింది. కవిత కస్టడీ ముగియడంతో శనివారం మధ్యాహ్నం ఈడీ అధికారులు ఆమెకు వైద్య పరీక్షలు నిర్వహించి రౌస్ అవెన్యూ కోర్టులో హాజరు పరిచి మరో ఐదు రోజులు కస్టడీకి ఇవ్వాలని కోరారు. లిక్కర్ స్కాంలో కవిత కీలక నిందితురాలని, ఇందులో ఆమె పాత్ర చాలా వరకు వుందని, ఢిల్లీ సిఎం కేజ్రీవాల్‌తో కలిసి ఆమె ఈ కుంభకోణానికి పాల్పడ్డారని ఈడీ అధికారులు కోర్టుకు తెలిపారు. ఈ కేసులో కవిత వారం రోజుల విచారణలో తమకు ఎంతమాత్రం సహకరించలేదని, ప్రతీదానికి తనకు ఏమీ తెలియదని, తనను అన్యాయంగా కేసులో ఇరికించారని వాదనలకు దిగుతున్నారని ఈడీ అధికారులు వివరించారు. ఈ కేసులో కేజ్రీవాల్‌తోపాటు సమీర్ మహేంద్రు అనే మరోనిందితుడితో కలిసి కవితను విచారించాల్సి వుందని ఈడీ అధికారులు కోర్టుకుతెలిపారు. లిక్కర్‌స్కాంలో కవిత పాత్ర లేదనడానికి >>2

## హస్తినకు బిజెపి నేతలు

### ఎంపి అభ్యర్థులపై కసరత్తు

**హైదరాబాద్, మార్చి 23 ప్రభాతవార్త:** లోకసభ ఎన్నికలపై బిజెపి దృష్టిసారించింది. అందులో భాగంగానే రాష్ట్రంలో అత్యధిక స్థానాలు గెలువాలన్న లక్ష్యంతో ముందుకు వెళ్తున్నారు. అందులో భాగంగానే అభ్యర్థుల ఎంపిక మొదలు, ప్రచారం వరకు నేతలు ఆచితూచి అడుగులు వేస్తున్నారు. ఈ క్రమంలో బిజెపి సెంట్రల్ ఎలక్షన్ కమిటీ శనివారం ఢిల్లీలో భేటి అయింది. ఈ సమావేశంలో అభ్యర్థుల కసరత్తు జరుగుతంది. రాష్ట్రంలో ఇద్దరు నేతలను ఎంపిక చేయాల్సింది ఉంది. ఈ క్రమంలోనే రాష్ట్రం నుంచి పలువురు నేతలు ఢిల్లీకి వెళ్లారు. బిజెపి ఎంపి డా.లక్ష్మణ్‌తో పాటు పలువురు నేతలు ఉన్నారు. శనివారం సాయంత్రం హైదరాబాద్ నుంచి ఢిల్లీ ఎంపి లక్ష్మణ్ బయలుదేరి వెళ్లారు. రాష్ట్రం నుంచి పెండింగ్‌లో ఉన్న వరంగల్, ఖమ్మం స్థానాలపై భేటిలో కొలిక్కి వచ్చే అవకాశం ఉంది. వరంగల్ నుంచి ఆరూరి రమేష్ పేర్లను ఖరారు చేయనున్నట్లు తెలిసింది. ఖమ్మం సీటు విషయంలో బిజెపితో సంగ్దిగ్ధ పరిస్థితులు నెలకొన్నాయి. టికెట్ రేసులో మొదటి నుంచి ఉన్న జలగం వెంకట్రావుకా? పివి రమేష్‌కు ఇస్తారా అన్నది తేలడం లేదు. తాజాగా >>2

### చీకటిలో హైదరాబాద్ గంటసేపు ఎర్త్ అవర్

2లో



శనివారం రాత్రి సెక్రటేరియట్ వద్ద ఎర్త్అవర్ దృశ్యం

## స్థానిక అవసరాలకు 'ఉచిత ఇసుక'

### తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి23:** గ్రామాల్లో నిర్మాణాలకు సరిపడా స్థానిక అవసరాలకు ఉచితంగా ఇసుక రవాణా చేసేందుకు అనుమతించాలని, స్థానికులకు ఇసుక అందుబాటులో ఉండేలా నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్లకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. గ్రామీణ ప్రాంతాల్లో స్థానికంగా నిర్మాణ పనులకు ఇసుక కొరత లేకుండా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. స్థానిక అవసరాలకు సరిపడే ఇసుక >>2



### తుక్కుగూడ సభకు ఖర్గే, రాహుల్

### అదే రోజు సభలో మేనిఫెస్టో విడుదల

**హైదరాబాద్, మార్చి 23,ప్రభాతవార్త:** హైదరాబాద్ శివారు తుక్కుగూడ వేదికగా కాంగ్రెస్ మరోమారు లోక్‌సభ ఎన్నికల శంఖారావం పూరించనుంది. తెలంగాణ ప్రదేశ్‌కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏప్రిల్ మొదటి వారం తుక్కుగూడలో సభ నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సభకు ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే అగ్రనేత రాహుల్ గాంధీతోపాటు పలువురుఏఐసిసి నేతలు ముఖ్యనాయకులు హాజరవుతారని పార్టీ వర్గాలువెల్లడించాయి. భారత్‌జోడో న్యాయ్ యాత్ర ముగింపు సందర్భంగా ముంబాయిలో విడుదల చేసిన ఐదుగ్యారెంటీలతో కూడిన ఏఐసిసిసి మేనిఫేస్టోను తెలుగులో తుక్కుగూడలలో విడుదల చేసే అవకాశం ఉంది. ఎన్నికల షెడ్యూల్ వెలువడిన తరువాత రాష్ట్రంలో ఈ సభతో ఎన్నిక ప్రచార వేగం పెంచే అవకాశం ఉంది. ముఖ్యమంత్రి >>2

## 'ప్రణీత్ గోల్‌మాల్'లో మరో ఇద్దరు

### అదనపు ఎస్పీలు భుజంగరావు, తిరుపతన్న అరెస్టు

### హార్డ్‌డిస్క్‌ల విధ్వంసం కేసులో కొత్త ట్విస్ట్

### ప్రభాకర్‌రావు, రాధాకిషన్‌రావు, శ్రవణ్ ఇళ్లలో సోదాలు



**హైదరాబాద్, మార్చి 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఎస్‌ఐబిలో కాల్ డేటా, హార్డ్ డిస్క్‌ల విధ్వంసం కేసు మరో మలుపు తిరిగింది. ఈ కేసులో కొత్తగా ఇద్దరు అదనపు ఎస్పీల పేర్లు తెరమీదకు వచ్చాయి. భూపాలపల్లి జిల్లా అదనపు ఎస్పీ భుజంగరావు, నిఘా విభాగంలో అదనపు ఎస్పీగా వున్న తిరుపతన్నలకు ఈ గోల్ మాల్ వ్యవహారంలో సంబంధం వుందని సమాచారం అందడంతో వీరిద్దరిని హైదరాబాద్ పశ్చిమ మండల పోలీసులు శనివారంనాడు అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. వీరితో పాటు అప్పట్లో ఎస్‌ఐబిలో ఫోన్ ట్యాపింగ్ విభాగంలో పని చేసిన అన్ని రకాల సిబ్బందిని కూడా పశ్మిమ మండల పోలీసులు విచారిస్తున్నారు. ఇం దులో కొందరిని అరెస్టు చేసే వీలుందని తెలుస్తోంది. కాగా ఈ కేసులో ఇప్పటికే అరెస్టయి పోలీసు కస్టడీలో వున్న ఎస్ఐబి మాజీ డిఎస్‌పి దుగ్యాల ప్రణీత్‌రావు అలి యాస్ ప్రణీత్ కుమార్ ఇచ్చిన వాంగ్మూలం మేరకు భుజంగరావు, తిరుపతన్నలను అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. ఎస్ఐబి నాటి ఓఎస్‌డి డాక్టర్ ప్రభాకర్‌రావు ఆదే శాల మేరకే ఇదంతా జరిగిందని పోలీసు కస్టడీ లో వున్న ప్రణీత్‌రావు చెప్పడంతో దీనిపై మరింత సమాచారం కోసం ప్రభాకర్‌రావు ఇంటితో పాటు టాస్క్‌ఫోర్స్ మాజీ డిసిపి రాధాకిషన్‌రావు, ఓ న్యూస్ ఛానల్ అధిపతి శ్రవణ్ ఇళ్లలో పోలీసులు సోదాలు నిర్వహించారు. కాగా ఇదే కేసులో విదేశాల్లో వున్న ప్రభాకర్‌రావు, రాధాకిషన్‌రావులను వెనక్కు రప్పించి వారిని విచారించేందుకు పశ్చిమ మండల పోలీసులు ప్రయత్నాలు మొదలు పెట్టారు.

పోలీసు శాఖలో పెను దుమారం రేపిన ఎస్‌ఐబిలో కాల్ డేటా, హార్డ్ డిస్క్‌ల విధ్వంసం కేసు అనూహ్య మలుపులు తిరుగుతోంది. గత అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడిన తరువాత ఎస్‌ఐబిలో ఫోన్ ట్యాపింగ్ విభాగం డిఎస్‌పిగా వున్న ప్రణీత్‌రావు తన కార్యాలయంలోని కాల్ డేటా, హార్డ్ డిస్క్‌లను ధ్వంసం చేసి వాటిని వికారాబాద్ అడవుల్లో పడవేయడం, కొన్నింటిని నాగోల్‌లో మూసీనదిలో పారవేయడం తెలిసిందే. ఈ నెల మొదటి వారంలో జరిగిన డిఎస్‌పిల బదిలీలలో ప్రణీత్‌రావును ఎస్‌ఐబి నుంచి సిరిసిల్లా జిల్లాకు బదిలీ చేయగా ఆయన స్థానంలో వచ్చిన మరో అధికారి తన విభాగంలో జరిగిన అక్రమాలను గుర్తించి దీనిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో ఈ వ్యవహారం వెలుగు చూసింది. దీని తరువాత ప్రణీత్‌రావును సర్కారు సస్పెండ్ చేయగా ఈ విషయం కూడా ఆలస్యంగా వెలుగు చూసింది. అనంతరం దీనిపై రచ్చ మొదలవడంతో ఎస్‌ఐబిలో కాల్ >>2

# పెరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల వేడి

డాక్టర్ వై.నాగేశ్వర్‌రావు

దేశంలో సార్వత్రిక ఎన్నికల నగారా మోగింది. తాజాగా లోక్‌సభతో పాటు ఆంధ్రప్రదేశ్, ఒడిశా, అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల తేదీలను కేంద్రం ఎన్నికల సంఘం ప్రకటించింది. మొత్తం ఏడు దశల్లో సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి. ఏప్రిల్ 19న తొలి విడత పోలింగ్ జరగనుంది. జూన్1న జరిగే ఏడో విడత పోలింగ్‌తో ఎన్నికల ప్రక్రియ ముగియనుంది. జూన్ 4న ఓట్ల లెక్కింపు చేపట్టి అన్ని ఫలితాలను వెల్లడించనున్నారు. ఈ నేపథ్యంలో రాజకీయ పార్టీలు ఇక ఢిల్లీ నుంచి గల్లీదాకా దేశం నలుమూలలా ప్రచారంతో మోత మోగించే పనిలో పడ్డాయి. ఒక వైపు విడతల వారీగా అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తూ మరోవైపు ఎన్నికల ప్రచార హోరులో పడ్డాయి. పోటాపోటీగా ఓటర్లపై హామీల వర్షం కురిపించి అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు సన్నద్ధమయ్యాయి. రాజకీయ పక్షాల మధ్య విమర్శలు,ప్రతి విమర్శలు ప్రారంభమయ్యాయి. ప్రధానమంత్రి నరేంద్రమోడీ చరిష్మా ఆధారంగా నడుస్తున్న హామీ 'మోదీకి గ్యారంటీ' ఇటీవల రాజస్థాన్,మధ్యప్రదేశ్, చత్తీసగఢ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఇది వర్కౌట్ అయింది. ఈ మూడు రాష్ట్రాల్లోనూ కనీసం ముఖ్యమంత్రి అభ్యర్థులను ప్రకటించకుండానే ప్రధాని మోడీ ఒంటరిగా ప్రచార రథాన్ని లాగారు. ఈ నినాదం బాగానే ఓట్లు రాల్చింది. ఫలితంగా కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాజస్థాన్, చత్తీస్‌గఢ్ కూడా బిజెపి అకౌంట్‌లోకి వచ్చేశాయి. అందుకే సార్వత్రిక ఎన్నికల్లోనూ దీనికి బిజెపి టాప్ ప్రయారిటీ ఇవ్వనుంది.యువత, మహిళలు, రైతులు,బడుగు బలహీన వర్గాలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు మోడీకి గ్యారంటీ అనే ట్యాగ్‌ను విరివిగా వాడుతున్నారు.కాగా, కాంగ్రెస్ నారీ న్యాయ్ పేరుతో మహిళలకు ఐదు కీలక హామీలను కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. అర్హులైన నిరుపేద మహిళలకు ఏటా రూ.లక్ష ఆర్థికసాయం అందించే జనా కర్షక స్కీమ్ కూడా వీటిలో ఉంది.ఇక కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ నిర్వహించిన భారత్ జోడోన్యాయ్ యాత్రలోనూ ఈ హామీలను బాగానే ప్రచారం చేశారు. ఈసారిఎన్నికల్లో ఉచిత హామీలపైనే కాంగ్రెస్ పార్టీ ఆశలు పెట్టుకుంది. గెలుపు ఓటములను ఆవే నిర్ణయిస్తాయని భావిస్తోంది. కేంద్రంలో అధికారంలోకి రాగానే లక్షలాది ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లను ప్రకటిస్తామని రాహుల్ ప్రకటిస్తున్నారు. రేషన్ షాపుల వ్యవస్థను మరింత పటిష్టం చేస్తామని ఆ పార్టీ చెబుతోంది. కాగా, పదేళ్ల దేశాన్ని పరిపాలించిన కాంగ్రెస్‌పార్టీ వరుసగారెండుసార్లు ఓడిపోవడం వల్ల దేశ వ్యాప్తంగా పార్టీ రాజకీయ ప్రతిష్ట గణనీయంగా దెబ్బతింది. నరేంద్రమోడీ నాయకత్వంలో బిజెపి శక్తివంతంగా



మారడం వల్ల పార్టీప్రతిష్ట మనుగడకోసం పోరాడుతున్నకాంగ్రెస్ పార్టీ రానున్న ఎన్నికల్లో కఠినపోటీని ఎదుర్కోనుంది. భారతదేశానికి స్వాతంత్ర్యం రాకముందు నుంచి గత దశాబ్దం వరకు దేశ రాజకీయాల మీద ఆధిపత్యం చలాయించిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు ఉనికికోసం పోరాడుతోంది. కర్ణాటక,హిమాచల్‌ప్రదేశ్, తెలంగాణ కేవలం మూడు రాష్ట్రాల్లో మాత్రమే కాంగ్రెస్ పార్టీ సొంతంగా అధికారంలో ఉంది. అటువంటిది రానున్న ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీల కూటమి ఇండియాకు కాంగ్రెస్ నాయకత్వం వహించడం ప్రశ్నార్థకమే. అయితే ఈసారి పార్లమెంట్ ఎన్నికలు వేదికగా బిజెపి,కాంగ్రెస్ మధ్య సైద్ధాంతిక యుద్ధం జరగనుంది. లౌకిక వాదం పేరుతో కాంగ్రెస్ జాతీయ వాద హిందుత్వం పేరుతో బిజెపి తలపడనున్నాయి. చారిత్రక వైభవాన్ని కాపాడుకుంటూ దేశాన్ని వికాస పథంలో తీసుకెళ్లడమే తమ లక్ష్యమని బిజెపి అంటోంది.కులమతాలకు తావు లేకుండా శాంతియుత వాతావరణం ఉన్నప్పుడే దేశం పురోగతి సాధిస్తుందని కాంగ్రెస్ వాదిస్తోంది. ఇదే వాదనను ఇరు పార్టీలు ప్రజల్లోకి తీసుకెళ్లనున్నాయి. 2024లో ప్రపంచ వ్యాప్తంగా అనేక చోట్ల ఎన్నికలు జరుగుతున్నాయని,ఈ సంవత్సరాన్ని ఎలక్షన్స్ ఇయర్‌గా చెప్పుకోవచ్చని ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్‌కుమార్ అభివర్ణించారు. దేశ వ్యాప్తంగా 97 కోట్ల మంది ఓటు వేసేలా ఏర్పాటు చేశామని వివరించారు. ఈ ఎన్నికల్లో 55లక్షల ఈవీఎంలు వినియోగించనున్నట్లు తెలిపారు. 1.25 కోట్ల మంది సిబ్బందితో ఎలాంటి లోపం లేకుండా ఎన్నికలు నిర్వహిస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. 85 ఏళ్ల పైబడిన వారికి,వికలాంగులకు ఇంటి నుంచి ఓటు వేసే అవకాశాన్ని కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ప్రకటించారు. దేశంలో మొత్తం ఓటర్లు 96.8 కోట్లు, పురుష ఓటరు 49.7 కోట్లు, మహిళా ఓటర్లు 47.1 కోట్లు, తొలిసారి ఓటు వేయనున్న యువత 1.85 కోట్లు, 49వేల మంది ట్రాన్స్‌జెండర్లు, 88.4లక్షల మంది దివ్యాంగులు, 12 రాష్ట్రాల్లో పురుష ఓటర్ల కంటే మహిళాఓటర్లే ఎక్కువ.పోటీ చేస్తున్న అభ్యర్థుల పూర్తి వివరాలు కెవైసీ యాప్‌లో చూడవచ్చు.కాగా1951లో తొలి లోక్‌సభ ఎన్నికలు జరిగినప్పటి నుంచి ఇప్పటిదాకా సార్వత్రిక ఎన్నికల్లో 71వేల మందికి పైగా అభ్యర్థులు సెక్యూరిటీ డిపాజిట్లు కోల్పోయారు. వీటిని కాపాడుకోవడంలో జాతీయ పార్టీలు ఎంతో కొంత ముందున్నాయి. తొలి లోక్‌సభ ఎన్నికల్లో నామినేషన్ సమయంలో సెక్యూరిటీ డిపాజిట్ కింద జనరల్ అభ్యర్థులకు రూ.500 ఉండేది, ఎస్సీ,ఎస్టీలకు అందులో సగం అంటే రూ.250 ఉండేది, క్రమంగా సెక్యూరిటీ డిపాజిట్‌ను ఎన్నికల సంఘం పెంచుతూ వచ్చింది. ప్రస్తుత లోక్‌సభ ఎన్నికల్లో జనరల్ అభ్యర్థులు రూ.25వేలు, ఎస్సీ,ఎస్టీ అభ్యర్థులు రూ.12.500లకు పెరిగింది. అసెంబ్లీ ఎన్నికలకు అయితే జనరల్ అభ్యర్థులు రూ.10వేలు, ఎస్సీ,ఎస్టీ అభ్యర్థులు రూ.5000 ఎన్నికల అధికారులకు సమర్పించాలి. ఎన్నికల్లో గెలిచినా, ఎన్నికల తేదీ ముందు అభ్యర్థి చనిపోయినా, నిర్దేశిత తేదీలోగా నామినేషన్ ఉపసంహరించుకున్నా ఆ మొత్తాన్ని అభ్యర్థిని తిరిగి ఇస్తారు. లేదా నియోజకవర్గంలో పోలైన చెల్లుబాటయ్యే మొత్తం ఓట్లలో ఆరింట ఒకవంతు కన్నా ఎక్కువ వచ్చినా సెక్యూరిటీ డిపాజిట్‌ను తిరిగి ఇచ్చేస్తారు. ఆరింట ఒక వంతు కన్నా తక్కువ ఓట్లు వస్తే మాత్రం డిపాజిట్ గల్లంతవుతుంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు ఒకేసారి పోలింగ్ జరగనున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో 17 ఎంపీ స్థానాలతోపాటు ఇటీవల లాస్య నందిత మృతితో ఖాళీ అయిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే స్థానానికి మే 13న ఎన్నికలు జరగనున్నాయి. జూన్ 4న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోనూ మే 13న ఎన్నికల పోలింగ్ జరగనుండగా, జూన్ 4న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఏపీలో 175 అసెంబ్లీ స్థానాలు, 25 పార్లమెంట్ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ మేరకు రెండు తెలుగు రాష్ట్రాల్లో ఏప్రిల్ 18న ఎన్నికల నోటిఫికేషన్ వెలువడనుంది. ఏప్రిల్ 25న నామినేషన్ల స్వీకరణకు తుదిగడువు కాగా.26 నామినేషన్ల పరిశీలన, 29న నామినేషన్ల ఉపసంహరణ గడువు ఉంటుంది. మే 13న పోలింగ్, జూన్ 4న ఓట్ల లెక్కింపు అనంతరం ఫలితాలను వెల్లడించనున్నారు.దేశవ్యాప్తంగా 7 విడతల్లో పోలింగ్ జరగనుండగా, మే 13న నాలుగో విడతలో భాగంగా ఏపీ,తెలంగాణలో పోలింగ్ జరగనుంది. తెలుగు రాష్ట్రాల్లో లోక్‌సభ ఎన్నికలు రసవత్తరంగానే జరగనున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో విపక్షంలో ఉన్న టిడిపి,జనసేన, బిజెపిలతో పొత్తులు పెట్టుకుని పోటీ చేస్తుండగా, అధికారంలో ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఒంటరిగానే పోటీ చేస్తుంది. 2014లో రాష్ట్ర విభజన తర్వాత టిడిపి, బిజెపిలు మళ్లీ జట్టు కట్టాయి. ఈసారి ఎన్నికల్లో ఈ రెండు పార్టీలతో జనసేన కూడా జత కలిసింది. అప్పట్లో గుంటూరులో జరిగిన సభలో మోడీ, చంద్రబాబు,పవన్ ఒకే వేదికపై ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. మళ్లీపదేళ్ల తర్వాత ఇటీవల చిలకలూరిపేట వద్ద భారీ బహిరంగ సభలో ముగ్గురు అగ్రనేతలు ఒకే వేదికపై కలిసి ప్రసంగించారు. చరిత్రలో నిలిచేలా ప్రజాగళం సభ విజయవంతమైంది. బిజెపి,జనసేనతో పొత్తుపెట్టుకున్న టిడిపి 31అసెంబ్లీ, 7లోక్‌సభ స్థానాలను మిత్ర పక్షాలకు కేటాయించింది. ఈ నేపథ్యంలో పార్టీలో తీవ్ర పోటీ నెలకొనగా,అభ్యర్థుల ఎంపికలో పలు సమీకరణాలు, సర్వేలు కీలకంగా మారాయి. తొలి,రెండు విడతలో సీనియర్లకు స్థానం దక్కలేదు. మూడో జాబితాలో అంతంత మాత్రమే. ●



తాజా జాబితాలో టిడిపి సీనియర్ నేత దేవినేని ఉమా మహేశ్వరరావుకు అవకాశం లభించకపోవడం గమనార్హం. తెలుగుదేశం ఆవిర్భావం నుంచి ప్రతి ఎన్నికల్లో పోటీ చేస్తూ వచ్చిన దేవినేని కుటుంబం ఈ సార్వత్రిక ఎన్నికల్లో పోటీచేసే అవకాశం కోల్పోవటం చర్చనీయాంశమైంది. తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్లమెంట్ ఎన్నికల్లో 14సీట్ల గెలుపులక్ష్యంగా పనిచేస్తోంది. తొలి జాబితాలో నాలుగు లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన ఏఐసిసి, తాజాగా మరో జాబితాలో ఐదుస్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసింది. ఇంకా ఎనిమిది స్థానాలకు అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది. ఈస్థానాలపై కాంగ్రెస్ అధిష్ఠానం కసరత్తు చేస్తోంది. హోలీ పండుగ తర్వాతనే తెలంగాణకు సంబంధించి మూడో విడత జాబితా వెల్లడయ్యే అవకాశం ఉంది. తెలంగాణలో విపక్షంలో ఉన్న బిఆర్ఎస్ రిటైర్డ్ ఐపిఎస్,ఐఎఎస్ అధికారులను లోక్‌సభ ఎన్నికల బరిలో దింపింది.నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థిగాఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్(రిటైర్డ్ ఐపిఎస్), మెదక్ లోక్‌సభ స్థానానికి రిటైర్డ్ ఐఎఎస్ అధికారి వెంకట్రామిరెడ్డి(ఎమ్మెల్సీ) పోటీ చేస్తున్నట్లు తెలిపింది. ఇటీవలే చేవెళ్ల అభ్యర్థిగా కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, వరంగల్ నుంచి డాక్టర్ కడియంకావ్య,జహీరాబాద్ నుంచిఅనిల్‌కుమార్, నిజామాబాద్ నుంచి బాజిరెడ్డి గోవర్ధన్, కరీంనగర్ నుంచి వినోద్‌కుమార్,పెద్దపల్లి నుంచి కొప్పుల ఈశ్వర్, ఖమ్మం నుంచి నామా నాగేశ్వర రావు,మహబూబాబాద్ నుంచి మాలోత్ కవిత,మహబూబ్‌నగర్ నుంచి మన్నె శ్రీనివాస్ రెడ్డి,మల్కాజ్‌గిరి నుంచి రాగిడి లక్ష్మారెడ్డి, ఆదిలాబాద్ నుంచి మాత్రం సక్కు పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు. ఇప్పటివరకు 13 స్థానాలకు బిఆర్ఎస్ అభ్యర్థులను ఖరారు చేసింది. హైదరాబాద్, సికింద్రాబాద్, నల్లగొండ, భువనగిరి స్థానాలు పెండింగ్‌లో ఉన్నాయి. బిజెపి 17 స్థానాల్లో 15 మంది స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. మరో ఖమ్మంతో పాటు మరో స్థానం ప్రకటించాల్సి ఉంది.

రాష్ట్రం

మహారాష్ట్ర

# శరద్ 'చక్రం'!

ఎ.వి.వి ప్రసాద్

సార్వత్రిక ఎన్నికలకు సమర భేరి మోగడంతో రాజకీయ వేడి ఒక్కసారిగా అనేక రెట్లు పెరిగింది. రాజకీయ చైతన్యం ఎక్కువగా ఉండే మహారాష్ట్రలో ఈవేడి మరింత ఎక్కువగా కనిపిస్తోంది. సాధారణంగా ఒకటి రెండు పార్టీలు ఎక్కువ శక్తిమంతంగాను, మిగిలినపార్టీలు వాటి కంటె తక్కువ బలంతోను ఏరాష్ట్రంలోనైనా కనిపిస్తాయి. కానీ మహారాష్ట్రలో దానికి భిన్నమైన వాతావరణం ఉంది.ఇక్కడప్రతి పార్టీ రాజకీయంగా ఎక్కువ ప్రభావం చూపేవిగా కనిపించడానికి కారణం మహారాష్ట్రలోప్రతి ప్రాంతంలోను రాజకీయ చైతన్యం ఎక్కువగా ఉండడమే. మహారాష్ట్ర రాజకీయాలు గత కొన్నేళ్లుగా చీలిక పీలికలైనా, అవి జాతీయ రాజకీయాలను ప్రభావితం చేస్తుంటాయి.అందుకే ఈసారి కూడా ఒక్కసారిగా మరింత వేడి పెరిగి సమీకరణాలు మారిపోతున్నాయి. శివసేన,ఎన్సీపిలు నిలువునా చీలినా దేనికదే ప్రధానపార్టీ అనిపించుకుంటున్నాయి. ఈ రెండు పార్టీల నుంచి వేరుపడి, అసలు పార్టీలుగా ఎన్నికల సంఘం గుర్తింపు పొందిన ఏక్‌నాథ్ షిండే, అజిత్‌పవార్ గ్రూపులు రెండూ బిజెపి కూటమిలోనే ఉన్నాయి.అవి చాల దన్నట్లు, రాజ్‌ఠాక్రే నాయకత్వంలోని మహారాష్ట్ర నవ నిర్మాణసేన (ఎంఎన్ఎస్)ను కూడా తన గొడుగు కిందకు తేవడానికి గతనాలుగు రోజులుగా బిజెపి తీవ్రంగా ప్రయత్నిస్తోంది.ఆ ప్రయత్నాలు నెరవేరినట్లే కనిపిస్తున్నాయి కూడా. దీనితో బిజెపి కూటమి అయిన ఎన్‌డిఎకు మరింత బలం పెరిగినట్లే భావించాలి.అయితే శివసేనలోని ఉద్ధవ్‌ఠాక్రే వర్గం, ఎన్సీపిలోని శరద్‌పవార్ వర్గం కూడా తక్కువేమీ కాదు.మరాఠామహానేతగా జాతీయ రాజకీయాల్లో సైతం చాలాకాలం చక్రం తిప్పిన శరద్‌పవార్ కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చిన తర్వాత నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపి)ని స్థాపించి మరొక బలమైన రాజకీయ శక్తిగా ఎదిగినా, ఆ పార్టీలోని మరో ముఖ్యనేత అజిత్‌పవార్ పార్టీలో చీలికతెచ్చి బిజెపికి మద్దతునిస్తూషిండే ప్రభుత్వంతో కలియడంతో గత సంవత్సరం ఒక్కసారిగా చాలా రాజకీయ పరిణామాలే సంభవించాయి. అయినా శరద్‌పవార్ నాయకత్వంలోని ఎన్సీపి కూడా తన ఉనికిని చాటుకుంటూ న్యాయపోరాటంసాగించింది. ఆపోరాటంలో అజిత్ గ్రూపు విజయం సాధించి, ఆయన నాయకత్వంలో ఉన్నదే అసలు ఎన్సీపిగా గుర్తింపు పొందినా శరద్‌పవార్ వర్గం కూడా లోక్‌సభ ఎన్నికలకు ఇనుమడించిన బలంతో ముందుకు కదులుతోంది. గత మంగళవారం (19,మార్చి) సుప్రీంకోర్టు వెలువరించిన నిర్ణయం శరద్‌పవార్ గ్రూపునకు నిజంగానే కొత్త శక్తినిచ్చిందని చెప్పవచ్చు. వారి రాజకీయ పార్టీ పేరును 'ఎన్సీపి-శరద్‌చంద్ర పవార్'గాను, ఎన్నికల గుర్తు 'బాకా'ను కొనసాగించాలని ఎన్నికల కమిషన్‌ను ఆదేశించింది. అంతేగాక లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి దేశంలో ఇతర ఏ పార్టీలకు అంటే ఏ స్వతంత్ర పార్టీకి గాని, అభ్యర్థులకు గాని ఆ పేరును,గుర్తును కేటాయించరాదని కూడా ఆదేశించింది. సుప్రీంకోర్టు ఇచ్చిన ఈతీర్పు రాజకీయంగా శరద్‌పవార్‌కు కొత్త శక్తినివ్వడమే.అజిత్‌పవార్ వర్గాన్నే అసలైన ఎన్సీపిగా గుర్తించిన ఇసి ఆపార్టీ జెండా,ఎన్నికల గుర్తు (గడియారం)ను కూడా వారికే కేటాయించింది. అయితే ఎన్నికల్లో సమాన అవకాశాలను దెబ్బతీస్తుందని పేర్కొంటూ, ఎన్సీపి ఆ గుర్తును ఉపయోగించకుండా ఆదేశించాలని కోరుతూ శరద్‌పవార్ వర్గం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అయితే ఆ గడియారం గుర్తు ప్రస్తుతం కోర్టు పరిధిలో ఉన్నందున తుది ఆదేశాలు వెలువడే దాకా అజిత్ వర్గం దానిని ఉపయోగించరాదని కూడా ఆదేశించింది. అన్న కొడుకు అజిత్‌పవార్ తన పార్టీని సొంతం చేసు కొన్నప్పటికి, సుప్రీం కోర్టు ఇచ్చిన కొత్త పేరుతోనే శరద్‌పవార్ ఇప్పుడు ప్రత్యక్ష ఎన్నికలకు సిద్ధమ వుతున్నారు. ఏక్‌నాథ్‌షిండే చీల్చగా మిగిలిన శివసేనతో కలిసి ఉంటే ఉద్ధవ్ ఠాక్రేతో కలిసి బిజెపిని ఎదుర్కొనడానికి సిద్ధమవుతున్నారు. ఇప్పుడాయన 83యేళ్లు. ప్రధాని కావాలన్నది ఆయన చిరకాల వాంఛ. కాంగ్రెస్‌లో ఉన్నప్పుడే ఆయన తన కోరికను వెలిబుచ్చారు.తర్వాతఎన్సీ పీని పెట్టి ప్రధాని కావాలనే ప్రయత్నం ముమ్మ రంచేశారు. కానీ ఇన్నేళ్లుగా ఆ కోరిక తీరకపోయి నా, ప్రతిసార్వత్రిక ఎన్నికల్లోను, అసెంబ్లీ ఎన్నికల్లోను ఆయన ప్రభావం చూపుతూనే ఉన్నారు. ప్రస్తుతం 'ఇండియా' కూటమికి మద్దతు ఇస్తుండడంతో ఈసారైనా తనకు ఆ అవకాశం రావాలనే ఎదురుచూపుతో కనిపిస్తున్నారు.రాష్ట్రంలోమొత్తం 48 ఎంపిసీట్లుండగా గత ఎన్నికల్లో శివసేన, బిజెపి కలిసిపోటీ చేసి 41 సీట్లు గెలుచుకొన్నాయి. తర్వాత శివసేనలో చీలికరావడంతో షిండే గ్రూపు బిజెపికి మద్దతు ఇస్తుండగా, ఉద్ధవ్‌గ్రూపు కాంగ్రెస్‌తో జతకడుతోంది. ఈ పొత్తులు ప్రతి ఎన్నికల్లోను అటు ఇటు మారడం మహారాష్ట్రలో మామూలే కావడంతో ఎన్నికల ముందు కొత్త సమీకరణాలు కూడాఏర్పడుతుంటాయి.కాంగ్రెస్, ఉద్ధవ్ శివసేన,శరద్ ఎన్సీపి ఈసారి బిజెపికి గట్టిపోటీనిస్తున్నాయి. శివసేన రెండుగా చీలినా ఉద్ధవ్ గ్రూపు (యుబిటి) మరాఠాల్లో ఎక్కువ ప్రభావం చూపుతోంది.అందుకే ఠాక్రే కుటుంబంలోని మరో ప్రజాకర్షక నేత అయిన రాజ్‌ఠాక్రేను తమవైపు తిప్పుకొనేందుకు బిజెపి ప్రయత్నించింది. 2006లో శివసేన నుంచి బయటకు వచ్చి 'మహారాష్ట్ర నవనిర్మాణసేన' ఏర్పాటుచేసిన రాజ్ ఠాక్రే కూడా గణనీయమైన ఓట్ల బలాన్నే కలిగి ఉండడంతో ఈఎన్నికల్లో ఆయన మద్దతు కూడా బిజెపి ఆశిస్తోంది. ఈ నేపథ్యంలో శరద్‌పవార్ తనపాతమిత్రులందరిని కూడగట్టుకొని'ఇండియా' కూటమికి కనీసం 20నుంచి 25స్థానాలు సాధించగలిగితే కేంద్రంలో మళ్లీ చక్రం తిప్పవచ్చునని భావిస్తున్నారు. కుమార్తె సుప్రియాసూలెకు రాజకీయంగా ఎన్నికలుఎక్కువ ప్రయోజనం కలిగించవచ్చని కూడా పరిశీలకులు భావిస్తున్నారు. శరద్ పవార్ కూటమికిఎక్కువ సీట్లువస్తే ఆమె కేంద్రంలోకి వెళ్లవచ్చనీ, ఇండియా కూటమికి అధికారం వస్తే శరద్‌పవార్‌కు గాని, ఆయన కుమార్తెకుగాని కీలక పదవులు లభించవచ్చనీ భావిస్తున్నారు. ●



శరద్‌పవార్

దేశం

స్లోవేకియా

# అధ్యక్ష ఎన్నికపై 'ఉక్రెయిన్' ఎఫెక్ట్!

గన్ని మోహన్

మధ్య ఐరోపా దేశంగా కొనసాగుతున్న స్లోవేకియాలో జరుగుతున్న అధ్యక్ష ఎన్నికలు ఆ దేశ విదేశాంగ విధానానికి నిదర్శనంగా నిలుస్తున్నాయి. హంగరీ,పోలండ్, చెకొరిపబ్లిక్, ఆస్ట్రియా, ఉక్రెయిన్ దేశాల సరిహద్దులుగా ఉన్న స్లోవేకియాలో ఇప్పుడు అధ్యక్షపీఠంపైకి ఆరుగురు అభ్యర్థులు పోటీ పడుతున్నా చివరికి రంగంలో నిలిచింది ఇద్దరేనని చెప్పాలి.54లక్షలకు మించని జనాభా ఉన్న ఈచిన్నదేశం ఇప్పటివరకూ ఉక్రెయిన్‌కు మద్దతుగానే నిలిచింది. అయితే ఈ ఎన్నికల్లో ఇప్పుడు అధ్యక్షపదవికి జరిగే ఎన్నికలు రెండుగా చీలిపోయాయి.ఉక్రెయిన్‌కు మద్దతిచ్చేవర్గం ఒకటి అయితే రష్యాపట్ల సానుకూలంగా వ్యవహరించే వర్గం మరోటిగా తయారైంది. స్లోవేకియాకు ఇప్పటివరకూ మొదటిసారిగా ఒక మహిళ జుజానా క్యాపుటోవా అధ్యక్షురాలిగా కొనసాగారు. అమె సైతం ఉక్రెయిన్‌పట్ల ఉదారవాదాన్నే అనుసరించారు. కాగా ఈ ఎన్నికల్లో ఇప్పుడు పార్లమెంటు స్పీకర్ పీటర్ పెల్లిగ్రిని, లిబరల్ పార్టీ నాయకుడు మాజీ విదేశాంగమంత్రి ఇవాన్ కోర్యాక్‌ల మధ్యనే పోటీ కొనసాగుతోంది. పోటీలో మొత్తం తొమ్మిది మందివరకూ ఉన్నప్పటికీ రేసులో మిగిలింది ఇద్దరేనని చెప్పాలి. స్పీకర్ పెల్లిగ్రినిని ప్రస్తుతప్రధాని రాబర్ట్‌ఫికో కూడా మద్దతిస్తున్నారు. రష్యా దండయాత్రపై ఉక్రెయిన్ సార్వభౌమత్వంపై వ్యాఖ్యలుచేసి వార్తల్లో నిలిచిన ఫికో ఇప్పుడు పెల్లిగ్రినికి మద్దతిస్తున్నారు. ఇక విపక్ష నాయకుడు కోర్యాక్ ఉక్రెయిన్ సానుకూల వాదంతోనే ముందునుంచి ఉన్నారు. ప్రస్తుత అధ్యక్షురాలు జుజానా క్యాపుటోవా తరహాలోనే ఉక్రెయిన్‌పట్ల ఉదారవాదంతో వ్యవహరించారు. అయితే జుజానా అధ్యక్షపదవికి రెండోసారి మళ్లీ పోటీలోకి రాకపోవడంతో ఇప్పుడు స్పీకర్, విపక్ష నేతల మధ్యనే పోటీనడుస్తోంది.శనివారం ప్రాథమిక స్థాయిలో జరిగిన ఓటింగ్‌లో పెల్లిగ్రినికి 39 శాతం ఓట్లు లభిస్తే కోర్యాక్‌కు 36శాతం ఓట్లు లభించాయి. ఎక్కువశాతం స్లోవేకియా ప్రజలు మాజీ ప్రధాని పెల్లెగ్రినివైపే నిలిచినట్లు తెలుస్తోంది. రెండోవిడతగా మళ్లీ ఏప్రిల్ ఆరవ తేదీ ఎన్నికలుజరగనున్నాయి. మొదటిరౌండ్ పూర్తయిన తర్వాత రెండోరౌండ్‌లో 50శాతానికిపైగా ఏ అభ్యర్థికి ఓట్లశాతం లభిస్తుందో అతనికే అధ్యక్షపదవి దక్కుతుందని ఆదేశ పార్లమెంటు చట్టాలు చెపుతున్నాయి. అయితే ఇతర దేశాల తరహాలోకాకుండా ఎవరికి ఓటువేయాలి? ఎందుకు ఓటు వేయాలి? అన్న వైఖరిని ఆదేశ ప్రజలు బాహాటంగానే చెపుతున్నారు.ప్రస్తుత పరిస్థితుల్లో అనుభవజ్ఞుడు మాజీ ప్రధాని అయిన పెల్లిగ్రిని అయితేనే మంచిదని కొందరు చెపుతుంటే మరికొందరు కోర్యాక్ ఈ పదవికి సమర్థుడని పేర్కొంటున్నారు. పోల్ సర్వేలో పెల్లిగ్రినీని ఎన్నుకుంటేప్రస్తుతప్రధాని ఫికో 2.0గానే కొనసాగుతారని సర్వేలో అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఎవరు ఎన్నికైనా స్లోవేకియా పరంగా యాంటీ ఉక్రెయిన్ విదేశాంగ విధానానికే మద్దతిస్తారన్నది తెలుస్తోంది. ఈచిన్నదేశం స్లోవేకియాలో ఉక్రెయిన్ యుద్ధం ఆదేశ రాజకీయాలను రెండుగాచీల్చింది. ఒకవర్గంయుద్ధం కొనసాగాల్సిందేనని చెపుతుంటే మరొక వర్గం యుద్ధం అశాంతిని పెంచిందని, ప్రజలకు అపారమైన నష్టంతెచ్చిపెట్టిందని ఇలాంటి యుద్ధం అవసరమా కేవలం సామ్రాజ్యవిస్తరణ కాంక్షకాక మరేమిటి? అన్నవాదనలు కూడా వచ్చాయి. వెంటనే శాంతిచర్చలు జరపాలని ప్రస్తుతపోటీలో ఉన్న పెల్లిగ్రిని చెపుతున్నారు. అతని దీర్ఘకాలిక మిత్రు డు ప్రస్తుతప్రధాని ఫికో అయితే తన మిత్రుడికి అనేక ఉన్నతస్థాయి పదవులు కూడా ఇచ్చాడు. విద్యామంత్రిగాకొనసాగిన పెల్లిగ్రినిని ప్రస్తుతం స్పీకర్‌పదవికి కూడా నామినేట్‌చేసాడు.అందుకోసమే ఇపుడు ఉక్రెయిన్ యుద్ధతంత్రం మధ్య యూరోప్ దేశాన్ని రాజకీయంగా రెండుగా చీల్చిందని చెప్పాల్సి వస్తోంది. గతంలో కోర్యాక్‌అమెరికా, జర్మనీ, స్విట్జర్లాండ్‌లలో స్లోవేకియా రాయబారిగా కొనసాగారు. అందువల్లనే ప్రధాని ఫికో వాదనను నిరంతరం వ్యతిరేకిస్తూనే వచ్చారు. తాను ఎన్నికైతే స్లోవేకియా దౌత్యవిధానం,విదేశాంగ విధానాన్నే సమూలంగామార్చివేస్తానని చెపుతున్నాడు. ఉక్రెయిన్‌పై రష్యాక్షిపణుల దాడులను ముందు నిలిపివేసేందుకు కృషిచేస్తానని ఆయన బాహాటంగానే చెపుతున్నాడు.అదే పెల్లిగ్రిని అయితే వెంటనేకాల్పుల విరమణ పాటించి శాంతిచర్చలను ప్రారంభించాలని తనప్రసంగాల్లో చెప్పుకుంటూ వస్తున్నాడు. ప్రభుత్వంలో మిత్రులపై అవినీతి ఆరోపణలు వచ్చినా వాటికి క్షమాభిక్ష ప్రసాదిస్తామని కూడా ఆయన తాయిలాలు చూపిస్తున్నాడు.రంగంలో ఇంకా రష్యాసానుకూల నేత సుప్రీంకోర్టు చీఫ్ స్టెఫాన్ హరాబిన్, వామపక్ష నేత మాజీ ఎంపి మారియన్ కోట్లేబా,అవినీతి వ్యతిరేక ఉద్యమనేత మాజీ ప్రీమియర్‌ఇగార్ మాటోవిక్‌లు కూడా రంగంలో ఉన్నాప్రస్తుతం పోటీమాత్రం పెల్లిగ్రిని, కోర్యాక్‌లమధ్యనే కొనసాగుతోంది. అభివృద్ధిచెందిన, అడ్వాన్స్‌డ్ దేశంగా పరిగణిస్తున్న ఈ చిన్న యూరోపియన్ దేశంలో జిడిపి ర్యాంక్‌చూస్తే ప్రపంచవ్యాప్తంగా 59వర్యాంక్‌లోఉంది. మొత్తం 54.28లక్షల జనాభాఉన్న ఈదేశంలో జరుగుతున్న ఎన్నికలు ఆదేశ ఆర్థికాభివృద్ధికి కీలకం కానున్నాయి.ఇతరదేశాలకు 107 బిలియన్ డాలర్లమే ఎగుమతులు చేసింది.ఆటోమొబైల్,విద్యుత్,అణు రియాక్టర్లు,బ్లాస్ట్ ఫర్నేసులు,ఇనుము,ఇతర ఖనిజ వనరులు,ఇంధనాలుకూడా ఎగుమతులుచేస్తోంది. జర్మనీ, చెచియా,పోలండ్,ఫ్రాన్స్, హంగరీ,ఆస్ట్రియా,యుకెలకు ఎగుమతులుచేస్తోంది. ఆదాయ వనరులు జిడిపిలో41.5శాతం ఉంటే వ్యయాలు కూడా 42.8శాతంగా ఉన్నాయి.ఇతర యూరోపియన్ కూటమినుంచి వనరులు పొందుతున్న ఈ దేశంఎన్నికలు ఐరోపా కూటమిపట్ల అనుసరించే విధానం,ఉక్రెయిన్‌పట్ల కొనసాగించే ధోరణికి కీలకంగా నిలుస్తున్నాయి.ఒకచిన్న యూరోపియన్ దేశంలో జరుగుతున్న ఈఎన్నికలకు ఉక్రెయిన్‌పై రష్యా కొనసాగిస్తున్న దండయాత్రం కీలకఅంశంగా నిలి చిందంటే ప్రపంచదేశాల్లో ఈ యుద్ధంపై ఉన్నభావనేమిటోసులువుగా అర్థంచేసుకోవచ్చు. ●



పెల్లిగ్రిని

# మహిళా సాధికారతకు పెను సవాలు జెండర్ వివక్ష!

డాక్టర్ నీలం సంపత్

పురుషుల దయాదాక్షిణ్యాల మీద, వారి అనుమతులపైన ఏ కోణంలోనూ ఆధారపడకుండా వారితో సమానంగా స్వతంత్ర వైఖరితో జీవించగలగడమే కాకుండా భావజాల పరంగా పురుషులచే, సంఘం లేదా సమాజం చేత ఎలాంటి వివక్షకు లోనుకాకుండా స్వేచ్ఛతో కూడిన జీవితాలను అనుభవించగలగడం. సునిశితమైన జెండర్ దృక్పథంతో పరిశీలించినప్పుడు జనన, మరణాలతోపాటు విద్య, వైద్య, ఆరోగ్య, ఉపాధి, ఉద్యోగ, వ్యాపార, రాజకీయ రంగాలలో పురుషులతో సమానమైన అవకాశాలను కల్పించే ప్రత్యేక స్థితియే మహిళా సాధికారతగా భావించాలి. ఈ నేపథ్యంలో మనదేశంలో మహిళా సాధికారత వర్తమాన స్థితిపై దృష్టిని సారించినప్పుడు కళ్లకుకట్టినట్లు కనపడే దృశ్యాలలో మొదట మన దేశంలో స్త్రీలను దేవతలుగా ఆరాధిస్తామంటూ పాలకులు చర్విత చర్వణంగా చెప్తున్న ఊకదంపుడు మాటలే. మన వేదభూమిలో వారిని దేవతలుగా పూజించడం మాట దేవుడెరుగు.తల్లిగర్భంలో శిషువుగా ఉన్నప్పుడే బాలిక అని నిర్ధారణ జరిగిన మరుక్షణమే అనేకమంది భ్రూణహత్యలకు బలవుతున్న వైనం ఆందోళన కలిగిస్తోంది. ఒకవేళ పిండం ఆ గర్భస్రావ గండాన్ని అధిగమించి పురుడుపోసుకునే అదృష్టాన్ని సొంతం చేసుకునే అవకాశాలను పొందగలిగినా మగ పిల్లలతో సమానంగా పోషక విలువలతో కూడిన ఆహారంతోపాటు నాణ్యమైన విద్య, వైద్య సదుపాయాలను పొందడంలో పూర్తిస్థాయిలో వివక్షకు గురవుతున్న వైనం నిస్సందేహంగా బాధను కలిగించేదే.దేశంలో ఆరోగ్య మంత్రిత్వ శాఖ గణాంకాల ప్రకారం ఎనభైశాతం మంది మహిళలు రక్తహీనతతో బాధపడుతున్నారు. ముప్పైశాతం మంది అవిద్యతో అల్లాడుతున్నారు. ఫలితంగా ఎనభై శాతం మంది నైపుణ్యాలు గల శ్రామికులుగా మారలేకపోతున్నారు. అంతే కాకుండా పురుషులతో సమాన వేతనాలను పొందలేకపోతున్నారు. సాంప్రదాయ ఉక్కుసంకెళ్లలో చిక్కి విలవిల్లాడుతున్న ఫలితంగా ఎలాంటి సామాజిక, ఆర్థికస్వేచ్ఛ లేనిపరాన్న జీవులుగా మెజార్టీ మహిళలు బతుకులీడ్చాల్సినదుర్భర పరిస్థితులు నెలకొని ఉన్న వైనం ఆందోళన కలిగిస్తోంది. వంటగదీ, పడకగదీతో కూడిన నాలుగు గోడల మధ్యబందీగా జీవిస్తూ పురుషాధిక్య భావజాలానికి బానిసలుగా వ్యవహరిస్తున్న మహిళలు వారి కుటుంబ వ్యవస్థల నిర్వహణకు సంబంధించిన నిర్ణయీకరణతోపాటు పంచుకునే హక్కులను కలిగి లేకపోవడం శోచనీయమే. కనీసం తమ జీవిత భాగస్వాములను సైతం ఎంపిక చేసుకునే స్వేచ్ఛకూడా వారికి లేకపోవడం అత్యంత దురదృష్టకరం. ప్రేమలతో నిమ్నకులాల వారిని వివాహం చేసుకోవాలనుకునే నిర్ణయం తీసుకుంటున్న అనేక మంది యువతులు పరువుహత్యల పాలవుతున్న వైనం గుండెల్ని ద్రవింపచేస్తోంది. ఈ నేపథ్యంలో 76 యేళ్ల స్వతంత్ర భారతంలో మహిళల రక్షణ కోసం, భద్రత కోసం రూపొందించిన వరకట్న నిషేధచట్టం, గృహహింస నిరోధక చట్టం, పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నుండి రక్షణ చట్టం లాంటి చట్టాలను వందల సంఖ్యలో జారీ చేసినా పురుషాధిక్య సమాజపు క్రీనీడలో కొనసాగుతున్న రాజకీయ క్రీడలో భాగంగా ఆచరణలో ఆ చట్టాలన్నీ చట్టుబండలవుతున్నవేళ అరవైశాతంమంది మహిళలు అమానవీయ గృహహింసకు బలవుతూ చావుబతుకులతో పోరాడుతున్నారనే సత్యాన్ని నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరోగణాంకాలే చాటిచెప్తున్నాయి. ఇక రాజ్యాంగం పురుషులతోపాటు మహిళలకు సమాన రాజకీయ అధికారానికి అవకాశాలను కల్పించినప్పటికీ దాని మాట దేవుడెరుగు చట్టసభల్లో కనీసం ముప్పై మూడు శాతమైనా మాకివ్వండంటూ దాదాపు మూడు దశాబ్దాలుగా పోరాడుతున్న మహిళలకు ఎట్టకేలకే నిన్నటికి నిన్న మహిళలకు చట్టసభల్లో ముప్పైమూడు శాతం రిజర్వేషన్లను ప్రతిపాదిస్తూ కేంద్ర ప్రభుత్వం నారీ శక్తి వందన్ పథకాన్ని ప్రవేశపెట్టింది.ఈ నేపథ్యంలో కొవిడ్ కారణంగా 2021వ సంవత్సరంలో చేయాల్సిన జనాభా గణనతోపాటు డీలిమిటేషన్, నియోజకవర్గాల పునర్విభజన లాంటి షరతులను తృప్తి పరిచిన తర్వాత చట్టసభల్లో మూడోవంతు మహిళలకు రిజర్వేషన్లను కల్పిస్తామని తిర కాసు పెట్టిన వైనం బహిరంగ రహస్యమే. రాజకీయ



విశ్లేషకుల అంచనా ప్రకారం పై షరతులను తృప్తి పరచడానికి తక్కువలో తక్కువ పది సంవత్సరాల కాలమైనా పట్టవచ్చుననే నిష్ఠురసత్యాన్ని ఈ దేశ మహిళాలోకం జీర్ణించుకోక తప్పదు. కనీసం ఆ పదేళ్ల తర్వాతనైనా మహిళా జనాభాలో అరవైశాతానికిపైగా ఉన్న వెనుకబడిన తరగతులకు చెందిన మహిళలకు చట్టసభల్లో ప్రవేశించే అధికారం లభిస్తుందనే రాజ్యాంగపరమైన హామీ ఈచట్టంలో లేకపోవడం వల్ల సింగిల్ డిజిట్‌లో ఉన్న అగ్రవర్ణాలకు చెందిన మహిళలలే ఎన్నికలలో పోటీ చేస్తూ ప్రజాప్రతినిధులుగా చట్టసభల్లో ప్రవేశిస్తూ మెజార్టీ తలరాతల్ని రాసే విధాన కర్తలుగా మారిపోకతప్పదు.ఈనేపథ్యంలో జనాభాలో మెజార్టీగా కొనసాగుతున్న ఒబిసి వర్గాలకు చెందిన మహిళలకు మహిళా రిజర్వేషన్ల చట్టం అమలులోకి వచ్చినా చట్టసభల్లో మూడోవంతు ప్రాతినిధ్యం కలగా,కల్లగా మారే అవకాశముందని చెప్పక తప్పదు.ఇకపోతే వరల్డ్ ఎకనామిక్ ఫోరంఅధ్యయనం ప్రకారంమరో 267సంవత్సరాల తర్వాత మాత్రమే ఈదేశంలో రాజకీయ సమానత సాధ్యమవుతుంది. జనాభాలో సగభాగంగా కొనసాగుతున్న మహిళలు రాజకీయ వైకుంఠపాళిలో పావులుగా మారి ఆయా రాజకీయ పార్టీల ప్రయోజనాల పరిరక్షణకోసం తమ తోటిమహిళలపై జరుగుతున్న లైంగిక దాడులు, హత్యలు,అమానవీయమైన హింస పట్ల కుట్రపూరితమైన మౌనాన్ని పాటించడంతో వారిని బలిపశువులుగా మారుస్తున్నారు. ఢిల్లీలో, ఉత్తరప్రదేశ్‌లో, మధ్యప్రదేశ్‌లో, మహారాష్ట్రలో, గుజరాత్‌లో, ఆంధ్రప్రదేశ్, కేరళ, మణిపూర్, పశ్చిమబెంగాల్‌లలోనే కాకుండా ఇతర అనేక రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో మహిళలపై లైంగిక దాడులతోపాటు అత్యంత కిరాతకంగా హత్యల పరంపర కొనసాగుతున్నా జాతీయమహిళా కమిషన్‌తోపాటు ఆయా రాష్ట్రాల మహిళా కమిషన్లు రాజ్యాంగ సంస్థలుగా తమ అస్థిత్వానికి తగిన విధంగా వ్యవహరిస్తూ మహిళల రక్షణ కోసం పాటుపడడంలేదని బుద్ధిజీవులు అనుకుంటున్నారు. జాతి,మత, విద్వేషాల పోరాటంగా చిత్రీకరించబడి అగ్ని గుండంగా రగిలిపోతున్న మణిపూర్‌లో ఓ మతానికి, జాతికి చెందినస్త్రీలపై జరిగిన అత్యంత హేయమైన దాడిని దేశంతోపాటు మొత్తం ప్రపంచమంతా ఖండించిన రెండు నెలల తర్వాతవరకు జాతీయ మహిళా కమిషన్ స్పందించలేదు. ఇలాంటి హేయమైన సంఘటనలను లోతుగా పరిశీలించినప్పుడు తమ జాతిఅస్థిత్వం కోసం మనుగడ కోసం కలిసికట్టుగా పోరాడాల్సిన మహిళలు, పురుషుల కుట్రలూ, కుతంత్రాల వలలోచిక్కుకుని తమను తామే నరకంలోకి తీసుకుంటున్నవైనం ఆందోళన కలిగిస్తోంది. వీటన్నింటి ఫలితంగా ప్రపంచ వేదికపై జెండర్ సమానతతో, మహిళా సాధికారతలో భారతదేశ స్థాయి అత్యంత దయనీయమైన స్థాయికి నెట్టి వేయబడిందనడానికి ఇటీవల వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ తయారుచేసిన గ్లోబల్ జెండర్‌గ్యాప్‌ఇండెక్స్‌లో చేర్చబడిన 156 దేశాలలో మనదేశం స్థానం 140గా గుర్తించబడడమే తిరుగులేని ఉదాహరణగా భావించకతప్పదు.ఈ నేపథ్యంలో మరో 136.06సంవత్సరాలు గడిస్తే తప్ప దేశంలో జెండర్ సమానత సాధ్యంకాదు. తరతరాలుగా సాంప్రదాయ ఉక్కు సంకెళ్లలో చిక్కుకుని విలవిల్లాడుతున్న మహిళలు ఐక్యపోరాటాలతో ఆ ఉక్కుసంకెళ్లను ఛేధించుకొని బయటకు రావాలి.పురుషాధిక్య సమాజంపై రాజీలేని పోరాటాలతోనే సమానత్వ సాధన సాధ్యమవుతుందనే సత్యాన్ని గుర్తించాలి. విద్య ద్వారానే మహిళల ఆర్థిక స్వావలంబన సాధ్యమవుతుందని ఆశించినప్పటికీ సదరు విద్యతో ఉన్నత ఉద్యోగాలు సంపాదించిన మహిళల్లో అధికశాతం మంది తమ భర్తలకు ఎటియమ్ కార్డులుగా మారుతున్న వైనం శోచనీయమే. దేశంలో మహిళలపై వివక్షను సమూలంగా నిర్మూలించడానికి భారత రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ 14,15,16,51లద్వారాపురుషులతో సమాన హక్కుల సాధన కోసం న్యాయ పోరాటాలతోపాటు విస్తృతమైన మహిళా ఉద్యమాలను చేపట్టాలి. సామాజిక, ఆర్థిక, రాజకీయ స్వేచ్ఛతో స్వావలంబనవైపు సాగిపోవడానికి అవసరమైనచట్టాలు, విధానాల రూపకల్పనతోపాటు వాటిని వంద శాతం అమలుపరిచే చిత్తశుద్ధిని ప్రభుత్వాలుప్రదర్శించినప్పుడే జెండర్ వివక్ష కూకటివేళ్లతో పెకిలించబడుతుంది. ●

# స్వతంత్రులు సహా బిజెపిలో చేరిన కాంగ్రెస్ రెబల్స్!



## చిక్కుల్లో సుఖ్వీందర్‌సింగ్ సర్కార్

**సిమ్లా, మార్చి 23:** హిమాచల్‌ప్రదేశ్‌లోని కాంగ్రెస్ ప్రభుత్వానికి రానురాను చిక్కులు మరింత పెరుగుతున్నాయి. అనర్హత వేటుపడిన ఆరుగురు రెబెల్ ఎమ్మెల్యేలు నేడు భారతీయ జనతా పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. వారితోపాటు ముగ్గురు ఇండిపెండెంట్ ఎమ్మెల్యేలు కూడా అంతకుముందురోజే బిజెపిలో చేరారు. లోక్‌సభ ఎన్నికలపరంగా హిమాచల్‌ప్రదేశ్‌లో ఇపుడు బిజెపికి మరింత పెట్టుపెరిగినట్లయింది. హిమాచల్‌లో గేమ్‌ప్లాన్ బిజెపి జోరుగా సాగిస్తోంది. ఈ ఎమ్మెల్యేలను తమవైపునకు లాక్కోవడంతోపాటు రాష్ట్రంలో ఉన్న నాలుగు లోక్‌సభ స్థానాలను కూడా గెలుచుకునే పట్టుదలతో ఉంది. అంతేకాకుండా సుఖ్వీందర్ సింగ్ సుఖు నేతృత్వంలోని కాంగ్రెస్‌ప్రభుత్వానికి చెమటలు పట్టించాలన్నది కూడా లక్ష్యమే. లోక్‌సభ ఎన్నికలతోపాటు హిమాచల్‌ప్రదేశ్ మొత్తం ఈ తొమ్మిది అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుంది. అంతకుముందు వీటిని స్వతంత్రులు, రెబెల్ ఎమ్మెల్యేలే గెలిచారు. అందువల్ల ఇపుడు బిజెపి నాలుగు లోక్‌సభస్థానాలతోపాటు తొమ్మిది అసెంబ్లీ స్థానాలను కూడా గెలిపించుకోవాలి అదే జరిగితే మళ్లీ హిమాచల్‌లో బిజెపి ప్రభుత్వం పాలన పగ్గాలుచేపట్టే అవకాశం ఉంది. 68 మంది సభ్యులున్న అసెంబ్లీలో కాంగ్రెస్ పార్టీకి 43 మంది ఎమ్మెల్యేల మద్దతుంది. వారిలో 40 మంది పార్టీకి చెందినవారే. ముగ్గురు స్వతంత్రులు ఉంటే మిగిలిన ఎమ్మెల్యేలంతా 25 మంది బిజెపికి చెందినవారు కావడం గమనార్హం. గాంధీ కుటుంబానికి విధేయుడైన సుఖ్వీందర్‌సుఖును రాష్ట్రముఖ్యమంత్రిగా ఎంపికచేసారు. వీరభద్ర సింగ్ కుటుంబీకులు గట్టిపోటీ ఇచ్చినా సుఖుకే హైకమాండ్ మొగ్గుచూపించింది. అయితే ఇపుడు ఆ సింగ్ కుటుంబీకుల ఆధ్వర్యంలోనే రెబెల్స్ తిరుగుబాటుచేసారు. దీనితో సుఖు ప్రభుత్వం మెజార్టీ కోల్పోతూవస్తోంది. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీకి 34 మంది ఎమ్మెల్యేల మద్దతుంది. మెజార్టీమార్కు 35కు ఒకసీటు తక్కువలో ఉంది. ఇపుడు రెబెల్స్, స్వతంత్రులతో కలుపుకుంటే బిజెపికి కూడా 34 మంది ఎమ్మెల్యేలు వచ్చినట్లయింది. ఉప ఎన్నికల తర్వాత ఎమ్మెల్యేలు మళ్లీ గెలిస్తే హిమాచల్‌లో బిజెపి ప్రభుత్వం ఏర్పడుతుందని నిస్సందేహంగా చెప్పుకోవాలి. రాజ్యసభ ఎన్నికలవరకూ సుఖు ప్రభుత్వం సజావుగానే నడిచింది.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అభిషేక్‌సింగ్వని నిలిపింది. ఆరుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రాజేందర్‌సింగ్ రాణా, సుధీర్‌శర్మ, చైతన్యశర్మ, రవిఠాకూర్, ఇందర్‌దత్ లఖన్‌పాల్, దావిందర్‌భుట్టోలు క్రాస్ ఓటింగ్‌కు పాల్పడ్డారు. బిజెపి అభ్యర్థి హర్షమహాజన్‌కు ఓటువేయడంతో పార్టీ వీరిపై వేటువేసింది. ముగ్గురు స్వతంత్రులు హోషియార్ సింగ్, ఆశీష్ శర్మ, కెఎల్ ఠాకూర్‌లు సుఖు శిబిరంనుంచి బిజెపికి మారిపోయారు. అప్పటినుంచి కాంగ్రెస్‌ప్రభుత్వం ప్రమాదంలోపడింది. అసెంబ్లీ ఎన్నికలప్పటినుంచి కూడా పార్టీ మెజార్టీ పట్టు కోల్పోతూ వచ్చింది. వీరభద్రసింగ్ భార్య ప్రతిభా సింగ్ మండి పార్లమెంటు స్థానంనుంచి పోటీకి తిరస్కరించింది. పార్టీరెబెల్స్ ప్రాతినిధ్యం వహించిననియోజకవర్గాలపై ఫోకస్‌పెట్టాలని ఆమె కోరారు. దీన్నిబట్టిచూస్తే భవిష్యత్తులో సుఖు, ప్రతిభల మధ్య మరింత దూరం పెరుగుతుందని అంచనా.



# మాస్కో ఉగ్రదాడిలో 143కు పెరిగిన మృతులు

## 145 మందికి పైగా గాయాలు

## 12 మందిని అరెస్టు చేసిన పోలీసులు

**వాషిగ్టన్, మార్చి 23:** మాస్కోలోని సంగీత కచేరీపై జరిగిన ఉగ్రదాడి గురించి అగ్రరాజ్యం అమెరికా నెలక్రితమే రష్యాను హెచ్చరించింది. ఈ మేరకు శ్వేతసౌధం వెల్లడించింది. రాజధాని మాస్కోలో జరిగిన భీకర ఉగ్రదాడితో యావత్ ప్రపంచం ఉలిక్కిపడింది.క్రాకస్ సిటీ కాన్సర్ట్ హాల్‌లోకి ముష్కరులు జరిపిన కాల్పుల్లో అనేకమంది ప్రాణాలు కోల్పోయారు.ఈ దాడికి పాల్పడింది తామేనంటూ ఇస్లామిక్ స్టేట్ ప్రకటించింది. అయితే, ఈ ఘటనపై అగ్రరాజ్యం అమెరికా గతంలోనే రష్యాను హెచ్చరించడం గమనార్హం.మాస్కో ఘటనపై వైట్‌హౌస్ భద్రతా మండలి అధికార ప్రతినిధి వాట్సప్ మీడియాతో మాట్లాడారు. మాస్కోలో ప్రణాళిక బద్ధమైన ఉగ్రదాడి జరిగే అవకాశముందని దాదాపు నెలరోజుల క్రితం అమెరికా ప్రభుత్వానికి నిఘా వర్గాల నుంచి సమాచారం అందింది. కాన్సర్ట్‌లు, ప్రజలు ఎక్కు వగా గుమిగూడే ప్రదేశాలను లక్ష్యంగా ఈ దాడులు జరగొచ్చని తెలిపింది.ఈ సమాచారాన్ని వాషింగ్టన్ వెంటనే రష్యా అధికారులను లక్ష్యంగా ఈ దాడులు జరగొచ్చని తెలిసింది. ఈ సమాచారాన్ని వాషింగ్టన్ వెంటనే అధికారులతో పంచుకుంది. సామూహిక హత్యలు, కిడ్నాప్‌ల వంటి ముప్పుల గురించి నిఘా వర్గాల నుంచి సమాచారం అందిన వెంటనే అమెరికా ఆ దేశాలను అలర్ట్ చేస్తుంది. సుదీర్ఘకాలంగా కొనాసగుతున్న ఈ పాలసీని బైడెన్ సర్కారు విధిగా పాటిస్తోంది. అని వాట్సన్ వెల్లడించారు. ఈ ఉగ్రదాడి ఘటనను భారత ప్రధాని నరేంద్ర మోడీ తీవ్రంగా ఖండించారు. ఈ విపత్కర పరిస్థితుల్లో ప్రజలకు భారత ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసానిచ్చారు. బాధిత కుటుంబాలు త్వరగా ఈ బాధ నుంచి బయటపడాలని క్షతగాత్రులు కోలుకోవాలని ఆకాంక్షించారు.నిన్న మాస్కోలోని అతిపెద్ద క్యాన్సర్ హాల్‌లో ఈ దుర్ఘటన చోటు చేసుకుంది. సాయుధ ముష్కరులు హాల్‌లోకి ప్రవేశించి విచక్షణారహితంగా కాల్పులకు తెగబడ్డారు. ఈ దాడిలో 143 మంది చనిపోయారు. దాదాపు 145 మందికి పైగా గాయపడ్డారు. పోలీసులు 12 మందిని అరెస్టు చేశారు. వారిలో నలుగురు ఉగ్రవాదులున్నట్లు పోలీసులు తెలిపారు. గత రెండు దశాబ్దాల్లో రష్యాలో ఇదే అతిపెద్ద ఉగ్రదాడి ఇది. దాడి అనంతరం ముష్కరులు ఉక్రెయిన్‌వైపు వెళ్లారని, ఆదేశంతో సంబంధాలున్నాయని రష్యా నిఘా సంస్థ ఎఫ్ఎస్‌బీ ఆరోపించింది. తమకేమీ సంబంధం లేదని ఉక్రెయిన్ వెంటనే స్పందించింది. రష్యా ఉక్రెయిన్‌యుద్ధానికి ఈఘటనతో సంబంధం ఉన్నట్లు ఇప్పటివరకూ ఆధారాలేమీ లేవని అమెరికా తెలిపింది. దాడికి పాల్పడింది తామేనంటూ ఇస్లామిక్ స్టేట్ ఇప్పటికే ప్రకటించింది. ఇప్పటికే హెచ్చరించినా మాస్కో పెడచెవినపెట్టిందని అమెరికా పేర్కొంది. గతరెండుదశాబ్దాల్లో రష్యాలో ఇదే అతిపెద్ద ఉగ్రదాడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను ఆదుకునేందుకు రక్తం, ప్లాస్మా దానానికి వందలమంది ప్రజలు బారులు తీరి ముందుకువచ్చారు.

# వేల్స్ యువరాణి కేట్‌కు కేన్సర్



**లండన్:** బ్రిటన్ యువరాజు విలియమ్ సతీమణి, ప్రిన్సెస్‌ఆఫ్ కేట్ మిడిల్టన్ (42) కేన్సర్ బారిన పడ్డారు..ఈ విషయాన్ని స్వయంగా ఆమె ప్రకటించారు. కిమోథెరపీ తీసుకుంటున్నానని వెల్లడించారు. ప్రస్తుతం బాగానే ఉన్నాని మరింత శక్తిమంతంగా తయారయ్యేందుకు చికిత్సపై దృష్టిపెట్టానని, తమ ప్రైవసిని గౌరవించాలని ఆమె కోరారు. 2011లో వివాహం చేసుకున్న విలియం, కేట్‌లకు ముగ్గురు సంతానం. ఇప్పటికే బ్రిటన్ రాజు, విలియం తండ్రి చార్లెస్, బ్రిటన్ రాజు విలియం తండ్రి విలియమ్స్ కేన్సర్ చికిత్స తీసుకుంటున్న సంగతి తెలిసిందే.

# హలో బిగ్‌బాస్..తీహార్‌జైలు మీకు స్వాగతం పలుకుతోంది..

## కేజ్రీవాల్ అరెస్టుపై ఆర్థిక నేరగాడు సుకేశ్ చంద్రశేఖర్ లేఖ



**న్యూఢిల్లీ, మార్చి 23:** ఆర్థికనేరారోపణలకింద తీహార్‌జైలులో ఉన్న సుకేశ్‌చంద్రశేఖర్ ఎప్పటికప్పుడు లేఖలు విడుదలచేయడం సాంప్రదాయంగా పెట్టుకున్నాడు. పలు సంచలనాలకు కేరాఫ్‌గా మారాడు. ఢిల్లీ లిక్కర్‌స్కామ్‌లో కవిత, ఆప్ నేతలు కేజ్రీవాల్, సత్యేంద్రజైన్, సిసోడియాలపై సంచలన ఆరోపణలుచేస్తూ సుఖేష్ ఇప్పటికే పలు లేఖలు విడుదలచేసాడు. తాజాగా కవిత అరెస్టుకు తీహార్ జైలు స్వాగతం పలుకుతున్నదంటూ లేఖరాసిన సుఖేష్ అరవింద్ కేజ్రీవాల్‌ను కూడా వదిలిపెట్టలేదు. కేజ్రీవాల్‌ను ఏడురోజుల ఇడి కస్టడీకి కోర్టు అనుమతించిన సందర్భాన్ని పురస్కరించుకుని తీహార్ క్లబ్‌లోకి స్వాగతం అంటూ సుఖేష్ మరోలేఖ విడుదలచేసాడు. కేజ్రీవాల్ పచ్చిమోసగాడని, సత్యం ఎప్పటికీ గెలుస్తుందని, చట్టానికి ఎవ్వరూ అతీతులు కాదని చెప్పడానికిదే ఉదాహరణ అంటూ సుఖేష్ లేఖలో పేర్కొన్నాడు. తీహార్ క్లబ్ బిగ్‌బాస్‌గా మీకు స్వాగతం చెపుతున్నానంటూ లేఖలో వెల్లడించాడు. మీ డ్రామాలు చివరిదశకు చేరుకున్నాయని, ఇక ఎంత నటించినా తప్పించుకోలేరని సుఖేష్ లేఖలో రాసాడు. మార్చి 25వ తేదీన తన పుట్టినరోజు అని మూడురోజులముందే బర్త్‌డే సెలబ్రేషన్స్ చేసుకుంటున్నట్లు తెలిపాడు. మీ అరెస్టును నా పుట్టినరోజు బహుమతిగా భావిస్తున్నట్లు తెలిపాడు. తీహార్‌జైలును నడపడానికితన ముగ్గురు సోదరులు వచ్చారని, ఒకరు ఛైర్మన్ బిగ్‌బాస్ అరవింద్‌కేజ్రీవాల్ కాగా సిఇఒ మనీష్ సిసోడియా, సిఒఒ సత్యేందర్‌జైన్ అంటూ సుఖేష్ తనలేఖలో పేర్కొన్నాడు. బ్రదర్ కేజ్రీవాల్ మీ అవినీతి అంతా బయటపడుతున్నది మీరు సిఎం హోదాలోచేసిన స్కామ్‌లతో పేద ప్రజలను దోచుకున్నారని సుఖేస్ ఆరోపించారు. మీ మోసాలను పూర్తిగా బయటపెడతానని సుకేష్ హెచ్చరించాడు.

# బహిష్కృత ఎంపి మహువా ఇంట్లో సిబిఐ సోదాలు

**కోల్‌కత్తా, మార్చి 23:** పార్లమెంటులో ప్రశ్నలు అడిగేందుకు సొమ్ములు తీసుకున్నారంటూ తృణమూల్ కాంగ్రెస్ మాజీ ఎంపి మహువా మొయిన‌త్రాపై వచ్చిన ఆరోపణలపై కేసు నమోదుచేసిన సిబిఐ దర్యాప్తు ముమ్మరం చేసింది. ఇందులోభాగంగానే దర్యాప్తు అధికారులు శనివారం సోదాలుచేపట్టారు. పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కత్తాలోని మహువా నివాసంతోపాటు ఇతర నగరాల్లో ఆమెకు చెందిన కార్యాలయాల్లో తనిఖీలు జరుగుతున్నాయి. ఈ కేసులో బిజెపి ఎంపి నిషికాంత్ దూబే ఫిర్యాదుమేరకు మహువాపై దర్యాప్తు చేపట్టాలని సిబిఐని లోక్‌పాల్ ఆదేశించింది. ఆరువారాల్లోగా నివేదిక ఇవ్వాలనిసూచించింది. రెండురోజులక్రితమే ఎఫ్ఐఆర్ నమోదుచేసిన కేంద్ర దర్యాప్తుసంస్థ సోదాలుచేపట్టింది. ఆదాని గ్రూప్‌ను ప్రధానిమోడీని లక్ష్యంగాచేసుకునేలా ప్రశ్నలు అడిగేందుకు ప్రముఖ వ్యాపారవేత్త దర్శన్ హీరానందానినుంచి మహువా రెండు కోట్లరూపాయలతోపాటు ఖరీదైన బహుమతులు తీసుకున్నారని బిజెపి ఎంపి నిషికాంత్ దూబే ఫిర్యాదుచేసారు. దీనిపై విచారణజరిపిన లోక్‌సభ నైతిక విలువలకమిటీ ఆమె అనైతిక ప్రవర్తనకు సభాధిక్కరణకు పాల్పడినట్లు తేల్చింది. నివేదిక ఆధారంగా గత ఏడాది డిసెంబరులో స్పీకర్ బహిష్కరణ వేటు వేయడంతో లోక్‌సభ సభ్యత్వం రద్దయింది. దీన్ని మహువా తీవ్రంగా ఖండించారు. బహిష్కరణవేటుపై సుప్రీంకోర్టును ఆశ్రయించారు. మరోవైపు ఇదే అంశానికి సంబంధించి విదేశీ మారకద్రవ్య నిర్వహణ చట్టం నిబంధనల ఉల్లంఘన కేసులో ఇడి ఆమెకు సమన్లు జారీచేసింది.

# దేశంలో కరోనా తాజా కేసులు - 180

## మరో ఇద్దరు మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి23:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశ వ్యాప్తంగా 180 కేసులు నమోదయ్యాయి. కరోనా కారణంగా ఇద్దరు మృతి చెందారు. దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,33,512కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,98,985 మంది కోలుకోగా 990మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,537కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారిన పడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,76,044కి చేరగా, 80,27,241 మంది వరకు కోలుకున్నారు. 1,48,590 మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,17,577కి చేరింది.అందులో 6,45,461 మంది కోలుకున్నారు. 72,103 మంది మరణించారు.

# విరాళాలు లేకుండా పార్టీని నడపలేం



## ఎన్నికల బాండ్లపై గడ్కరీ

**అహ్మదాబాద్,మార్చి 23:** లోక్‌సభ ఎన్నికల ముందు ఎన్నికల బాండ్ల వ్యవహారం తీవ్ర చర్చనీయాంశమైంది. ఈ పథకాన్ని సుప్రీం కోర్టు రద్దు చేసిన నేపథ్యంలో కేంద్రంలో విపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి. ఈ పరిణామాల వేళ కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తాజాగా దీనిపై స్పందిచారు. మంచి ఉద్దేశంతోనే ఎన్నికల బాండ్ల స్కీమ్‌ను కేంద్రం ప్రవేశపెట్టిందని తెలిపారు. విరాళాలు లేకుండా ఏ రాజకీయ పార్టీని నడపడం సాధ్యం కాదని అభిప్రాయం వ్యక్తం చేశారు.గుజరాత్‌లోని గాంధీ నగర్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో గడ్కరీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల బాండ్ల అంశాన్ని ప్రస్తావించారు. 'అరుణ్ జైట్లీ ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు ఈ పథకం గురించి జరిగిన చర్చల్లో నేను కూడా పాల్గొన్నా. ఆర్థిక వనరులు లేకుండా ఏ పార్టీ మనుగడ సాధించలేదు. కొన్ని దేశాల్లో రాజకీయ పార్టీలు ప్రభుత్వమే నిధులు సమకూరుస్తుంది. మన దగ్గర అలాంటి వ్యవస్థ లేదు. అందుకు కేంద్రం ఈ స్కీమ్‌ను తీసుకొచ్చింది. దీని వెనుక ప్రధాన ఉద్దేశం..పార్టీలు నేరుగా నిధులు పొందేందుకే. అయితే, అధికారంలో ఉన్న పార్టీ మారితే సమస్యలు తలెత్తుతాయన్న కారణంతో పేర్లను బయట పెట్టలేదు' అని గడ్కరీ వెల్లడించారు.క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకోవాలి. నిధుల్లేకుండా పార్టీ ఎన్నికల్లో ఎలా పోరాడుతాయి? విరాళాల్లోన పారదర్శకత ఉండాలన్న ఉద్దేశంతో మేం ఈ బాండ్ల పథకాన్ని ప్రవేశపెట్టాం. ఇందులో ఏవైనా లోటుపాటు ఉన్నట్లు సుప్రీం కోర్టు గుర్తిస్తే సరిది ద్దమని పార్టీలను కోరాల్సింది.అలాంటి ఆదేశాలు వస్తే పార్టీలన్నీ కలిసి కూర్చుని దీనిపై చర్చించు కోవాలి. అని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. ఎన్నికల బాండ్ల పథకాన్ని రద్దుచేస్తూ ఈ ఏడాది ఫిబ్రవరి సుప్రీం కోర్టు సంచలన తీర్పు వెలువరించిన విషయం తెలిసిందే అనంతరం కోర్టు ఆదేశాల ప్రకారం బాండ్ల వివరాలన్నింటినీ ఇసికి ఎస్‌బిఐ సమర్పించగా కేంద్ర ఏన్నికల సంఘం వాటిని వెబ్‌సైట్‌లో ఉంచింది.

# గుజరాత్‌లో బిజెపికి షాక్

## బరినుంచి తప్పుకున్న పలువురు ఎంపి అభ్యర్థులు

**అహ్మదాబాద్, మార్చి 23:** గుజరాత్‌లో బిజెపికి బిగ్‌షాక్ తగిలింది. పార్లమెంట్ ఎన్నికల కోసం ప్రకటించిన ఇద్దరు అభ్యర్థులు పోటీకి విముఖత వ్యక్తం చేశారు. గుజరాత్‌లోని వడోదర సెగ్మెంట్ నుంచి సిట్టింగ్ ఎంపీ రంజన్ భట్ బరిలోకి దింపగా .. తాజాగా ఆమె పోటీ నుంచి తప్పుకున్నట్లు ప్రకటించారు. ఈ విషయాన్ని రంజన్ భట్ ఎక్స్‌ద్వారా వెల్లడించారు. ఆమె అభ్యర్థిత్వాన్ని ఇజెపిలోని పలువురు తీవ్రంగా వ్యతిరేకించడంతోనే ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు సమాచారం.వడొదర లోక్‌సభ స్థానం నుంచి ఆమెను మళ్లీ నామినేట్ చేయాలనే బిజెపి నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ. నగరంలోని పలు ప్రదేశాల్లో బ్యానర్లు కూడా ప్రదర్శించారట.2014లో జరిగిన ఉప ఎన్నికల్లో ప్రధాని మోడీ ఆ స్థానం నుంచి తప్పుకోవడంతో భట్ పోటీచేసి గెలిచారు. అనంతరం ఇదే స్థానం నుంచి 2019 లోనూ బరిలో దిగి విజయం సాధించారు.

# 56 యేళ్లుగా గర్భంతో మహిళ..



## 81 యేళ్ల వయసులో పిండం తొలగింపు!

**బ్రాసిలియా, మార్చి 23:** సాధారణంగా గర్భిణులు 9 నెలలపాటు పిండాన్ని మోస్తారు. ఆ తర్వాత బిడ్డకు జన్మనిస్తారు. కానీ బ్రెజిల్‌కు చెందిన ఓ 81 యేళ్ల మహిళ దాదాపు 56 యేళ్లుగా గర్భంతో ఉంది. ఆమె గర్భం దాల్చిన సంగతి ఆమెకే తెలియదు. ఇటీవల ఓ రోజు కడుపునొప్పి రావడంతో డాక్టర్ వద్దకు వెళ్లగా విషయం బయటపడింది. దాంతో డాక్టర్లే షాకయ్యారు. ఈ వార్త ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా వైరల్ అవుతోంది. బ్రెజిల్ మీడియా కథనాల ప్రకారం.. ఆ దేశానికి చెందిన డానియెలా వెరా అనే మహిళ 56 యేళ్ల క్రితం గర్భం దాల్చింది. కానీ ఆమెకు 81 యేళ్ల వయసు వచ్చినా ప్రసవించలేదు. దాదాపు ఐదు దశాబ్దాలుగా ఆమె కడుపులో పిండం అలాగే ఉండిపోయింది. చాలా యేళ్ల క్రితమే మృతి చెందిన పిండం కడుపులో అలాగే గడ్డ కట్టుకుపోయింది. కానీ ఆమెలో ఎలాంటి అనారోగ్య లక్షణాలు కనిపించలేదు. దాంతో ఆమె ఈ విషయాన్ని గుర్తించలేకపోయింది.

ఇటీవల ఆమె పరాగ్వా సరిహద్దు మీదుగా స్వదేశానికి వస్తుండగా కడుపులో నొప్పి మొదలైంది. వెంటనే వైద్యులను సంప్రదించిన ఆమెకు కడుపులో పిండం ఉన్నట్టు తేలింది. స్కానింగ్ ఫిల్మ్‌లో బాధితురాలి కడుపులో పిండం కనిపించడంతో వైద్యులు షాకయ్యారు. వైద్యుల ద్వారా విషయం తెలుసుకుని డానియెలా కూడా షాకయ్యింది. ఆ పిండం మరణించి దాదాపు 56 యేళ్లయిందని వైద్య నిపుణుల పరిశీలనలో తేలింది.

వృద్ధురాలి ఆరోగ్య పరిస్థితిరీత్యా వైద్యులు మార్చి15న ఆపరేషన్ చేసి మృత పిండాన్ని వెలికితీసారు. ఈ తర్వాత మహిళ ఇన్‌ఫెక్షన్ బారినపడి ఇటీవలే మృతి చెందింది. కాగా, ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీ కలిగిన సందర్భాల్లో ఇలా జరుగుతుందని వైద్యులు తెలిపారు. గర్భసంచి బయట పిండం పెరిగితే దాన్ని ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీ అంటారని చెప్పారు. ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీ వల్ల పిండం ఎక్కువ కాలం మనలేక మరణించడంతో ఇలా జరుగుతుందన్నారు.

# హౌతీల స్థావరాలపై అమెరికా దాడులు

**వాషింగ్టన్, మార్చి23:** హౌతీ గ్రూపు మిలిటెంట్లు తమ ఆయుధాలు దాచుకున్న యెమెన్‌లోని వారి భూగర్భ స్థావరాలపై అమెరికా వైమానిక దాడులు జరిపింది. ఈ మేరకు అమెరికా సెంట్రల్ కమాండ్ ఒకప్రకటన విడుదల చేసింది. ఈ దాడుల్లో హౌతీలకు చెందిన నాలుగు ఆన్ మ్యాన్డ్ ఏరియల్ వెహికిల్స్‌లను ధ్వంసం చేసి నట్లు అమెరికా తెలిపింది.దాడుల సమయంలో హౌతీ ఎర్రసముద్రంలోకి నాలుగు యాంటీషిప్ బాలిస్టిక్ మిస్సైళ్లను ప్రయోగించినట్లు సెంట్‌కామ్ వెల్లడించింది. హౌతీల దాడుల్లో నౌకలకు, సిబ్బందికి ఎలాంటి నష్టం జరగలేదని తెలిపింది. ఎర్రసముద్రంలో వాణిజ్య నౌకలపై హౌతీల దాడులను నివారించేందుకే వారి ఆయుధ స్థావరాలపై దాడులు చేసినట్లు ప్రకటిం చింది. కాగా, ఇజ్రాయెల్, హమాస్ యుద్ధంలో పాలస్తీనాకు మద్దతుగా ఎర్రసముద్రంలో వాణిజ్యనౌకలపై హౌతీ మిలిటెంట్లు గత కొంత కాలంగా దాడులు చేస్తున్నారు. దీంతో ఆసియా నుంచి యూరప్ అమెరికా వెళ్లేనౌకలు దక్షిణా ఫ్రికా చుట్టూ తిరిగి వెళ్లాల్సి వస్తుంది. దీంతో నౌకయాన ఖర్చు విపరీతంగా పెరిగిపోయింది.

**ప్రవేశం 2024**
**ఇందిరా గాంధీ రాష్ట్రీయ యురాన్ అకాడమీ**
ఫర్సత్‌గంజ్ ఎయిర్ ఫీల్డ్, అమేథీ జిల్లా (U.P)-229 302
(భారత ప్రభుత్వ పౌర విమానయాన మంత్రిత్వ శాఖ క్రింద స్వతంత్ర ప్రతిపత్తి గల సంస్థ)
ISO 9001-2008 సర్టిఫైడ్
"స్వప్న సాకారానికి రెక్కల ఏర్పాటు"
భారత దేశం యొక్క అత్యుత్తమ విమానయాన శిక్షణా సంస్థలో చేరండి

ఇందిరాగాంధీ రాష్ట్రీయ యురాన్ అకాడమీ (IGRUA) సెప్టెంబరు 2024 ఆపై నుండి నాలుగు బ్యాచ్‌లుగా ప్రారంభ షెడ్యూల్డ్, Ab-ఇనిషియో టు కమర్షియల్ పైలట్ లైసెన్స్ కోర్స్‌కు దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

**అర్హత :**
(i) ఇంగ్లీష్, లెక్కలు & ఫిజిక్స్ 10+2 యొక్క ఉత్తీర్ణత వుండవలెను లేదా మానం మరియు పై సబ్జెక్ట్‌లలో విడివిడిగా జనరల్ కేటగిరీ అభ్యర్థులు కనీసం 50% మరియు SC, ST, EWS మరియు OBC (నాన్-క్రీమీ లేయర్‌కు చెందిన) కేటగిరీ అభ్యర్థులకు 45% మార్కులు పొందవలెను.
(ii) వైవాహిక స్థాయి-ఒంటరి, వివాహం కాని.
(iii)ఎత్తు - కనిష్ఠం 158 సెం.మీ॥

శిక్షణకు ఫీజు రూ.45 లక్షలు ప్లస్ బోర్డింగ్-లాడ్జింగ్ మరియు ఇతర ఖర్చులు అదనం.
సవివర సమాచారానికి మరియు దరఖాస్తు నమూనాలు వగైరాలకు మా వెబ్‌సైట్ https://igrua.gov.in పై "ENTRANCE" దయచేసి దర్శించండి.
ఆన్‌లైన్ దరఖాస్తు దాఖలుకు చివరి తేదీ 09వ మే 2024 (ఆన్‌లైన్ పద్ధతి ద్వారా ఫీజు చెల్లింపు)
ఆన్‌లైన్ పరీక్ష యొక్క తేది 03 జూన్ 2024 (సోమవారం).

**ప్రవేశం 2024**
**ఇందిరా గాంధీ రాష్ట్రీయ యురాన్ అకాడమీ**
ఫర్సత్‌గంజ్ ఎయిర్ ఫీల్డ్, అమేథీ జిల్లా (U.P)-229 302
(భారత ప్రభుత్వ పౌర విమానయాన మంత్రిత్వ శాఖ క్రింద స్వతంత్ర ప్రతిపత్తి గల సంస్థ)
ISO 9001-2008 సర్టిఫైడ్
"స్వప్న సాఫల్యానికి రెక్కల ఏర్పాటు"

IGRUA పైలట్ కాగోరు అభిలాషవున్నవారికి BSC విమానయాన డిగ్రీ, CPL శిక్షణతో.
ప్రోగ్రాం : IGRUA వద్ద CPL ట్రైనీల కొరకు ప్రత్యేకంగా 3 సంవత్సరాల BSc ప్రోగ్రాం.
40 సీట్లు మాత్రమే.
వివరాలకు సంప్రదించండి :
కోర్సు సమన్వయాధికారి (BSc ఏవియేషన్) IGRUA
ఫోన్ : +91(11) 24615370, 24655796
మొబైల్ : 7068500544
ఇ-మెయిల్ : helpdesk-exam@igrua.gov.in

**ప్రవేశం 2024**
**ఇందిరా గాంధీ రాష్ట్రీయ యురాన్ అకాడమీ**
ఫర్సత్‌గంజ్ ఎయిర్ ఫీల్డ్, అమేథీ జిల్లా (U.P)-229 302
(భారత ప్రభుత్వ పౌర విమానయాన మంత్రిత్వ శాఖ క్రింద స్వతంత్ర ప్రతిపత్తి గల సంస్థ)
ISO 9001-2008 సర్టిఫైడ్
"స్వప్న సాఫల్యానికి రెక్కల ఏర్పాటు"
భారత దేశం యొక్క అత్యుత్తమ "ఎయిర్‌క్రాఫ్ట్ మెయిన్టెనన్స్ ఇంజినీరింగ్" శిక్షణా సంస్థలో చేరండి
ఇందిరాగాంధీ రాష్ట్రీయ యురాన్ అకాడమీ (IGRUA) ఆగస్టు 2024 నుండి ప్రారంభ షెడ్యూల్డ్ కోర్స్ "ఎయిర్ క్రాఫ్ట్ మెయిన్టెనన్స్ ఇంజినీరింగ్" కోర్సుకు దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

**అర్హత :**
లెక్కలు మరియు ఫిజిక్స్ 12వ వద్ద ఉత్తీర్ణత కలిగి ఉండవలెను. లేదా సమానం లేదా మెకానికల్ ఎయిరోనాటికల్‌లో డిప్లొమా.
స్టేట్ టెక్నికల్ ఎడ్యుకేషనల్ బోర్డ్‌చే గుర్తింపుగల ఎలక్ట్రికల్ లేదా ఎలక్ట్రానిక్స్‌లో జనరల్ కేటగిరీ అభ్యర్థులకు సబ్జెక్ట్‌లలో విడివిడిగా గరిష్ఠంగా 50% శాతం మార్కులు, మరియు SC, ST, EWS మరియు OBC కేటగిరీ అభ్యర్థులు (నాన్ క్రీమీలేయర్‌కు చెందినవారు) విడివిడిగా సబ్జెక్ట్‌లలో గరిష్ఠంగా 45% మార్కులు.
శిక్షణా ఫీజు : 450000/- (4.5 లక్షలు) ప్లస్ బోర్డింగ్ -లాడ్జింగ్ మరియు ఇతర ఖర్చులు అదనం.
సవివర సమాచారం మరియు దరఖాస్తు వగైరాలకు మా వెబ్ సైట్ https://igrua.gov.in పై "ENTRANCE" దయచేసి దర్శించండి.
ఆన్‌లైన్ దరఖాస్తు దాఖలు యొక్క చివరి తేది: 09వ మే 2024 (ఫీజు చెల్లింపు ఆన్‌లైన్ పద్ధతి ద్వారా).
ఆన్‌లైన్ పరీక్ష యొక్క తేదీ : 03వ జూన్ 2024 (సోమవారం)

CBC 03104/12/0006/2324

# పార్లమెంటు ఎన్నికలపై బిజెపి ఫోకస్

### నేడు పార్టీ కార్యాలయంలో సమావేశం

**హైదరాబాద్, మార్చి 23, ప్రభాతవార్త:** రానున్న లోకసభ ఎన్నికలలో రాష్ట్రంలో అత్యధిక సీట్లు గెలచుకునేందుకు బిజెపి నేతలు దృష్టి సారించారు. అందుకు అనుగుణంగా నేతలు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. పార్లమెంటు ఎన్నికలలో అనుసరించాల్సిన వ్యూహం, ఇతర అంశాలపై బిజెపి నేతలు ఆదివారం సమావేశం అవుతున్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి అధ్యక్షతన సమావేశం జరగనుంది. ఈ సమావేశానికి ఎంపిలు డా.లక్ష్మణ్, బండి సంజయ్, రాష్ట్ర ఇంచార్జులు సునిల్ బన్సాల్, తరుణ్‌చుగ్‌తో పాటు బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణలు పాల్గొనున్నారు. ఈ సమావేశంలో రాబోయే ఎన్నికలలో దృష్టిలో ఉంచుకుని కార్యక్రమాలను రూపొందించడం, కాంగ్రెస్ పార్టీ శాసనసభ ఎన్నికల్లో హామిలిచ్చి ప్రజలను మోసం చేసిన విధానాన్ని హామీలను నెరవేర్చే విధంగా రాష్ట్ర పార్టీ చర్చించి కార్యక్రమాలను రూపొందించనున్నారు.

# ఉల్లి ఎగుమతులపై నిషేధం నిరవధిక పొడిగింపు

**హైదరాబాద్, మార్చి 23, ప్రభాతవార్త:** భారత్ నుండి ఉల్లి ఎగుమతుల నిషేధాన్ని కేంద్ర ప్రభుత్వం నిరవధికంగా పొడిగించింది. గతంలో దేశ వ్యాప్తంగా ఉల్లి లభ్యతను పెంచడానికి, ధరల కట్టడికి ఎగుమతులపై ఈ నెలాఖరు వరకూ నిషేధాన్ని విధించింది. ఈ గడువు మరో వారం రోజుల్లో ముగియనున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం శనివారం అధికారిక నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఈ నెల 31వ తేదీ తర్వాత కూడా ఉల్లి ఎగుమతులపై నిషేధం కొనసాగుతుందని ఈ నోటిఫికేషన్‌లో పేర్కొంది. విదేశీ వాణిజ్య విధానాన్ని రూపొందించి వాటిని అమలు పరిచే డైరక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ తదుపరి ఉత్తర్వులు వచ్చేంత వరకూ ఇది అమల్లో ఉంటుందని స్పష్టం చేసింది. కాగా ఉల్లి పంట దిగుబడి తక్కువగా ఉండటం వల్ల కొరత ఏర్పడి దాని ధర అమాంతం పెరగడంతో 2023 డిసెంబరు నెలలో ఉల్లి ఎగుమతులపై కేంద్రం నిషేధం విధించింది. ప్రస్తుతం దేశంలో ధరలు అందుబాటులో ఉన్నాయి. ఉల్లి నిల్వలు అధికంగా ఉన్నప్పటితో పోలిస్తే ధరలు సగానికి పైగా తగ్గాయి. దీంతో వ్యాపారులు ఉల్లి ఎగుమతులపై నిషేధాన్ని ఎత్తివేస్తుందని అంచనా వేయగా, తాజాగా దాన్ని నిరవధికంగా పొడిగిస్తూ నిర్ణయించడం విశేషం.

# విద్యుత్ శాఖలో కారుణ్య నియామకాలపై నిషేధం ఎత్తివేత

### కీలక నిర్ణయం తీసుకున్న రాష్ట్ర సర్కార్

**హైదరాబాద్, మార్చి 23, ప్రభాతవార్త:** తెలంగాణ విద్యుత్ సంస్థల్లో కారుణ్య నియామకాలపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేస్తూ రాష్ట్ర సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. విధి నిర్వహణలో ఉంటూ చనిపోయిన వారి పిల్లలకు కారుణ్య నిమాకాలు ఇచ్చే అవకాశాన్ని పునరుద్ధరించింది. ఈ మేరకు దీనికి సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వం శనివారం ఆదేశాలు జారీ చేసింది. విద్యుత్ శాఖలో కారుణ్య నియామకాలకు బ్రేక్ వేస్తూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. ఇందుకు అనుగుణంగా గత ప్రభుత్వం 2020 మార్చి 4వ తేదీన జరిగిన 42వ బోర్డు సమావేశంలో నిర్ణయం తీసుకుంది. అందుకు అనుగుణంగా 2020 ఏప్రిల్ నెల 29వ తేదీన కారుణ్య నియామకాల విధానాన్ని నిలుపుదల చేసినట్లు జీవోను విడుదల చేసింది. అయితే దీన్ని తీవ్రంగా వ్యతిరేకించిన ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ శాఖలో కారుణ్య నియామకాలకు వెసులుబాటు కల్పిస్తూ తాజాగా ఈ ఉత్తర్వులను ఇచ్చింది. అంతేకాకుండా కారుణ్య నియామకాల కోసం వచ్చిన దరఖాస్తులను గత ప్రభుత్వం హయంలో వాటిని తిరస్కరించింది. ఇప్పుడు ఆ దరఖాస్తులను కూడా పరిణలోకి తీసుకోవాలని, అందుకు అనుగుణంగా ఏకీకృత పాలసీని రూపొందించాలని విద్యుత్ శాఖ పరిధిలోని అన్ని కార్పొరేట్ కార్యాలయాలకు సూచించింది. గతంలో కారుణ్య నియామకాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి మళ్లీ అప్లై చేసుకునేందుకు వీలుగా ప్రొఫార్మాను వారికి అందుబాటులోకి తేవాలని పేర్కొంది.

# పదేళ్ల మోడీ పాలనలో దేశం ఎంతో అభివృద్ధి



వివేకానంద్‌నగర్‌లో బిజెపి కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న మల్కాజ్‌గిరి బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్

### మల్కాజ్‌గిరి బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్

**హైదరాబాద్ (యూసుఫ్‌గూడ), మార్చి 23, ప్రభాతవార్త:** దేశ ప్రధాని నరేంద్రమోడీ చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడికి చేరేలా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని మల్కాజ్‌గిరి బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. శనివారం అల్లాపూర్ డివిజన్ పరిధిలోని వివేకానంద్ కాలనీలో ఒబిసి మోర్చా కార్యదర్శి పులిగోళ్ల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో దేశం ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు. గతంలో ఎక్కడ చూసినా అల్లర్లు ఉండేవని మోడీ ప్రభుత్వం 10 సంవత్సరాలపాటు శాంతియుతంగా ఉందన్నారు. భారత దేశం ఆర్థికంగా ప్రపంచ దేశాలతో పోల్చుకుంటూ ఎంతో మెరుగుగా ముందుకు వెళ్తుందన్నారు. విదేశాల్లో వైద్యు లను, ఇంజినీర్లను అందించిన ఘనత భారత దేశానికే దక్కుతుందని పేర్కొన్నారు. కరోనా సమయంలో వ్యాక్సిన్‌ను తయారు చేసి ప్రపంచ దేశాలకు సరఫరా చేయటం జరిగిందని గుర్తు చేశారు. ప్రతి బీజేపీ కార్యకర్త రాబోయే రోజుల్లో తనవంతు కష్టపడి గెలుపునకు కృషి చేయాలన్నారు. సమావేశానికి ముందు కాలనీలోని శ్రీ భూనీల సమేత వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. డివిజన్ పరిధిలోని లక్ష్మీనగర్‌లో నార్లపురం శ్రీనివాస్‌తోపాటు పెద్దఎత్తున యువత ఈటల రాజేందర్ సమక్షంలో బీజేపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు బొడిగె శోభ, కార్పొరేటర్ కొడిచర్ల మహేందర్, రాష్ట్ర కార్యవర్గసభ్యులు వడ్డెపల్లి రాజేశ్వర్‌రావు, కంటెస్టెడ్ కార్పొరేటర్ పులిగోళ్ల లక్ష్మీయాదవ్, డివిజన్ బీజేపీ అధ్యక్షులు విజయ్‌కుమార్, బొంతు హరికృష్ణ, రామకృష్ణ(టిల్లు), సుదర్శన్ ముదిరాజు, చల్లయ్య, సాయి,భూషన్‌రావు, సైదయ్య, కృష్ణమరాజు, వెంకట్‌రెడ్డి, కృష్ణశర్మ, శివ యాదవ్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో బక్కచిక్కుతున్న బాల్యం

### 17.74 శాతం పిల్లల్లో పౌష్టికాహార లోపం

### దృష్టి సారించని మహిళా, శిశు సంక్షేమ అధికారులు

**హైదరాబాద్, మార్చి 23, ప్రభాతవార్త:** తెలంగాణలో పౌష్టికాహార లోపంతో పిల్లలు బక్కచిక్కిపోతున్నారు. చిన్నారులకు బలవర్ధకమైన ఆహారం అందక వారంతా బలహీనంగా తయారవుతున్నారు. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర వ్యాప్తంగా 17.74 శాతం మంది పిల్లల్లో పౌష్టికాహార లోపం ఉన్నట్లు తేలింది. అంగన్వాడీ కేంద్రాల్లో నమోదైన 5 ఏళ్ల లోపు చిన్నారుల అభివృద్ధి సూచీలను పరిశీలిస్తే దిగ్భ్రాంతికరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవల 18.93 లక్షల మంది చిన్నారుల బరువు, ఎత్తు వివరాలను నమోదు చేసినప్పుడు దాదాపు 17.74 శాతం మంది తక్కువ బరువుతో బలహీనంగా, సన్నగా ఉన్నట్లు వెల్లడైంది. వీరిలో 3.89 శాతం మంది అంటే సుమారు 74 వేల మంది అత్యంత బలహీనంగా ఉన్నారని, వెంటనే వీరికి అదనపు పోషకాహారం అవసరమని తేలింది. వీరిలోనూ మూడేళ్ల లోపు చిన్నారులు ఎక్కువ ఉన్నట్లు గుర్తించారు. రాష్ట్రంలోని ములుగు, కొత్త గూడెం, మెదక్, వికారాబాద్, నారాయణ్‌పేట్, ఆసిఫాబాద్, మహబూబాబాద్ జిల్లాలోని చిన్నారుల్లో ఎక్కువగా పౌష్టికాహార సమస్య ఉన్నట్లు వెలుగుచూసింది. కాగా పిల్లలు, బాలింతలు, గర్భిణీ స్త్రీలలో పోషికాహార లోపాన్ని నివారించేందుకు కృషి చేయాల్సిన మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారులు అవేమీ తమకు పట్టనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ శాఖ ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహార లోపాన్ని నివారించేందుకు అవసరమైన బలవర్ధ ఆహారం ఇచ్చేందుకు కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు చెబుతున్నా దీన్ని అధికమించలేకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటో సంబంధిత అధికారులకే తెలియాలి.

# నాలుగోరోజు ఎస్‌ఎస్‌సి పరీక్షల్లో ఆరుగురు సస్పెన్షన్

**హైదరాబాద్, మార్చి 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జరుగుతున్న 10వ తరగతి పరీక్షల్లో భాగంగా నాలుగో రోజు ఇద్దరు చీఫ్ సూపరింటెండెంట్స్‌ను పరీక్షల విధుల నుంచి తొలగించారు. మరో ముగ్గురు ఇన్విజిలేటర్లను కూడా పరీక్షల విధుల నుంచి తప్పించినట్టు ప్రభుత్వ పరీక్షల డైరక్టర్ ఏ కృష్ణారావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నాలుగో రోజు జరిగిన గణితం పరీక్షల్లో మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఎస్‌సీ పరీక్షలు 2676 కేంద్రాల్లో కొనసాగుతున్నాయి. నాలుగో రోజైన శనివారం పరీక్షలకు 99.67 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. పరీక్షలకు 4,95,293 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 4,93,652 మంది హాజరయ్యారు. మరో 1641 మంది పరీక్షలకు హాజరు కాలేదు. ప్రైవేటు విద్యార్థులు 6069 నమోదు కాగా వారిలో 5301 మంది పరీక్షలకు హాజరు కాగా.. 768 మంది గైర్హాజరయ్యారు. రంగారెడ్డి జిల్లాలో ఒక సీఎస్, ఇద్దరు డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్స్‌ను, ఒక కస్టోడి యన్‌ను విధుల నుంచి తొలగించారు. అలాగే హైదరాబాద్ జిల్లాలో ఒక సీఎస్‌ని, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్‌ను పరీక్షల విధుల నుంచి తొలగించారు.



మద్యం సీసాలను అక్రమంగా తరలిస్తూ పట్టుబడిన వ్యాపారి

# హోలీ రోజున అక్రమ మద్యం అమ్మకాలకు పథకం

### టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన వ్యాపారి

**హైదరాబాద్, మార్చి 23, ప్రభాతవార్త:** హోలీ పండగ రోజున మద్యం బాటిళ్లను అధిక ధరలకు విక్రయించేందుకు పెద్దఎత్తున ముందుగానే భారీగా మద్యం బాటిళ్లను కొను గోలుచేసిన ఓ వ్యాపారి కారులో వాటిని ఇంటికి తరలిస్తూ టాస్క్‌ఫోర్స్ పోలీసులకు దొరికిపోయాడు. సదరు వ్యాపారి వద్ద నుంచి రెండున్నర లక్షల రూపాయల విలువైన మద్యం సీసాలను జప్తు చేశారు. వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి రశ్మీ పెరుమాళ్ శనివారం మీడియాకు వెల్లడించారు. బషీర్‌బాగ్‌లోని ఫూల్‌బాగ్‌కు చెందిన కిరణ్‌కుమార్ (35) పళ్ల వ్యాపారి. సోమవారం హోలీ పండగ రోజున మద్యం దుకాణాలను మూసివేస్తారు. ఈ నేపథ్యంలో కిరణ్‌కుమార్ లక్‌డికాపూల్‌లోని మమూరీ వైన్స్ అనే మద్యం దుకాణం నుంచి 432 బీర్ బాటిళ్లు (పలు రకాల బ్రాండ్లు), 179 మద్యం బాటిళ్లను (క్వార్టర్ బాటిళ్లు) శనివారం కొన్నాడు. అనంతరం వీటిని కారులో వుంచి తన ఇంటికి తరలించసాగాడు. ఈ క్రమంలో ఇక్బాల్‌మినార్ చౌరస్తా వద్ద వాహనాలను తనిఖీ చేస్తున్న సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులకు ఇతడి వాహనం కంటబడింది. పోలీసులను చూడగానే కిరణ్‌కుమార్ కారును వేగంగా తీసుకువెళ్లేందుకు యత్నించగా పోలీసులు వెంటాడి పట్టుకున్నారు. అనంతరం ఆ వాహనాన్ని తనిఖీ చేయగా అక్రమం గా తరలిస్తున్న మద్యం బాటిళ్లు కనిపించాయి. అయితే వీటిని తాను సక్రమంగానే కొన్నానని, హోలీ రోజున అధిక ధరలకు అమ్మాలని అనుకున్నానని తెలిపాడు. నిందితుడిని అరెస్టుచేసి మద్యం బాటిళ్లను జప్తు చేసిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు తదుపరి విచారణ నిమిత్తం సైఫాబాద్ పోలీసులకు అప్పగించారు.

# ఏప్రిల్ 1 నుండి యాసంగి ధాన్యం కొనుగోళ్లు

### రైతుల నుండి 75.2 లక్షల టన్నుల సేకరణ లక్ష్యం

**హైదరాబాద్, మార్చి 23, ప్రభాతవార్త:** ప్రస్తుత యాసంగి మార్కెటింగ్ సీజనుకు సంబంధించి ఏప్రిల్ 1వ తేదీ నుండి తెలంగాణలో రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోళ్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ యాసంగి సీజనులో 75.2 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించాలని అధికారులను ఆదేశించింది. రాష్ట్ర వ్యాప్తంగా యాసంగి పంట సీజనులో 66.06 లక్షల ఎకరాల్లో వరి సాగైంది. తద్వారా 1 కోటి 20 లక్షల 91 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అవుతుందని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. ఇందులో మిల్లర్లు, ప్రైవేటు వ్యాపారులు కొనుగోలు చేయగా పోను మరి కొంత తమ అవసరాల కోసం రైతులు ఉంచుకోగా, మిగిలిన సగం ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తాయని అధికారులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే 75.2 లక్షల టన్నులను కొనుగోలు చేసేందుకు లక్ష్యాలను నిర్ధారించుకున్నారు. కాగా గత యాసంగి మార్కెటింగ్ సీజనులో రాష్ట్రం మొత్తం మీద ప్రభుత్వం 68.84 లక్షల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసింది.

# కల్లు సొసైటీలపై పోలీసుల దౌర్జన్యాలను ఆపాలి

### రాష్ట్ర గౌడ సంఘం అధ్యక్షుడు పల్లె లక్ష్మణ్‌రావుగౌడ్

**హైదరాబాద్, మార్చి 23, ప్రభాతవార్త:** హైదరాబాద్ నగర పరిధిలోని కల్లుసొసైటీలపై పోలీసుల దౌర్జన్యాలను తక్షణమే ఆపాలని తెలంగాణ గౌడసంఘం ప్రభుత్వాన్ని కోరింది. ఈమేరకు శనివారం బేగంపేట్‌లోని పర్యాటక భవన్‌లో సంఘం రాష్ట్ర అధ్యక్షులు పల్లె లక్ష్మణ్‌రావుగౌడ్ అధ్యక్షతన అత్యవసర సమావేశం నిర్వహించింది. దీనికి రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి అధ్యక్ష కార్యదర్శులు హాజరయ్యారు. ఈసందర్భంగా లక్ష్మణ్‌రావుగౌడ్ మాట్లాడుతూ గౌడకులస్తుల కులవృత్తి అయిన కల్లుగీతవృత్తిపై లిక్కర్‌మాఫియాతో కుమ్మకైన కొందరు అధికారులు తీవ్రంగా వేధింపులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉద్యోగాలు రాక ఇతర అవకాశాలు లేక కులవృత్తిపై ఆధారపడ్డ గౌడ సామాజికవర్గం పట్ల కక్ష సాధింపు చర్యలు ఏమిటని ప్రశ్నించారు.



సమావేశంలో మాట్లాడుతున్న చెన్నయ్య, బూర్గుల వెంకటేశ్వర్లు తదితరులు

# కాంగ్రెస్ పార్టీతోనే దళిత, బహుజనులకు న్యాయం

### మంద కృష్ణ బిజెపికి మద్దతిచ్చి కాంగ్రెస్‌ను సీట్లు అడగటం తగదు

### మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య

**హైదరాబాద్, మార్చి 23, ప్రభాతవార్త:** కాంగ్రెస్‌పార్టీతోనే దళితబహుజనులకు న్యాయం జరుగుతందని మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య అన్నారు. ఈమేరకు శనివారం బంజారాహిల్స్‌లోని సంఘం జాతీయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని పెద్దపల్లి, నాగర్ కర్నూల్ ఎంపి స్థానాలను మాలలకు కేటాయించినందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. మాలలు మొదటినుంచి కాంగ్రెస్‌పార్టీ వెన్నంటే ఉన్నారని ఈనేపథ్యంలో దళిత గిరిజన బలహీనవర్గాలకు వారికి కార్పొరేషన్లు ఏర్పాటు చేసి అబివృద్ధి చేయాలని ఆపార్టీ భావిస్తుందన్నారు. ఈపార్లమెంట్ ఎన్నికల్లో మూడు ఎస్సీ రిజర్వ్‌డు స్థానాలు ఉంటే బిఆర్ఎస్, బిజెపిలు మాలలకు ఒక్కసీటు కేటాయించలేదని కేవలం కాంగ్రెస్ పార్టీ ఇద్దరికి అవకాశం ఇచ్చిందన్నారు. ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ బిజెపికి మద్దతిస్తూ కాంగ్రెస్ పార్టీని సీట్లు అడగటం హాస్యాస్పదం అన్నారు. అలాగే వెంకటస్వామి, మల్లు రవి కుటుంబాల మీద విమర్శలు చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. ఈసమావేశంలో మాల ప్రజా సంఘాల జేఏసీ వర్కింగ్ చైర్మన్లు బూరుగుల వెంకటేశ్వర్లు, గోపూజ రమేష్, మాలమహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు తాలూక రాజేష్, గ్రేటర్ అధ్యక్షులు బండ్ల శ్రీనివాస్, గోకుల కళ్యాణ్, ఆదర్శ మౌర్య, గడవల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన టెట్ ఫీజును తగ్గించాలి

### రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేస్తున్న నిరుద్యోగులు

### మే 20 నుంచి జూన్ 3 వరకు ఆన్‌లైన్‌లో పరీక్షలు

### సిఎం రేవంత్‌కు లేఖ రాసిన మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్

**హైదరాబాద్, మార్చి 23, ప్రభాతవార్త:** ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్)-2024కి సంబంధించిన సమగ్ర నోటిఫికేషన్‌ను విద్యాశాఖ శుక్రవారం రాత్రి విడుదల చేసిన సంగతి తెలిసిందే. పరీక్ష ఫీజును గతం కంటే భారీగా పెంచింది. గతంలో ఒక్కో పేపర్‌కి రూ.200 ఉండగా.. రెండు పేర్లు రాస్తే రూ.400 ఫీజు ఉండేది. అదే 2023లో జరిగిన టెట్‌కి ఎన్ని పేపర్లు రాసినా రూ.300 ఫీజు మాత్రమే ఉండేది. కాగా ఇప్పుడు ఏకంగా ఈ ఫీజును ఒక్క పేపర్‌కు రూ.1000కి పెంచారు. రెండు పేపర్లు రాస్తే రూ.2వేలు చెల్లించాలని నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. దీంతో రాష్ట్రంలోని నిరుద్యోగులు రోడ్డెక్కి ఆందోళనకు దిగారు. పెంచిన ఫీజులను తగ్గించాలని డిమాండ్ చేస్తున్నారు. పరీక్షను ఆన్‌లైన్‌లో నిర్వహిస్తున్నందున ఎక్కువ ఖర్చు అవుతుందన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఫీజును పెంచినట్టు తెలుస్తోంది. టెట్ పరీక్షకి సంబంధించిన సమగ్ర నోటిఫికేషన్‌ను జారీ చేశారు. ఇన్ సర్వీసర్ ఉపాధ్యాయులు కూడా టెట్ పరీక్ష రాసుకోవడానికి అర్హులని నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. పరీక్షను మే 20 నుంచి జూన్ 3వ తేది వరకూ కంప్యూటర్ బేస్డ్ పద్ధతిలో నిర్వహించనున్నారు. దరఖాస్తులను ఈ నెల 27 నుంచి నుంచి ఏప్రిల్ 10 వరకు ఆన్‌లైన్‌లో ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించారు. టెట్ దరఖాస్తు ఫీజును తగ్గించాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శనివారం లేఖ రాశారు. గతంలో ఒక్కో పేపర్‌కి రూ.200 ఉండగా.. రెండు పేర్లు రాస్తే రూ.300 ఫీజు ఉండేదని లేఖలో పేర్కొన్నారు. ఇప్పుడు ఈ ఫీజును ఒక్క పేపర్‌కు రూ.1000కి పెంచారని.. రెండు పేపర్లు రాస్తే రూ.2వేలు చెల్లించాలని నోటిఫికేషన్‌లో పేర్కొన్నారని దీంతో టెట్ కోసం దరఖాస్తు చేసుకునే 7లక్షల మంది నిరుద్యోగులకు ఆర్థిక భారం కానుందన్నారు.

# ప్రపంచ రంగస్థల దినోత్సవాల్లో రసరంజని నాటకోత్సవాలు

**డా. కె.వి.రమణాచారి**

**హైదరాబాద్ (నాంపల్లి), మార్చి 23, ప్రభాతవార్త :** ప్రపంచ రంగస్థల దినోత్సవం, రసరంజని 31వ వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకొని మూడురోజులపాటు ప్రతీ రోజూ రాత్రి 6.30గంటల నుండి రవీంద్రభారతి ప్రధాన మందిరంలో రసరంజని నాటకోత్స వాలను వైభవంగా నిర్వహించనున్నట్లు ఐఎఎస్ విశ్రాంత అధికారి, రసరంజని అధ్యక్షులు డా. కె.వి.రమణాచారి రెడ్‌హిల్స్‌లోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగిస్తూ తెలిపారు. రసరంజని నాటక సంస్థ తెలుగు నాటకరంగాన్ని పదిలపరిచి ప్రోత్సహిస్తూ రాబోయేతరాలకు అందించాలన్న లక్ష్యంతో రంగస్థల ప్రముఖులు గరిమెళ్ళ రామమూర్తి, ఆచార్య మొదలి నాగభూషణశర్మ, జె.వి.సోమయాజులు, చాట్ల శ్రీరాములు, దుగ్గిరాల సోమేశ్వరావు తదితర మహోన్నతులచే 1993 మార్చి 8న ప్రారంభించి గత మూడు దశాబ్దాలుగా నాటకరంగ అభ్యున్నతికి కృషిచేస్తోందన్నారు. ఈ సందర్భంగా రమణాచారి సంస్థ కార్యదర్శి ముట్నూరి కామేశ్వరరావు, కె.నటరాజ్, మోహన్ సేనాపతి, అరుణకుమార్, వి.రాధాకృష్ణ తదితరులతో కలిసి ఈ నెల 25నుండి 27వరకు జరిగే రసరంజని నాటకోత్సవాల బ్రోచర్-ఆహ్వానపత్రికను ఆవిష్కరించి వివరాలను తెలిపారు. 25 సోమవారం తెలంగాణ రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్యఅతిథిగా పాల్గొని నాటకోత్సవాలను లాంఛనంగా ప్రారంభిస్తారని, అనంతరం అభ్యుదయ నటసమాఖ్య హైదరాబాద్ సమర్పణలో అపరాధ పరిశోధక నాటకం నివురు; 26 మంగళవారం రసరంజని హైదరాబాద్ వారిచే పాండవోద్యోగమ్ శ్రీకృష్ణరాయబారం పద్యనాటకం-డిపిటల్ ప్లే; 27 బుధవారం రసరంజని హైదరాబాద్ వారిచే నచికేత నాటకం ప్రదర్శింపబడతాయని పేర్కొన్నారు. ప్రతియేడూ సంస్థ వార్షికోత్సవంలో 25వేల నగదు బహుమతితో అందించే యువరంగస్థల పురస్కారం వచ్చే సంవత్సరం నుంచి అభ్యర్థి వయస్సును 40ఏళ్లకుపెంచి ఎంపికచేస్తామని, 2024, 2025 సంవత్సరాలకు యువపురస్కారం అందిస్తామని డా. కె.వి.రమణాచారి విన్నవించారు.



నాటకోత్సవ బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న రమణాచారి, కామేశ్వరరావు, నటరాజ్, మోహన్‌సేనాపతి తదితరులు

# 'రేవంత్‌రెడ్డి..! నీ స్థాయిని నీవే తగ్గించుకుంటున్నావ్'

### మావైపు చూడండి సిఎం సారూ : విహెచ్ ఆవేదన

**హైదరాబాద్, మార్చి 23,ప్రభాతవార్త:** 'రేవంత్ రెడ్డి..! బిఆర్ఎస్ నేతల ఇళ్లకు వెళ్లి నీ స్థాయిని నీవే తగ్గించుకుంటున్నావ్, బిఆర్ఎస్ నాయకుల ఆగడాలు చూసి కాంగ్రెస్‌ను తెలంగాణ ప్రజలు గెలిపించుకంటే ఇప్పుడు అలాంటి దోపిడీ దారులను భూకబ్జా దారులను ఎలా పార్టీలోకి తీసుకుంటావని పిసిసి మాజీ అధ్యక్షుడు, మాజీ రాజ్యసభ సభ్యుడు వి.హనుమంతరావు మండిపడ్డారు. శనివారం గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ బిఆర్ఎస్ నేతలను, కార్యకర్తలను కాంగ్రెస్‌పార్టీలోకి తీసుకొని పదేళ్ల బిఆర్ఎస్ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసిన కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు అన్యాయం, అవమానం చేయడం తగదని తీవ్రఅసహనం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి ఇలాంటి నాయకుల ఇంటికి వెళ్లి మరీ ఆహ్వానించడం ఆయన స్థాయికి కూడా తగదని అభిప్రాయపడ్డారు. బిఆర్ఎస్ హాయంలో అక్రమంగా డబ్బులు సంపాదించి ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలో ఉందని చెప్పి గాంధీభవన్‌వైపు వస్తున్నారని ప్రజల్లో బలంలేని ఈ నేతలు ఏదీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తే అటువైపు పోతారని ఇలాంటి వాళ్లను ప్రోత్సహించి అసలైనా కాంగ్రెసు గాంధేయ వాదులను తిరస్కరించకండని ఆయన విజ్ఞప్తి చేశారు. గతంలో ఇదే నాయకులు కాంగ్రెస్ కేడర్‌పై దాడులు చేశారని, పోలీసు కేసులు పెట్టారని ఇప్పటికి తప్పుడు కేసులకు కోర్టుల చుట్టుతిరగాల్సి వస్తుందని ఆయన తెలిపారు. మా కాంగ్రెస్‌వాళ్లపైన వున్న కేసులు తీసేయండి ఎన్నిరోజులు కోర్టుల చుట్టూ తిరుగాలి అని ఆయన ప్రశ్నించారు. జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే ఆవేదన కలుగుతున్నది. బిఆర్ఎస్ పీడ పోయిందన్న సిఎం ఇప్పుడు వాళ్ల కాంగ్రెస్‌లోకి చేరుతుంటే ఏం మాట్లాడతలేదు మేం కలిసి చెప్పుదామంటే టైమ్ ఇస్తలేరు అని వి.హనుమంతరావు కీలక వ్యాఖ్య చేశారు. 'మేము గత పదేళ్లలో ఏం ఎక్కడికి వెళ్లి మా కాంగ్రెసోళ్లపై బిఆర్ఎస్ ప్రభుత్వంలో వాళ్లు కేసులు పెట్టారు. అలాంటి వాళ్లను పార్టీలో చేర్చుకోవడం తగదని ముఖ్యమంత్రికి విన్నవించాలని చూసాను. జర మా వైపు చూడండి, రేవంత్‌రెడ్డి పెద్ద లీడర్ అయిండు.. నాలుగేళ్లలో ముఖ్యమంత్రి అయింది ఒక్కడివే అని చరిత్ర గుర్తుచేశారు. ఇరవై యేళ్లున్నా ముఖ్యమంత్రి కాలేదు. పార్టీని బలోపేతం చేసి అసెంబ్లీ ఎన్నికలలో గెలిపించావు' అని రేవంత్‌పై ప్రశంసల జల్లు కూడా కురిపించారు. బిఆర్ఎస్ నాయకుల రాకతో కార్యకర్తలు బాధపడుతు న్నారని, అది ముఖ్యమంత్రి గమనించాలని హనుమంతరావు విన్నవించుకున్నారు. భువనగిరి సీటు రాజగోపాల్‌రెడ్డి సతీమణికి కావాలని కోరుకుంటున్నారు కానీ బిసి బిడ్డకు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారని అలా ఉండాలని కోరా రు.'బయట పైసలు సంపదించినోళ్లు మన దాంట్లోకి వస్తున్నారు.. ఎందుకో అర్థం చేసుకో వా లని కోరారు. ఒక్కసైడ్ మాత్రమే వినకు రెండో సైడ్ కూడా విను సిఎం' అని ఆయన హితవు చెప్పారు. అందరికి న్యాయం జరగాలని చెప్పారు. నేను మీకు వ్యతిరేకం కాదు ఎవరికి అన్యాయం జరగొద్దనేది నా ఆవేదన అని విహెచ్ అన్నారు.




శనివారం గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతున్న విహెచ్

# రాష్ట్రంలో భూ సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలి

## హామీలన్నింటిని అమలు చేయాలి: ప్రొఫెసర్ హరగోపాల్



ప్రసంగిస్తున్న ప్రొఫెసర్ హరగోపాల్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), మార్చి 23, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో భూ సమస్యలు ఎంతో సంక్లిష్టంగా తయ్యారయాయని, రెవెన్యూ పరమైన సమస్యలతో రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని ప్రొఫెసర్ హరగోపాల్ ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రైతాంగం ఎదుర్కొంటున్న భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. శనివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో తెలంగాణ రైతాంగ సమితి రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జక్కుల వెంకటయ్య, జి.గోపాల్ ఆధ్వర్యంలో సాగు భూముల రైతులకు పట్టాలివ్వాలలి, రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ఎంఎస్.స్వామినాథన్ సిఫార్సులను అమలు చేసి డబ్ల్యుటిఓ నుంచి భారత్ బయటకు రావాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర సదస్సు జరిగింది. ఈ సదస్సులో పాల్గొన్న ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతులను, వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసి, రైతుల సమస్యలు పరిష్కరించకుండా మరింత సంక్షోభంలోకి నెట్టిందని, దున్నేవారికి భూమి దక్కాలంటే రైతులు ఉద్యమంచి సాధించుకోవాలని పిలుపునిచ్చారు. నూతనంగా ఏర్పడ్డ ప్రభుత్వం వేసే రైతు కమిషన్ ముందు లేవనెత్తాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో లక్షలాది సాధాబైనామాల దరఖాస్తులను పరిష్కరించాలని, కౌలురైతులను గుర్తించి రైతుభరోసా, రైతుభీమా, పంట రుణాలు అందించాలని, గత వర్షాకాలంలో నష్టపోయిన మెట్ట పంటలకు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కనీస మద్దతు ధరలకు చట్టం చేసి అమలు చేయాలని, అకాలవర్షానికి నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని, ఎన్నికల మేనిఫెస్టోలో రైతులకు ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేయాలని అన్నారు. సదస్సులో ప్రొఫెసర్ అల్దాఫ్ జానయ్య, సీనియర్ పాత్రికేయులు పాశం యాదగిరి, రైతుస్వరాజ్యవేదిక నాయకుడు కన్నెగంటటి రవి, ఇంద్రన్న, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కొడుకును చూసి భావోద్వేగానికి గురైన ఎమ్మెల్సీ కవిత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 23:** ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో ఈడీ కస్టడీలో ఉన్న బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను ఆమె కుమారుడు ఆర్యన్,ఇతర కుటుంబ సభ్యులు పరామర్శించారు. కస్టడీలో ఉన్న కవితను ప్రతిరోజు గంటపాటు కలిసేందుకు కుటుంబ సభ్యులకు కోర్టు అనుమతించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో శుక్రవారం రాత్రి కవితను కుటుంబ సభ్యులు కలిశారు. కొడుకు ఆర్యన్‌ని చూడగానే కవిత తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. ఆర్యన్ కూడా తన తల్లిని చూసి కన్నీళ్లు పెట్టుకున్నాడని సమాచారం. కవిత తన లాయర్ మోహిత్‌రావుతో కూడా సమావేశమయ్యారు. తీర్పు తమకు అనుకూలంగా వస్తుందని భావించి కోర్టుపై విశ్వాసం ఉంచుకోవాలని కవితకు లాయర్ చెప్పినట్లు సమాచారం.

## అనుమానస్పద స్థితిలో వివాహిత హత్య

**దుగ్గొండి, మార్చి 23, ప్రభాతవార్త:** అనుమానస్పద స్థితిలో వివాహిత మహిళ హత్యగివించబడిన సంఘటన దుగ్గొండి మండలంలోని మైసంపల్లిలో శనివారం సాయంత్రం జరిగింది. గ్రామస్తులు పోలీసుల కథనం ప్రకారం ములుగు జిల్లా మల్లంపల్లి మండలంలోని జంగాలపల్లి ఆకునూరి రమ-రవి దంపతుల కుమార్తె సుప్రియ(28) దుగ్గొండి మండలంలోని మైసంపల్లి గ్రామంలోని ఎంగల సారయ్య సుభద్ర కుమారుడు కిరణ్‌తో 2016లో వివాహం జరిగింది. సుప్రియకు ఒక కుమార్తె, కుమారుడు ఉన్నారు. సుప్రియ భర్త కిరణ్ సెల్‌సెంటర్‌లో ప్రైవేటు ఉద్యోగం చేస్తాడు. శనివారం భర్త ఉద్యోగానికి వెళ్లాడు. పిల్లలు ఇద్దరు నల్లబెల్లి ప్రైవేటు పాఠశాలకు వెళ్లారు. సుప్రియ ఇంటిలో ఒకరే ఉన్నారు. బడికి పోయిన పిల్లలు సాయంత్రం ఇంటికి వచ్చి చూడగా సుప్రియ ఇంట్లో చనిపోయి ఉంది. ఎంత పిలిచిన పలకక పోవడంతో పిల్లలు కేకలు వేయగా గ్రామస్తులు వచ్చి చూడగా సుప్రియ విగత జీవిగా మంచంపై పడిఉంది. దీంతో గ్రామస్తులు పోలీసులకు సమచారం ఇచ్చారు. సుప్రియ మొకంపై శరీరంపై కాట్లు ఉన్నాయి. గుర్తు తెలియని వ్యక్తి సుప్రియను కొట్టి చంపినట్లు తెలుస్తోంది. సుప్రియ శరీరంపై ఉన్న బంగారు ఆబరణాలు మంగళసూత్రం, చెవికమ్మలు పట్టుకెళ్లారు. ఇంట్లో బీరువాను పగలకొట్టినట్లు దీంతో చోరికి వచ్చిన వ్యక్తితో సుప్రియ గొడవ పడటంతోనే సుప్రియను కొట్టి దిండుతో మెడపై ఉంచి చంపినట్లు తెలుస్తోంది. సంఘటన స్థలానికి ఏసీపీ కిరణ్‌కుమార్, సిఐ రాజగోపాల్, ఎస్ఐ పరమేష్‌లు చేరుకొని డాగ్ స్కాడ్‌తో విచారణ చేపట్టారు.

# నేనెప్పటికీ ఢిల్లీ ప్రజల మనిషినే : కేజ్రీవాల్

## లేఖను విడుదల చేసిన సతీమణి సునీత

## ఢిల్లీ పోలీస్ అధికారిపై కేజ్రీవాల్ ఫిర్యాదు

## గులాబ్‌సింగ్ ఇంట్లో ఇడి తనిఖీలు

**న్యూఢిల్లీ, మార్చి 23:** తన అరెస్టుకు సంబంధించి ముఖ్యమంత్రి కేజ్రీవాల్ లేఖను విడుదలచేసారు. ఆయన రాసిన లేఖను కేజ్రీవాల్ సతీమణి సునీత కేజ్రీవాల్ చదువుతూ విడియోవ ఇడుదలచేసారు. బిజెపి నాయకులను సోదరసోదరీమణులంటూ సంభోధించి తన అరెస్టుపరంగా వారిపై ఎలాంటి ద్వేషం చూపించవద్దనికోరారు. ఈ అరెస్టు ఆశ్చర్యం ఏమీలేదని సమాజం కోసం మీ పని కొనసాగించండి. బిజెపిని ద్వేషించకండి వారు మన సోదరసోదరీమణులు అని పేర్కొన్న కేజ్రీవాల్ దేశాన్ని బలహీనపరిచే ఎన్నో శక్తులున్నాయని, జాగ్రత్తగా ఉండాలని అలాంటిశక్తుల్ని గుర్తించి ఓడించాలని పిలుపునిచ్చారు.

మీకు సోదరుడుగాను, కుమారుడిగాను నాపై ఢిల్లీమహిళలు నమ్మకం ఉంచాలనికోరారు. సుదీర్ఘకాలం కటకటాల వెనక ఉంచే జైలేలేదని, త్వరలో వచ్చి మీకిచ్చిన హామీలన్ని నెరవేరుస్తానని కేజ్రీవాల్ లేఖను ఆయన సతీమణి సునీత చదివి వినిపించారు. కాగా కేజ్రీవాల్ అరెస్టును సునీత ఖండించారు. అధికార వ్యామోహం, నియంతృత్వంతోప్రతి ఒక్కరినీ అణిచివేయాలని ప్రధాని మోడీ ప్రయత్నిస్తున్నారని సోషల్‌మీడియాలో పోస్టుచేసారు. ఎక్కడున్నా ఆయన జీవితం దేశానికే అంకితం ప్రజలే అంతిమ నిర్ణేతలు, వారికి అన్నివిషయాలు తెలుసునని జైహింద్ అని పోస్టుపెట్టారు. ప్రస్తుతం జైల్లో ఉన్నా కేజ్రీవాలే సీఎం బాద్యతలు కొనసాగిస్తారని ఆప్ ఇప్పటికేప్రకటించింది. ఆయన సీఎం పదవికిరాజీనామాచేయాల్సి వస్తే ఆస్థానం భర్తీచేసేందుకు విద్యామంత్రి అతిశి, వైద్యమంత్రి సౌరభ్‌భరద్వాజ్‌లపేర్లు తెరపైకి రావచ్చని రాజకీయ నిపుణుల అంచనా. వీరితోపాటు సునీతపేరుకూడా రేసులో నిలుస్తుంది. అమె రెవెన్యూసేవల మాజీ అధికారిణి. ప్రస్తుత విడియోస ఒదేశం తర్వాత ఆమె తదుపరి సీఎం అంటూ ప్రచారం బలంగా సాగుతోంది.

### ఆ ఢిల్లీ పోలీస్ అదికారిని తప్పించండి..కేజ్రీవాల్

తన అరెస్టుసమయంలో ఢిల్లీ పోలీస్ అధికారి ఒకరు తనతో దురుసుగా వ్యవహరించారని ఆప్ అధినేత కేజ్రీవాల్ ఆరోపించారు. గతంలో తమనేత మనీష్ సిసోడియాను కూడాబలవంతంగా లాక్కెళ్లిందికూడా ఆ అధికారేనని అన్నారు. రౌస్ అవెన్యూకోర్టులో సమర్పించిన పిటిషన్‌లో అరవింద్ ఈ అధికారిపై ఫిర్యాదుచేస్తూ తనభద్రతా వలయం నుంచి ఆతడిని తొలగించాలనికోరారు. అయితే ఇడీ సిబ్బంది తనతో ఎంతో మర్యాదగా వ్యవహరించారన్నారు. ఈడీ వేసిన రిమాండ్ పిటిషన్ విచారణలోభాగంగా కేజ్రీవాల్‌ను రౌస్ అవెన్యూ కోర్టుకు తెచ్చారు. అసమయంలో అసిస్టెంట్ కమిషనర్ ఎకెసింగ్ తనతో దురుసుగా వ్యవహరించారని సీఎం వెల్లడించారు.

గతంలో కూడా ఆ అధికారిపై ఇలాంటి ఆరోపణలే ఉన్నాయని, అప్పట్లో వాదనల అనంతరం కోర్టు గదినుంచి సిసోడియాను తీసుకువస్తుండగా మీడియా ఆయన్ను చుట్టుముట్టిందని, అప్పుడు సింగ్ విలేకర్ల ఫోన్లను తోసేసారన్నారు. కోర్టులోనే సిసోడియాతో ఒక పోలీస్ దురుసుగా వ్యవహరించారని, వెంటనే ఆయన్ను సస్పెండ్‌చేయాలని ఢిల్లీమంత్రి అతిశికూడా ఆరోపించారు.

### ఎమ్మెల్యే గులాబ్‌సింగ్ ఇంట్లో సోదాలు

కేజ్రీవాల్ అరెస్టు తర్వాత ఆప్ ఎమ్మెల్యే గులాబ్‌సింగ్‌కు చెందిన ప్రాంగణాల్లో ఐటి అధికారులు సోదాలుచేపట్టారు. దీనిపై ఢిల్లీ మంత్రి సౌరభ్ భరద్వాజ్ స్పందించారు.

ప్రతిపక్ష నాయకులందరినీ జైలుల్లో పెట్టడంలో బిజెపి బిజీగా ఉందని ఈదేశంతోపాటు ప్రపంచంలో ఉన్న ప్రజలందరికీ తెలుసునని విమర్శించారు. మద్యం కుంభకోణం కేసులో కేజ్రీవాల్‌ను ఏడురోజులపాటు ఇడీ కస్టడీకీ అప్పగించింది. ఢిల్లీ సీఎం అరెస్టు రాజకీయ కుట్రలేనని ప్రతిపక్ష పార్టీలు బిజెపిపై ధ్వజమెత్తాయి.

# ఢిల్లీ లిక్కర్ స్కాంపై కెసిఆర్‌తో చర్చకు సిద్ధం

## కుంభకోణంలో మాత్రమే కవితను అరెస్టు చేశారు

## అధికారంలో ఉన్న పార్టీకి మజ్లిస్ మద్దతు తెలుపుతుంది

## కాంగ్రెస్ చరిత్ర అవినీతి, కుంభకోణాలమయం: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



శనివారం పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, మార్చి 23, ప్రభాతవార్త:** లిక్కర్ స్కాంలో ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ అరెస్టు కావడాన్ని తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ బ్లాక్‌డే ప్రకటించడం గురువింద గింజ సామెతను గుర్తు చేస్తుందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ కెసిఆర్ బలవంతంగా బిఆర్ఎస్ పార్టీ ఎంపిలతో మీడియా సమావేశం ఏర్పాటు చేయించి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రకటనలు చేయించారు. ఢిల్లీలో తీగలాగితే తెలంగాణలో డొంక కదిలినట్లు లిక్కర్ కుంభకోణంలో ఎమ్మెల్సీ కవిత పేరు బయటపడిందన్నారు. కవితను దృష్టిలో పెట్టుకుని ఢిల్లీలో లిక్కర్ కుంభకోణం దర్యాప్తు జరగలేదన్నారు. ఢిల్లీలో ప్రభుత్వానికి సంబంధించిన అధికారులు ఫిర్యాదు మేరకు లిక్కర్ స్కాం కేసులో దర్యాప్తు జరిగిందన్నారు. ఢిల్లీలో కేజ్రీవాల్ లిక్కర్ పాలసీ మార్పు చేస్తున్నప్పుడు ఆ పాలసీకి కెసిఆర్ కుమార్తె కవిత పూర్తిగా సహకరించారన్నారు. ఈ పాలసీ వెనుక కవిత హస్తమున్నట్లు సిబిఐ గుర్తించి ఇడి విచారణ కోసం ఆదేశిస్తే వ్యవహారం బయటపడిందన్నారు. కవిత, కేజ్రీవాల్ చేసిన అవినీతి కుంభకోణాలను విచారణ జరపకుండా విడిచిపెట్ట మంటారా? అని కెసిఆర్‌ని ప్రశ్నించారు. కెసిఆర్ చెప్పినట్లుగా నిజంగా ఈ దేశంలో ప్రజాస్వామ్యానికి చీకటిరోజే, ఎందుకంటే స్వయంగా ముఖ్య మంత్రులు, ముఖ్యమంత్రి కుటుంబసభ్యులు నేరుగా లిక్కర్ వ్యాపారం చేసి వేలకోట్లు సంపాదించడం నిజంగా ప్రజాస్వామ్యానికి చీకటి రోజే అన్నారు. లిక్కర్ స్కాంపై కెసిఆర్ చర్చకు సిద్ధమా అన్నారు. ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేస్తే స్పందించని కెసిఆర్, కేజ్రీవాల్‌ను అరెస్టు చేస్తే ఎందుకు స్పందించారన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీకి తేడా లేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో ఇప్పుడు సిబిఐ దర్యాప్తు ఎందుకు చేయడం లేదో సిఎం రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ నాయకులు కోరినట్లు సిబిఐ దర్యాప్తుకు మీరు ఆదేశిస్తే 24గంటల్లో కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు ప్రారంభిస్తుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అక్రమాలపై తక్షణమే సిబిఐ దర్యాప్తుకు ఇవ్వాలని లేకపోతే మీరు అన్న మాటల మీద నిలబడాలన్నారు.

## 4 పరుగుల తేడాతో కెకెఆర్ గెలుపు

# పోరాడి ఓడిన సన్‌రైజర్స్




**కోల్‌కతా, మార్చి 23:** ఐపిఎల్ 2024 సీజన్‌లో మూడో మ్యాచ్‌గా సన్‌రైజర్స్ హైదరాబాద్, కోల్‌కత్తా నైట్‌రైడర్స్ మధ్య జరిగిన మ్యాచ్ ఉత్కంఠభరితంగా సాగింది. తొలుత బ్యాటింగ్ చేపట్టిన కెకెఆర్ జట్టు ఏడు వికెట్ల నష్టానికి 208 పరుగులుచేసి సన్‌రైజర్స్‌కు 209 పరుగుల లక్ష్యం విధించింది. చివరి బంతి వరకూఎంతో ఉత్కంఠగా సాగిన ఈ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ చావోరేవో అన్నట్లు పోరాటానికి దిగింది. లక్ష్యానికిచేరువగా వచ్చి చివరకు నాలుగు పరుగులు అతిస్వల్ప తేడాలోనే ఓటమి చవిచూసింది. నిర్దేశిత లక్ష్యంకోసం హైదరాబాద్‌ఝట్టు నిర్ణీత 20 ఓవర్లలో ఏడు వికెట్లు కోల్పోయి 204 పరుగులుచేసింది. ఓపెనర్లు మయాంక్ అగర్వాల్ 32 పరుగులుచేసాడు. అభిషేక్‌శర్మ 32 పరుగులుచేసాడు. తొలి వికెట్‌కు ఇద్దరూ 60 పరుగుల భాగస్వామ్యం తెచ్చారు. ఆ తర్వాత క్లాసెన్ 29 బంతుల్లోనే 63 పరుగులుచేసి విశ్వరూపంచూపించాడు. చివరివరకూ నిలిచి మ్యాచ్‌ను గెలిపించేందుకు తీవ్రంగా శ్రమించినా వికెట్ కోల్పోవడంతో మ్యాచ్ కోల్‌కత్తా వశం అయింది. చివరి ఓవర్‌లో హర్షిత్‌రాణా రెండు వికెట్లు తీసి కోల్‌కత్తాకు మంచి విజయం అందించాడు. చివరిలో క్లాసెన్, షెహబాజ్ మెరుపు ఇన్నింగ్స్ ఆడినా హైదరాబాద్‌కు చివరినిమిషంలో గెలుపు చేజారిపోయింది. చివరిలో వీరిద్దరూ పోటాపోటీగా సిక్సర్లు కొట్టారు. వరుణ్‌చక్రవర్తి వేసిన 18వ ఓవర్‌లో క్లాసెన్‌రెరండు, షెహబాజ్ ఒక సిక్సర్‌బాదాడు. దాంతో రెండు ఓవర్లలో 39 పరుగులు అవసరం అయ్యాయి. మిచెల్ స్టార్క్‌వేసిన 19వ ఓవర్‌లో క్లాసెన్ ఏకంగా మూడు సిక్సర్లతో అర్థసెంచరీ సాధించాడు. చివరి బంతికి షెహబాజ్ సిక్సర్‌బాదాడు. హర్షిత్‌రాణా వేసిన 210వ ఓవర్ తొలిబంతిని క్లాసెన్ స్టాండ్స్‌లోకి పంపి కోల్‌కత్తా ఆశలపై నీళ్లచల్లాడు. అయితే సన్‌రైజర్స్‌కు ఆరు పరుగులు కావాల్సిన దశలో షెహబాజ్ ఔట్ అయ్యాడు. ఆకాసేపటికే క్లాసెన్ వెనుదిరిగాడు. చివరిబంతికి ఐదు పరుగులు అవసరం కాగా కెప్టెన్ కమిన్స్ బౌండరీకూడా చేయలేకపోయాడు. దాంతో కోల్‌కత్తా నాలుగు పరుగులు తేడాతో గెలుపొందింది. అంతకుముందు బ్యాటింగ్‌చేసిన కోల్‌కత్తా నిర్ణీత 20 ఓవర్లలో 208 పరుగులుచేసింది. తొలుత సాల్ట్ 40 బంతుల్లో మూడుఫోర్లు మూడు సికఫ్స్‌లతో 54 పరుగులుచేసాడు. చివరిలో రస్సెల్ 25 బంతుల్లో ఏడు సిక్స్‌లు మూడు ఫోర్లతో 64పరుగులుచేసి విశ్వరూపం చూపించాడు. రమన్‌దీప్‌సింగ్ 35, రింకూసింగ్ 23 విలువైన పరుగులుచేసాడు.

# ఎన్నికల కోడ్‌తో ఖజానాకు రిలీఫ్

## సర్కార్‌కు తప్పిన ఆర్థిక భారం

## ఖర్చులకు కలుగనున్న వెసులుబాటు

## క్రమంగా పెరుగుతున్న ఆదాయం

## రెండు నెలల్లో రూ.28 వేల కోట్ల రాబడి

## అదనంగా సమకూరిన రూ.8 వేల కోట్లు

**హైదరాబాద్, మార్చి 23, ప్రభాతవార్త:** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆర్థిక భారం నుండి ఒకింత వెసులుబాటు కలిగినట్లయింది. ఆరు గ్యారెంటీలు మొదలు కొని అప్పుల చెల్లింపు వరకూ వ్యయాలతో సతమతమవుతున్న రాష్ట్ర సర్కార్‌కు ఎన్నికల కోడ్ కలిసి వచ్చింది. దీంతో వివిధ పథకాల అమల తోపాటు, కొత్త పథకాల నిమిత్తం నిధుల కోసం మదనపడాల్సిన అవసరం, ఆదుర్దా లేకుండా ఉపశమనం లభించింది. ఇదే సమయంలో 2023-24 ఆర్థిక సంవత్సరం రాబడులు కొంత కుదుట పడుతుంటే, ఖర్చులకు కాస్తంత వెసులుబాటు కలిగినట్లయింది. అయితే ఎన్నికలపై ప్రభావం చూపని సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలును మాత్రం కొనసాగించాల్సి ఉంటుంది.

ఉద్యోగ నియామకాలు, గతంలోనే ప్రకటించిన గ్యారెంటీ పథకాలు, ఇతర ఆర్థిక అశాలను మాత్రం కొనసాగించాల్సి ఉంటుంది. మరోపక్క ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు, సంస్కరణలతో ఖజానా ఆదాయంలో క్రమంగా పెరుగుదల చోటు చేసుకుంటోంది. ఫలితంగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తొలి రెండు నెలలో రాబడి అదనంగా 8 వేల కోట్ల రూపాయల మేర సమకూరగా, హామీల పేరుతో అయిన ఖర్చు అదనంగా మరో 5 వేల కోట్ల రూపాయలకు పెరిగింది. దీంతో ప్రభుత్వ ఆదాయ, వ్యయాలు అదుపులో ఉన్నాయి. సంక్షేమ పథకాల అమలు, ఉద్యోగులకు వేత నాలు, వడ్డీ, అప్పుల చెల్లిం పులు, పింఛన్లు తదితరాలకు సరిపోగా గడచిన రెండు నెలలుగా మిగులు ఆదాయం వస్తోంది. ఆర్థిక శాఖ అధికారవర్గాల సమాచారం ప్రకారం డిసెంబరు, జనవరి నెలల్లో రాష్ట్ర ఖజానాకు 28,425 కోట్ల రూపాయల మేర రాబడి సమకూరింది. గత ప్రభుత్వ హయంలో సగటున నెలకు 10 వేల కోట్ల రూపాయలకు మించకుండా ఆదాయం వచ్చేది. కానీ గత రెండు నెలలుగా ఈ ఆదాయం అదనంగా 8 వేల రూపాయలు సమకూరింది. పన్నుల రాబడులను పరిశీలిస్తే ఎక్సైజ్ ఆదాయం రెండు నెలల్లో 3,300 కోట్ల రూపాయల చొప్పున వచ్చింది. జీఎస్టీ పద్దు కింద 7,500 కోట్ల రూపాయలు, స్టాంపులు, రిజిస్ట్రేషన్ల ద్వారా 2,300 కోట్ల రూపాయలు, అమ్మకం పన్ను ద్వారా 5,400 కోట్ల రూపాయలు లభించాయి. ఇక కేంద్ర ప్రభుత్వం నుండి గ్రాంట్ల రూపంలో 1,300 కోట్ల రూపాయలు రాగా, అప్పుల కింద 2,700 కోట్ల రూపాయలను రాష్ట్ర సర్కార్ సమకూర్చుకుంది. కాగా పన్నేతర ఆదాయం కింద 1,048 కోట్ల రూపాయలు వచ్చాయి. మొత్తం మీద 2023 నవంబరు చివరి నాటికి రాష్ట్ర ప్రభుత్వ వార్షిక బడ్జెట్ పద్దు 1,49,316.41 కోట్ల రూపాయలు ఉండగా, ఈ ఏడాది జనవరి నెలాఖరుకు 1,77,742.13 కోట్ల రూపాయలకు చేరింది.

## బిజెపి ఎంపి సిఎం రమేష్‌పై ఫోర్జరీ కేసు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 23:** సినీనటుడు వేణు ఫిర్యాదుతో బిజెపి రాజ్యసభ ఎంపీ సిఎం రమేష్‌పై జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఫోర్జరీ కేసు నమోదైంది. పీసీఎల్ జాయింట్ వెంచర్ కంపెనీకి సంబంధించిన పత్రాలపై సంతకాలు ఫోర్జరీ చేసినట్లు జూబ్లీహిల్స్ పోలీసులకు బాధితులు ఫిర్యాదు చేయడంతో దర్యాప్తు చేసి కేసు నమోదు చేశారు. వందల కోట్ల రూపాయల పత్రాలు కావడంతో పోలీసులు కేసును సెంట్రల్ క్రైమ్ స్టేషన్‌కు బదిలీ చేశారు. ఈ కేసులో స్టేట్‌మెంట్ కోసం కావూరి భాస్కర్‌రావు సిసిఎస్ పోలీసుల ఎదుట శనివారం హాజరయ్యారు. సీసీఎల్ జాయింట్ వెంచర్ కంపెనీకి సంబంధించి సిఎం రమేష్ ఫోర్జరీకి పాల్పడ్డారని ఆయన తెలిపారు.

ఈ కేసులో స్టేట్‌మెంట్ రికార్డు చేసేందుకు క్రైమ్ ఏసీపీ రమ్మన్నారని తెలిపారు. అరగంట పాటు తన స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేశారని, కంపెనీకి సంబంధించిన సంతకాలు ఫోర్జరీ చేసి సిఎం రమేశ్ రూ.450 కోట్లు కొట్టేశాడని ఆరోపించారు. దీనికి సంబంధించిన కేసు కోర్టులో ఉందని తెలిపారు. సిబిఐ విచారణ చేస్తే సిఎం రమేశ్ వేల కోట్ల రూపాయల స్కామ్‌లు బయటకు వస్తాయని బాస్కర్‌రావు పేర్కొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసిన సినీనిర్మాత అచ్చిరెడ్డి, దర్శకుడు ఎస్వీ కృష్ణారెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 23:** సినీ నిర్మాత అచ్చిరెడ్డి,సినీ దర్శకుడు ఎస్వీ కృష్ణారెడ్డిలు శనివారం మర్యాపూర్వకంగా ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డిని కలిశారు. సిఎం రేవంత్‌రెడ్డికి పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తాము సిఎం రేవంత్‌రెడ్డిని తొలిసారిగా మర్యాదపూర్వకంగా కలిశామని అచ్చిరెడ్డి, కృష్ణారెడ్డిలు తెలిపారు. సిఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలుగు సినీ పరిశ్రమకు మరింత సహాయ,సహకారాలు అందించనుందని విశ్వాసాన్ని వారు వ్యక్తం చేశారు.



# ‘మాకొద్దు ఈ అత్త పెత్తనం..!’

## గాంధీభవన్‌లో పాలకుర్తి లొల్లి

**హైదరాబాద్, మార్చి 23, ప్రభాతవార్త:** ‘మాకొద్దు ఈ అత్తా పెత్తనం ...!!” అంటూ పాలకురి కాంగ్రెస్ కార్యకర్తల దళం గాంధీభవన్ ఎదుట శనివారం నిరసన ప్రదర్శన చేశారు. దేశపౌరసత్వం, కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం కూడా లేని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అత్త ఝాన్సీ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను వేధిస్తుండటంతో కట్టలు తెంచుకున్న ఆగ్రహంతో గాంధీభవన్ ముట్టడించారు. ఝాన్సీ రెడ్డి దేవరుప్పుల మండలం పార్టీ అధ్యక్షుడిని తొలగించే అధికారం ఎవరిచ్చారని వారు గాంధీభవన్‌లో దిక్కులు పిక్కటిల్లేలా నినదించారు.

రెండున్నర ఏళ్ళుగా మండలంలో ఎర్రబెల్లి దయాకర్ రావు ఎదుర్కొని కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసిన వ్యక్తినినిర్ధాక్షిణ్యంగా తొలగించారి దుయ్యబటారు. యశస్వినిరెడ్డి పేరుకే ఎమ్మెల్యే అని అంతా అత్తపెత్తనమే అని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎర్రబెల్లి దయాకర్‌రావు అనుచరులను పక్కలేసుకొని సొంతపార్టీ నేతలపై కక్షపూరితంగా ఝాన్సీ రెడ్డి వ్యవహరిస్తున్నదని పార్టీశ్రేణులు ఆవేదన చెందారు. మొదటినుంచి కాంగ్రెస్‌లో పార్టీలో పనిచేసినవారికి పార్టీలో ప్రాధాన్యత ఇవ్వకుండా నిన్నమొన్న వేరే పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిని ప్రోత్సహిస్తున్నారని అన్నారు. పార్టీలో ఏ పదవులు లేకపోయినా షోకాజు నోటీసులు ఇస్తామంటూ బెదిరింపులకు పాల్పడుతోందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

గాంధీభవన్ ముందు ఆందోళన చేస్తున్న వారిని వద్దకు టిపిసిసి కార్యనిర్వాహక అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ ఆందోళన చేస్తున్న వారి వద్దకు వచ్చి కాంగ్రెస్ కార్యకర్తలకు ఏలాంటి అవమానం జరగకుండా చూసుకుంటామని హామి ఇచ్చారు. దేవరుప్పల మండల అధ్యక్షుడి తొలగింపు జరగలేదని అక్కడ ఎమ్మెల్యేకు క్షేత్రస్థాయి కార్యకర్తలకు మధ్య దూరం పెరిగిందని త్వరలోనే కార్యకర్తల మనోభావాలకు భంగం కలుగకుండా ఎమ్మెల్యేతో మాట్లాడి ఎవరి ప్రమేయం లేకుండా వ్యవహించేలా ఆమెకు తర్ఫీదు ఇస్తామని తెలిపారు. ఎమ్మెల్యేగా ప్రజాప్రతినిధిగా యుక్తవయస్సులో తొలిసారి ఎన్నికకావడం వల్ల కార్యకర్తలతో వ్యవహరించే విధానంలో అవగాహన రాహిత్యం వల్ల పొరపొచ్చాలు వచ్చాయని అవి త్వరలోనే సర్దుకుంటాయని ఆయన తెలిపారు. రాబోయే లోక్‌సభ ఎన్నికలలో కార్యకర్తలు నియోజకవర్గస్థాయి నాయకులు కాంగ్రెస్ గెలుపుకోసం కృషిచేయాలని కోరారు. గత పదేళ్ళుగా పార్టీలో పనిచేస్తున్న కాంగ్రెస్ నాయకులకు ఏలాంటి ఇబ్బంది కలగకుండా చూసుకుం టామని భరోసాను ఇచ్చి పంపారు.

### గాంధీభవన్‌లో చేరికల ప్రభంజనం

గాంధీభవన్‌లో రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్ దీపాదాస్ మున్షి, ఏఐసిసి అధికార ప్రతినిధి టిపిసిసి ప్రచారకమిటీ చైర్మన్ మధుయాష్కీ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ నుంచి పలువురు నేతలు కాంగ్రెస్‌లో చేరారు. తెలంగాణ కుమ్మరి సంఘం ప్రధాన కార్యదర్శి మల్కాజిగిరి దయానంద్, గుండెనిగౌను బాలాగౌడ్, సూర్యరావు, లక్ష్మీనారాయణ కాకిశ్రీధర్, దయనంద్‌గౌడ్, బొబ్బూరి ఆనంద్, షౌకత్‌అలీ, సత్యం కాకిపేప్రరాజ్ తదితరులు పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి మహేష్‌కుమార్‌గౌడ్ వారిని పార్టీలోకి ఆహ్వానించారు.

## రూ.52 లక్షల అవినీతి ఆరోపణలు

### కొండగట్టు ఇఓపై సస్పెన్షన్ వేటు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 23:** జగిత్యాల జిల్లా కొండగట్టు అంజన్న ఆలయ ఈవో వెంకటేశ్ సస్పెండ్ అయ్యారు. ఆలయ సిబ్బందిపై వచ్చిన రూ.52 లక్షల అవినీతి ఆరోపణలపై నిర్లక్ష్యం వహించినందుకు ఆయన సస్పెండ్ చేస్తూ దేవాదాయ కమిషనర్ హనుమంతరావు ఉత్తర్వులు జారీ చేశారు. గత కొద్దిరోజులుగా కొండగట్టులో భారీ ఎత్తున అక్రమాలు చోటు చేసుకోవడం,రూ.52లక్షల నిధుల దుర్వినియోగం జరగడంపై రెండు రోజుల క్రితం అడిషనల్ డిప్యూటీ కమిషనర్ జ్యోతి విచారణ జరిపి ఇచ్చిన నివేదిక మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్‌కు కొండగట్టు ఈవోగా అదనపు బాధ్యతలు అప్పగించారు.

## నాన్ స్టాప్ ఎంటర్‌టైనర్: దిల్ రాజు

శ్రీహారో విష్ణు, ప్రియదర్శి, రాహుల్ రామకృష్ణ, శ్రీహర్ష కొనగంటి దర్శకత్వం వహించిన చిత్రం ఓం భీమ్ బుష్... వి.సెల్యులాయిడ్, సునీల్ బలుసు కలిసి నిర్మించారు.. యూవీ క్రియేషన్స్ సమర్పించింది.. మార్చి 22న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదలైన ప్రేక్షకులను అలరించింది.. బ్లాక్ బస్టర్‌విజయం అందుకుంది.. ఈ నేపథ్యంలో యూనిట్ సక్సెస్‌మీట్ నిర్వహించింది.. ప్రముఖ నిర్మాత దిల్‌రాజు, ప్రముఖ దర్శకుడు మారుతి ఈ వేడుకలో ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు.. యంగ్ డైరెక్టర్ రామ్ అబ్బరాజు, హాసిత్ గోలి, పవన్ సాదినేని



తదితరులు పాల్గొన్నారు. దిల్ రాజు మాట్లాడుతూ, ప్రీమియర్‌ను చూశానని, థియేటర్ అంతా అద్భుతంగా ఎంజాయ్ చేశారన్నారు. నటీనటులు చాలా గొప్పగా నటించారని అన్నారు.. దర్శకుడు అద్భుతంగా కథ రాసుకుంటే, ఈ ముగ్గురు ఇంకా అద్భుతంగా నటించారని అన్నారు. తప్పకుండా థియేటర్లలో చూడాల్సిన సినిమా అన్నారు. కార్యక్రమంలో హీరో శ్రీవిష్ణు మాట్లాడుతూ ఈచిత్రం మంచి చిత్రంగా నిలిచిపోతుందని, మంచి విజయంతో దూసుకుపోతోందని తెలిపారు. రాహుల్ రామకృష్ణ, దర్శకుడు శ్రీ హర్ష కొనగంటి, నిర్మాత ఎస్కేఎన్, దర్శకుడు రామ్ అబ్బరాజు, దర్శకుడు హాసిత్ గోలి, దర్శకుడు పవన్ సాదినేని, దర్శకుడు హుస్సేన్ తదితరులు మాట్లాడారు.

## అలరించిన సునీత సంగీత విభావరి



మెలొడీస్ క్వీన్.. సునీత ఉపద్రష్ట తన గాత్ర మాధుర్యంతో సందర్శకులకు ఆహ్లాదాన్ని పంచారు.. మాదాపూర్ శిల్పకళా వేదికలో ఎస్‌విఎం గ్రాండ్, టెంపుల్ బెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రముఖ సింగర్ సునీత సంగీత విభావరి ఆద్యంతం ఆహ్లాదకరంగా సాగింది.. సంగీత ప్రపంచంలో తనకంటూ ప్రత్యేకతను సంపాదించుకున్న సంగీత ప్రియుల్ని అలరించింది.. తెలుగు, హిందీ, తమిళ భాషల్లో ఉత్తమ మెలొడియస్‌ను ఆలపిస్తూ సందర్శకులను ఆకట్టు



కుంది.. కార్యక్రమంలో మీడియా రామ్, కోన వెంకట్, మణిశర్మ, దిల్‌రాజు ఫ్యామిలీ, దర్శకుడు ఎస్వీ కృష్ణారెడ్డి, ఇతర సినీ ,మరికొంతమంది సినీ ప్రముఖులు పాల్గొన్నారు,.

## తెలుగు సినిమా 90 ఏళ్ల చరిత్ర ..

తెలుగు సినిమా పరిశ్రమ 90 ఏళ్లు పూర్తి చేసుకుంది.. గతంలో వజ్రోత్సవం చేసినట్టు ఈసారి నవతిహే ఉత్సవం చేయబోతున్నారు. త్వరలో మలేషియాలో నవతిహ పేరిట చేయబోయే ఈ చారిత్రక ఈవెంట్ గురించి తెలియజేయటానికి శనివారం పార్క్‌హయత్‌లో మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు విష్ణు మంచు ఆధ్వరనయంలో మీడియాతో మాట్లాడారు. అనంతరం



ఆయన మాట్లాడారు.. మలేసియా నుంచి ఇక్కడికి వచ్చిన కమల్‌నాద్, పర్యాటక శాఖకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మలేసియా లోకల్ ఈవెంట్ ఆర్గనైజింగ్ రాష్ట్ర ఆర్గనైజర్ ఎంసి ఎంటర్‌టైన్‌మెంట్స్ ఎడ్విన్ ఆనందరాజ్ తదితరులు మాట్లాడారు.

## సహజ నటుడిపై శ్రియా శరణ్ కామెంట్స్

నెపోటిజం ముసుగు వెనుక, చివరికి ప్రతి బయటి వ్యక్తి అంతర్గత వ్యకినగా మారాలని కోరుకుంటాడు.. ధర్మాటిక్ ఎంటర్‌టైన్‌మెంట్స్, డిస్నీప్లస్ హాట్‌స్టార్ నుంచి కొత్త సిరీస్ షోటైమ్.. అధికారికంగా ప్రారంభించారు. శ్రియాశరణ్‌ప, విశాల్ వశిష్ట, నీరజ్ మాధవ్, విజయ్ రాజ్, నసీరుద్దీన్‌షా నటిస్తున్నారు.. మహిమా మక్వానా దర్శకత్వం వహిస్తున్నారు.. సుమిత్ రాయ్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈసందర్భగా నటి శ్రియ మాట్లాడారు. రాజీవ్ చాలా మంచివాడు.. ఇంకా చాలా దయగలవాడని అన్నారు. అతను మీరు అంతులేని సంభాషణలు చేయగల వ్యక్తి అన్నారు. అయినప్పటికీ అతని అంతర్గ ఆలోచనలు మిస్టరీగా ఉంటాయని తెలిపారు.. అన్నీ ఉన్నప్పటికీ తను చాలా సరళంగా , నిరాడంబరంగా ఉంటారన్నారు. ఆయనచాలా కఠినమైన ఆహారనియమాలు అనుకరిస్తాడని తెలిపారు.. ఆశ్చర్యకరగా గంభీరంగా కన్పించినప్పటికీ అతను సంతోషకరమైనదిగా



ఉంటాడని తెలిపారు.. ఆయన ఎలాంటి పరిస్థితైనా మరింత ఉల్లాసంగా ఉండేలా చేయగలడు అన్నారు.. ఆయన తన అంతర్గత వ్యవనాన్ని కోల్పోలేదని అన్నారు.

=============

# యువ ప్రతిభను ప్రోత్సహించే సౌత్‌ఇండియా ఫిల్మ్‌ఫెస్టివల్: చిరంజీవి

ఆహా.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ సంయుక్తంగా నిర్వహించిన సౌత్ ఇండియా ఫిల్మ్‌ఫెస్టివల్ ఇనాగరల్ ఎడిషన్ సినిమాటోగ్రఫీ , ఆర్‌అండ్‌బి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఆహా కో ఫౌండర్ అల్లు అరవింద్, మై హోమ్ కన్‌స్ట్రక్షన్స్ అండ్ మేరు స్కూల్స్ డైరెక్టర్ మేఘన జూపల్లి, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ టీజీ





విశ్వప్రసాద్ , అజిత్ ఠాకూర్, ఆహా సిఇఒ రవికాంత్ సబ్నవిస్, డైరెక్టర్ వంశీ పైడిపల్లి వంటి ప్రముఖులచే జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంతో వైభవంగా ప్రారంభమైంది.. ఇది చారిత్రాత్మక ఘట్టా నికి, ప్రాంతీయ కథా,కథనాలు, సినిమాను సెలబ్రేట్ చేసుకునే అద్భుత వేడుకకు నాంది పలికింది.. ఆకట్టుకునే సంభాషణలు, ప్యానల్ చర్చలతోవేడుక సాగింది. ప్రముఖ సినీ విమర్శకుడు , పాత్రికేయుడు మయాంక్ శేఖర్, లెజండరీ అల్లు అరవింద్, తెలుగు సినిమాకు సంబంధించిన సంభాషలు జరిపారు.. కాగా కల్కి ప్రయాణాన్ని ఆవిష్కరిస్తూ స్వప్న దత్‌తో, ప్రముఖ ఫిల్మ్ క్రిటిక్ తరుణ్ ఆదర్శ్ నేతృత్వంలో సాగిన ఫైర్‌సైడ్ చాట్ హైలెట్‌గా నిలిచింది..సాయంత్రం ఈ వేడుక మరింత ఆకర్షణీయంగా సాగింది.. దక్షిణ భారత చలనచిత్ర పరిశ్రమకు చెందిన ప్రముఖులచే స్టార్‌స్టడెడ్ రెడ్ కార్పెట్ ఈవెంట్ నిర్వహించారు. పద్మవిభూషణ్‌మెగాస్టార్ చిరంజీవి ఈ వేడుకకు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మురళీమోహన్ చిరంజీవిని సత్కరించారు.. దర్శకుడు బాబీ, హీరోసందీప్ కిషన్, దామోదర్ ప్రసాద్,తమ్మారెడ్డి భరద్వాజ పాల్గొన్నారు. లక్ష్మీ మంచు, నవదీప్ అద్భుతంగా హోస్ట్ చేశారు.. తర్వాత ఈవెంట్‌లో మూడు విభాగాల్లో విజేతలను ప్రకటించారు... జనవరి 1 2020 మధ్య నిర్మించిన షార్ట్‌ఫిల్మ్ , స్ప్రైట్ షార్ట్‌ఫిల్మ్, మ్యూజిక్ వీడియోలు, ఈ కేటగిరీలో ఉన్నాయి, మెగాస్టార్‌కి తేజ సజ్జ ఇచ్చి న ట్రిబ్యూట్ సాయంత్రం హైలెట్‌లలో ఒకటిగా నిలిచింది. అతని అసాధారణ డ్యాన్స్ పెర్ఫామెన్స్ ప్రేక్షకులను అలరించింది.. చిరంజీవి మాట్లాడుతూ, ఆహా నిర్వహించిన కార్యక్రమానికి రావటం ఆనందంగా ఉందని అన్నారు. నాకు పద్మవిభూషణ్ అవార్డు వచ్చిన ఉదయాన్నే మా ఇంటికి వచ్చిపుష్పగుచ్చం ఇచ్చి చాలా ఆనందం పొందిన వ్యక్తి మురళీమోహన్‌గారని అన్నారు.. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించటం అభినందనీయమని ఆహాను ప్రశంసించారు. కార్యక్రమంలో ఆహా కోఫౌండర్, నిర్మాత అల్లు అరవింద్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మాత టీజీ విశ్వప్రసాద్, ఆహా సిఇఒ రవికాంత్ సబ్నవిస్ తదితరులు మాట్లాడారు.




## యువత గుండెల్లో గుబులు

సమంత రూత్ ప్రభు...ఇండ్రస్టీలో పరిచయం అక్కర్లేని స్టార్ హీరోయిన్...గ్రేట్ కంబ్యాక్ కోసం ట్రై చేస్తోందన్పిస్తోంది.. సిటాడెల్ ప్రమోషన్స్‌లో ప్రస్తుతం బిజీగాఉంది.. వరుణ్‌ధావన్‌తో కలిసి ఆమె తన రెండో వెబ్‌సిరీస్ ప్రచారంలోపాల్గొంటోంది.. అదేసమయంలో పలు ఫొటో షూట్లు చేసి వెబ్ మాధ్యమంలో సంచలనం రేపుతోందీ భామ.. తాజాగా సమంత ఫుల్ బ్లాక్‌డ్రెస్‌లో మైరమంపించింది.. అందాలను ఆరబోస్తూ ఇచ్చిన ఈ ఫొటో షూట్ యువత గుండెల్లో గుబులు రేపుతోంది.. అంతేకాదు ఈ ఫొటోలకు'డిస్నీ యువరాణిగా విఫలమైంది.. ఇనేను ఇపుడు డ్రాగన్‌ని.. అంటూ కన్నుగీటుతున్న ఫొటోగ్రాఫన్ అమ్మడు షేర్‌చేయటం అదికాస్తా వైరల్‌అయి కూర్చుంది.

## 'భరతనాట్యం' హిట్ కళ కన్పిస్తోంది

సూర్యతేజ, ఏలే డెబ్యూమూవీ భరతనాట్యం.. దొరసాని ఫేమ్ కేవిఆర్ మహేంద్ర దర్శకత్వం వహించారు. పిఆర్ ఫిలింస్ పతాకంపై పాయల్ సరాఫ్ నిర్మించారు.. మీనాక్షి గోస్వామి హీరోయిన్‌గా నటించింది.. వేసవి కానుకగా ఈచిత్రం ఏప్రిల్ 5న విడుదల కానుంది.ప్రమోషన్స్‌ను



మేకర్స్ ముమ్మరం చేవారు. తాజాగా థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ప్రముఖ రచయిత కోన వెంకట్, హీరోసూర్యతేజ, దర్శకుడు కేవీఆర్ మహేంద్ర, హీరోయిన్ మీనాక్షి గోస్వామి తదితరులు మాట్లాడారు.

## భావితరాల భవిష్యత్ కోసమే తీసిన సినిమా

బాబీ సింహా, వేదిక, అనుష్క త్రిపాఠి, ప్రేమ, ఇంద్రజ, మకరంద్ దేశ్ పాండే నటించిన చిత్రం రజాకారం.. సమర్‌వీర్ క్రియేషన్స్‌లో యాటా సత్యనారాయణ దర్శకత్వంలో గూడూరు నారాయణరెడ్డి నిర్మించారు. మార్చి15న విడుదలైన హిట్ అందుకుంది. ఈసందర్భంగా సక్సెస్‌మీట్ నిర్వహించారు.. ముఖ్యఅతిథిగా ప్రముఖ రచయిత విజయేంద్రప్రసాద్ మాట్లాడారు.. తెలంగాణలోని మార్మూల ప్రాంతాలకు వెళ్లేవాడినని, వాళ్ల అనుభవాలను వినేవాడిని అని అన్నారు. నిజామాబాద్‌లో ఖిల్లాకు వెళ్లానని, అక్కడ దాశరధిగారు రాసిన నా తెలంగాణ కోటి రతనాల వీణ రాశాని గుర్తుకొచ్చిందన్నారు.. వాటి ఇన్‌స్పిరేషన్‌తో రాజన్న సినిమా చేశానని తెలిపారు. దాంట్లో



రజాకర్ల గురించి టచ్ చేసినట్టు తెలిపారు.. దాన్ని పూర్తిగా ఎవరైనా తీస్తేబాగుంటుందని అనుకున్నానని తెలిపారు.. దాన్ని గూడూరు నారాయణరెడ్డిగారుచేశారని అన్నారు. ఇదొక మంచి చిత్రమని అన్నారు. నిర్మాత నారాయణరెడ్డి మాట్లాడుతూ,, భావితరాల భవిష్యత్ కోసమే ఈచిత్రాన్నితీయటం జరిగిందన్నారు. కార్యక్రమంలో శ్రవణ్, మహేష్ ఆచంట, ఇంద్రజ, యాటా సత్యనారాయణ, తదితరులు మాట్లాడారు.

తెలుగునాట యువతలో కల్ట్ ఫాలోయింగ్ అందుకున్న సినిమాల్లో డీజె టిల్లు ఒకటి.. టిల్లుగా స్టార్‌బాయ్ సిద్ధు జొన్నలగడ్డ పంచిన వినోదాన్ని ప్రేక్షకులు అంత తేలికగా మర్చిపోలేదరు. టిల్లు మాటలు, చేష్టలు ప్రేక్షకుల హృదయాల్లో చెరగని స్థానం సంపాదించుకున్నాయి.. ఇపుడు

## అందరినీ మెప్పించే చిత్రం



డీజె టిల్లు చిత్రానికి సీక్వెల్‌గా టిల్లు స్క్వేర్ వస్తోంది. అనుపరమ పరమేశ్వరన్ హీరోయిన్.. మల్లిక్ రామ్ దర్శకత్వం వహిస్తున్నారు .సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తోంది.. మార్చి 29 ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. ఈనేపథ్యంలో దర్శకుడు మలిక్ రామ్ మీడియాతో మాట్లాడారు.

**ఈ ప్రాజెక్టులోకి ఎలా వచ్చారు?**

సిద్ధుతో నాకు ఎప్పటి నుంచో పరిచయం ఉంది.. దాదాపు ఇద్దరం ఒకేసారి జర్నీ మొదలుపెట్టాం... మేమిద్దరం కలిసి సినిమా చేయాలని అనుకుం టున్నాం.. నా మొదట 'సినిమా నరుడా డోనరుడా.. ఆ తర్వాత అద్భుతం అనేసినిమా చేశాను.. మధ్యలో పెళ్లిగోల అనే వెబ్‌సిరీస్ చేశాను.. అది నాకు పెద్ద హిట్ అయ్యింది... డీజే టిల్లు, అద్భుతం సినిమాలు ఇంచుమించు ఒకేసమయంలో వచ్చాయి.. నాగవంశీ గారు టిల్లు స్క్వేర్ చేస్తే బాగుంటుందని చెప్పారు..

**సీక్వెల్ అంగీకరించే ముందు ఆలోచించారా?**

అద్భుతం సినిమాకు కూడ కథ నాది కాదు.. ప్రశాంత్ వర్మ ఇచ్చిన కథను నేను దర్శకత్వం వహించాను..నరుడా డోనరుడా.. కూడ రీమేక్.. నాకు ఆ కథబాగా నచ్చి చేశాను.. నేను కథలు రాయగలను.. అలాగే ఇతరులు రాసిన కథలను తెరకెక్కించి వాటికి న్యాయం చేయగలను.. అలాగే సిద్ధుకి పేరు వస్తుందంటే నాకు ఆనందమే..

**ఈచిత్రంలో సిద్ధు ప్రమేయం ఎంతవరకు ఉంది?**

బయట ఏవోకొన్ని కథనాలు వస్తుంటాయి.. కానీ వాటిలో వాస్తవం లేదు.. సిద్ధు ఒక రచయితగా, నటుడిగా ఎంతవరకు ఇన్వాల్వ్ అవ్వాలో.. అంతవరకే ఉంటాడు.. దర్శకుడికి ఇవ్వాల్సిన స్వేచ్ఛను దర్శకుడికి ఇస్తాడు.. ఎలా చేస్తే బాగుంటుందనేది ఇద్దరం చర్చించుకుని చేశాం.. కథ చర్చల సమయంలో ఒక రచయితగా వ్యవహరిస్తాడు.. చిత్రీకరణ సమయంలో ఒక నటుడిగా ఏం చేయాలో అదిచేస్తాడు.. ఈసినిమా కోసం సిద్ధుతోకలిసి రెండేళ్లు ట్రావెల్ చేశా.. ఇద్దరం కలిసి సమన్వయంతో ఈసినిమా చేశాం.

**ఈ చిత్రం ఎలా ఉంటుంది?**

డీజే టిల్లు, టిల్లు స్క్వేర్‌కి వత్యాసం ఉంటుంది.. డీజీ టిల్లు డెడ్‌బాడీ నేపత్యంలో సాగే బ్లాక్ కామెడీ... కానీ టిల్లు స్క్వేర్ అలా ఉండదు.. ఒక కమర్షియల్ సినిమాలా ఉంటుంది.. టిల్లు పాత్ర తీరు అలాగే ఉంటుంది.. రాధిక పాత్ర ప్రస్తావన ఉంటుంది.. మొదటి భాగాన్ని ముడిపెడుతూ, కొన్ని సీక్వెన్స్ చేయటం జరిగింది. అనుపమ గొప్ప నటి.. ఈసినిమాలో లిల్లీ పాత్ర చాలెంజింగ్ రోల్.. ఆపాత్రకోసం ఎందోపేర్లను పరిశీలించాం.. కానీ అనుపమనే ఛాయిస్‌అనుకున్నాం..

**సితార సంస్థ గురించి:**

బడ్జెట్ గురించిఎపుడూ మాట్లాడరు. కంటెంట్ గురించి, క్వాలిటీ గురించి ఎక్కువ మాట్లాడతారు.. యువ ప్రతిభను ప్రోత్సహించటంలో ముందుంటారు.. సితార బ్యానర్‌లోపనిచేయటం సంతోషంగా ఉంది.

# దండకారణ్యంలో ఎదురుకాల్పులు

## ఇద్దరు మావోయిస్టుల మృతి

## ఇద్దరు బస్తర్ ఫైటర్స్‌కు గాయాలు

## పీడియా అటవీప్రాంతంలో ఘటన

**చర్ల, ప్రభాతవార్త :** ఛత్తీస్‌గఢ్ దండకారణ్యంలో నిత్యం కాల్పుల మోతతో దద్దరిల్లుతోంది. దండకారణ్యంలో పీడియా ప్రాంతం మావోయిస్టులకు పెట్టినకోట వంటింది. ఛత్తీస్‌గఢ్‌లోకి మావోయిస్టులు ఆరంగ్రేటం చేసిన దగ్గర నుంచి ఈ ప్రాంతానికి పోలీసు బలగాలు వెళ్లిన దాఖలాలు లేవు. ఈ ప్రాంతంలోని అంత తేలికగా ఎవరూ వెళ్ళడానికి సాహసించరు. ఎవరైనా ఈ ప్రాంతానికి వెళ్ళాలంటే మావోయిస్టుల పర్మిషన్ తప్పనిసరి. అటువంటి శత్రుదర్బేరిమైన ఈ ప్రాంతానికి భద్రతా బలగాలు చొచ్చుకు వచ్చాయి. బీజాపూర్, దంతెవాడ, సుకుమా, సరిహద్దు ప్రాంతమే పిడియా పూర్తి దండకారణ్యం ఎత్తున గుట్టలు కలిగి ఉంటుంది. ఈ అటవీ ప్రాంతం మావోయిస్టుల షెల్డర్ జోన్ చెప్పుకుంటారు.

మావోయిస్టుల అణచివేతే లక్ష్యంగా పనిచేస్తున్న బీజేపీ ప్రభుత్వం పోలీసు ఉన్నతాధికారులు మావోల షెల్టర్ జోన్‌లపై కన్నేసారు. ఈ క్రమంలో వారి ప్రాంతాలను ముందుగా గుర్తించి ఒక్కక్క ప్రాంతంపై దాడులు చేస్తున్నారు. అందులో బాగంగా శనివారం బీజాపూర్ దంతెవాడ సుకుమా జిల్లా డీఆర్జీ జవాన్లు బస్తర్ ఫైటర్స్ సీఆర్‌పీఎఫ్ ఉమ్మడి బలగాలు పిడియా ప్రాంతాన్ని చుట్టుముట్టాయి.

భద్రతా బలగాల రాకను ముందుగా గమనించిన మావోయిస్టులు కాల్పులు జరిపారు. మావోయిస్టులు కాల్పులు జరపడంతో విధిగా భద్రత బలగాలు సైతం ఎదురుకాల్పులు జరిపారు. ఇరువురి కొంత సేపు పరస్పర కాల్పులు జరిగాయి. కాల్పుల అనంతరం ఆ ప్రాంతాన్ని స్వాధీనం చేసుకుని శోధించగా ఇద్దరు మావోయిస్టు మృతదేహాలను గుర్తించి వాటిని తరలించే ప్రక్రియలో ముందుకు సాగుతుండగా భద్రతా బలగాల రాకను గుర్తించిన మావోయిస్టులు ఐఈడీ బాంబ్‌ను పేల్చారు.

ఈ ఘటనలో బస్తర్ ఫైటర్స్‌కు చెందిన ఇద్దరు జవాన్లు గాయపడ్డారు. జవాన్లకు గాయాలు అవ్వడంతో హుటాహుటిన పోలీసు ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. దీంతో హుటాహుటిన ఆ ప్రాంతానికి హెలికాప్ట్ పంపించారు. గాయపడిన వారు దంతెవాడ జిల్లాకు చెందిన వారని, ఆ జిల్లా ఎస్పీ గౌరవ్‌రాయ్ తెలిపారు. జవాన్లను చికిత్స నిమిత్తం హెలికాప్టర్ సాయంతో రాయ్‌పూర్ తరలించారు. మూడు జిల్లాల ఎస్పీలు జితేంద్రకుమార్‌యాదవ్, కిరణ్‌చవాన్ గౌరవ్‌రాయ్ ఎదురుకాల్పుల విషయాన్ని ధృవీకరించారు.



సావనీర్‌ను ఆవిష్కరిస్తున్న విసి ప్రొ.రవీందర్ యాదవ్ తదితరులు

# ఒయు ఇంజినీరింగ్ కళాశాలలో ముగిసిన టెక్నికల్ ఫెస్టివల్

## వివిధ డిపార్ట్‌మెంట్ల ఆధ్వర్యంలో సింపోజియం

**హైదరాబాద్ (తార్నాక), మార్చి 23, ప్రభాతవార్త:** ఒ.యూ ఇంజనీరింగ్ కళాశాలలోని ఆయా డిపార్ట్‌మెంట్లలో పలు రకాల పేర్లలో జాతీయ స్థాయి టెక్నికల్ ఫెస్టివల్(సింపోజియం) శని వారం ముగిసింది. సింపోజిఎయంలో భాగంగా విధార్థులు పలు విభాగాలల్లో పోటీలను నిర్వహించారు. రెండు రోజుల పాటు నిర్వహించిన ఈ పోటీలల్లో పలువురు విద్యార్థులు రాష్ట్ర వ్యాప్తంగా వివిద ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించి ఆకట్టుకున్నారు. దీంతో క్యాంపస్ సందడిగా మారింది. విధ్యార్థుల అభిప్రాయాలు, పరిశోధనల అనుభవాలను ఈ వేదికపైకి తీసుకువచ్చేందుకు ఈ సింపోజీయంలు ఎంతో దోహదపడుతాయని పలువురు అధ్యాపకులు, విధ్యార్థులు పేర్కొన్నారు.

**టెక్నోనెన్స్‌తో ఎలక్ట్రికల్ విద్యార్థుల సందడి**

ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విధ్యార్థులు టెక్నోనెన్స్ 2024 పేరుతో సింపోజియం నిర్వహించి ఆకట్టుకున్నారు. ఇందులలో భాగంగా పేపర్ ప్రజెంటేషన్, పోస్టర్ ప్రజెంటేషన్, నాస్ టెక్నాలజీ క్విజ్, టెక్నాలజీ క్విజ్, లైవ్ ప్రాజెక్టులు, షార్ట్ ఫిల్మ్, మేకింగ్ ఆఫ్ సర్క్యూట్, కల్చరల్ పోటీలను నిర్వహించారు. ఓ విద్యార్థి బ్యాటరీతో చేసిన సైకిల్ ఆకర్షనగా నిలిచింది. సివిల్ ఇంజనీరింగ్ విధ్యార్థులు నిర్మాణ్ పేరుతో సింపోజియం ఏర్పాటు చేసి విధ్యార్థులు ప్రతిభనకబరిచారు. విద్యార్థులు రూపొందించిన ఆధునాతన మూసి నమూనా ఆకట్టుకుంది. పేపర్ ప్రజెంటేషన్, టెక్నో జనరల్ క్విజ్, క్యాడ్ మానియా, ట్రెజర్ హంట్, సేవ్ ఆన్ స్టేజ్ తధితర అంశాల్లో పోటీలు నిర్వహించారు.

# చట్టవిరుద్ధంగా దత్తత తీసుకున్నందుకు కన్నడ నటి అరెస్టు



**బెంగళూరు, మార్చి 23:** కన్నడ నటి సోనుగౌడను బెంగ ళూరు పోలీసులు అరెస్టుచేసారు. ఉత్తర కర్ణాటక నుంచి ఎనిమిదేళ్ల బాలికను తాను దత్తత తీసుకున్నట్లుప్రకటించడంతో పోలీసులకు ఫిర్యాదులువెళ్లాయి. దత్తతకు సంబంధించిన ప్రమాణాలు, నిబంధనలను నటి అనుసరించ లేదని ఇది కేవలం ప్రచారం స్టంట్‌గా మాత్రమే చేసిందని పోలీసులు తెలిపారు. బాలల రక్షణ కార్యాలయం స్థానిక బెంగళూరుపోలీసులు జాయింట్ ఆపరేషన్‌లో చిన్నారిని తాము తీసుకునివెంటనేకన్నడ నటిని అరెస్టుచేసారు. సోనుగౌడ కన్నడ ఎంటిటి బిగ్‌బాస్ కంటెస్టెంట్‌గా నిలతిచింది. బాలల హక్కులను హరించివేసారన్న ఫిర్యాదుపై ఆమెకు నోటీసులు కూడా ఇచ్చామని బాలల హక్కుల సమితి వెల్లడించింది. ఆమె దత్తతతీసుకున్న బాలిక ఫోటోను సోషల్‌మీడియాలో పోస్టుచేసి నిబంధనలు అతిక్రమించిందన్నారు. విచారణ సమయంలోసోను పూర్తిగా మౌనంగానే ఉండ పోయిందని అందువల్ల కేవలంప్రచార ప్రహ సనం గానే భావించి ఆమెపై కేసునమోదు చేసామని, అంతేకాకుండా అమెను అరెస్టు చేసినట్లు బెంగళూరు పోలీసులు తెలిపారు.

# కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే ఆదివాసి హక్కుల రక్షణ

## ఎఐసిసి కార్యదర్శి, తెలంగాణ ఇన్‌చార్జి దీపాదాస్ మున్షి

**హైదరాబాద్,మార్చి 23,ప్రభాతవార్త :** కాంగ్రెస్ దేశంలో అధికారంలోకి వస్తేనే ఆదివాసి హక్కుల పరిరక్షణ జరుగుతుందని ఏఐసిసి కార్యదర్శి, తెలంగాణ ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ అన్నారు. శనివారం గాంధీభవన్‌లో ఆదివాసి కాంగ్రెస్ పార్లమెంట్ నియోజకవర్గాల కోఆర్డినేటర్ల సమావేశం జరిగింది. ఈసమావేశానికి ఏఐసిసి జనరల్ సెక్రటరీ తెలంగాణ ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర చైర్మన్ బెల్లయ్య నాయక్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ ఎన్నికలలో అత్యధిక స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలవడం కోసం గిరిజనులను ఎన్నికలలో పూర్తిగా భాగస్వాములు చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై తొలుత 17 నియోజకవర్గ కోఆర్డినేటర్ల అభిప్రాయం దీపాదాస్ తెలుసుకున్నారు. అనంతరం దీపాదాస్ మున్షీ మాట్లాడుతూ కోఆర్డినేటర్ల తండా, గిరిజన గూడెం ఇంటింటికి తిరిగి భారతీయ జనతాపార్టీ తూర్పు ఇండియా రాష్ట్రాలలో ఆదివాసిలపై సాగిస్తున్న దమకనకాండ రేపు ఇక్కడ కూడా అమలు చేసే ప్రమాదం ఉందని వారికి తెలియజేయాలని ఆమె కోరరు. పార్లమెంట్ స్థాయిలో గిరిజన బహిరంగసభలు కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. రాహుల్‌గాంధీ ప్రధానమంత్రి అయితేనే గిరిజన సమస్యలు పరిష్కారం అవుతాయని ఆమె తెలిపారు. గిరిజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు బెల్లయ్య నాయక్ మాట్లాడుతూ టిపిసిసి అధ్యక్షుడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆశించిన రీతిలో14 ఎంపి స్థానాలు గెలిపించడానికి ప్రతి గిరిజన కాంగ్రెస్ కార్యకర్త పూనుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఆర్ రఘునాయక్ గణేష్‌నాయక్, బిక్షపతినాయక్, తదితరులు పాల్గొన్నారు.

# మాదిగలను విస్మరిస్తే కాంగ్రెస్‌పై తిరుగుబాటు

## ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ



ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న మంద కృష్ణ మాదిగ తదితరులు

**హైదరాబాద్, మార్చి 23,ప్రభాతవార్త:** కాంగ్రెస్‌పార్టీ మాదిగలను విస్మరిస్తే తిరుగుబాటు తప్పదని ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అన్నారు. ఈమేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావవేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మంత్రివర్గంలో మాదిగలకు మంత్రి పదవులు, నామినేటెడ్ పోస్టుల్లో తీరని అన్యాయం జరుగుతుందని విమర్శించారు. రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలను కాదని ,మాల సామాజిక వర్గానికి పెద్దపీట వేస్తున్నారని ఆరోపించారు. నాగర్ కర్నూల్ టికెట్ మాదిగలకు ఇవ్వాల్సింది పోయి స్థానికేతరుడైన మాల సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికి కేటాయించారన్నారు. అంతే కాకుండా గతంలో దివంగత వెంకటస్వామి కొడుకులకు, ప్రస్తుతం ఆయన మనుమళ్లకు టికెట్ ఇస్తున్నారని, కాంగ్రెస్ కుటుంబ పాలనను ప్రోత్సహిస్తుం దడనాకి ఇదే నిదర్శనమన్నారు. ఎన్నివందల కోట్లు ఆ కుటుంబం నుంచి వచ్చాయో త్వరలో బయటపెడతామన్నారు.

సిఎం రేవంత్‌రెడ్డి మంత్రివర్గంలో ఎక్కువగా రెడ్లకే అవకాశం ఇచ్చారన్న మందకృష్ణ 2019లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో రేవంత్‌రెడ్డి గెలుపుకు మాదిగలంతా చేసిన కృషిని గుర్తుంచుకోవాలన్నారు. అనేక ఎన్నికల్లో మాదిగల ఓట్లతోనే కాంగ్రెస్ అభ్యర్థులు గెలిచారన్నారు. ఈపార్లమెంట్ ఎన్నికల్లో జనాభా దామాషాను దృష్టిలోపెట్టుకుని మాదిగలకు సీట్లు కేటాయించాలని లేనిపక్షంలో తగినబుద్ధి చెబుతామని హెచ్చరించారు.

# మంత్రి కొండా సురేఖతో ఎంపి రంజిత్‌రెడ్డి భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 23:** అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను హైదరాబాద్‌లోనే ఆమె నివాసంలో శనివారం ఎంపీ రంజిత్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై చర్చించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో నానాటికి పెరుగుతున్న విశ్వాసం, క్షేత్ర స్థాయిలో ప్రజాప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తున్న తీరును ఎంపీ రంజిత్‌రెడ్డి మంత్రికి వివరించారు.

# మల్కాజ్‌గిరి ఎంపి సిట్టింగ్ సీటుపై సిఎం ప్రత్యేక దృష్టి

## నియోజకవర్గ నాయకులతో తరచుగా సమీక్షలు



మల్కాజ్‌గిరి ఎంపి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులతో సమావేశమైన సిఎం రేవంత్‌రెడ్డి, పాల్గొన్న మల్కాజ్‌గిరి కాంగ్రెస్ అభ్యర్థి పి.సునితమహేందర్‌రెడ్డి తదితరులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 23, ప్రభాతవార్త :** మల్కాజ్‌గిరి పార్లమెంట్ సీటును ఎలాగైనా కాంగ్రెస్ పార్టీ దక్కించుకోవాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టిని సారించారు. నిత్యం మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులతో సమీక్షలు, సమావేశాలు నిర్వహిస్తున్నట్లు స్పష్టం అవుతుంది. మల్కాజ్‌గిరి కాంగ్రెస్ సిట్టింగ్ స్థానంగ భావించి ఎలాగైనా కాంగ్రెస్ ఎంపి సీటును కైవసం చేసుకోవాలని నిత్యం పార్టీ నాయకులతో సమీక్షిస్తున్నట్లు స్పష్టం అవుతుంది. శనివారం సిఎం రేవంత్‌రెడ్డి నివాసంలో మల్కాజ్‌గిరి కాంగ్రెస్ అభ్యర్థి పి.సునీతమహేందర్‌రెడ్డితో పాటు మల్కాజ్‌గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్‌లతోపాటు పలువురు కాంగ్రెస్ నాయకులు సిఎంతో సమావేశమయ్యారు. ఇప్పటికే సిఎం రేవంత్‌రెడ్డి రెండుసార్లు నియోజకవర్గ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించడం ప్రాధాన్యత సంతరించుకుంది.

# గంజాయి విక్రయిస్తే కఠినచర్యలు

## ఐదుగురు నిందితుల అరెస్టు

## 10 కిలోల గంజాయి పట్టివేత

## జగిత్యాల ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** గంజాయి సీలేరు ప్రాంతం నుండి జగిత్యాలకు తెచ్చి విక్రయాలు చేస్తున్న ఐదుగురు నిందుతులను అరెస్టు చేసినట్లు జగిత్యాల ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించిన ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ మాట్లాడుతూ జగిత్యాల డిఎస్పీ రఘుచందర్ పర్యవేక్షణలో, రూరల్ సిఐ ఆరిఫ్ అలీఖాన్, రాయికల్ ఎస్సై అజయ్, వారి సిబ్బంది రాయికల్ శివారులో శనివారం వాహనాలు తనిఖీ చేయగా ఇద్దరు వ్యక్తులు ఎ1, ఎ2లు బైక్‌పైన ఇటిక్యాల వైపు వెళ్తుండగా ప్రభుత్వ కళాశాల వద్ద వారిని పట్టుకొని విచారించగా వారి వద్ద గల కాలేజి బ్యాగులో 6 కిలోల ఎండు గంజాయి ఉన్నది. నిందితుల వద్ద నుండి గంజాయి, సెల్‌ఫోన్‌లు, బైక్ స్వాధీన పరచుకొని విచారించగా వారు చేసిన నేరం ఒప్పుకున్నారు. అలాగే మెట్‌పల్లి డిఎస్పీ ఉమా మహేశ్వర్‌రావు, పర్యవేక్షణలో, మెట్‌పల్లి సిఐ నవీన్, మల్లాపూర్ ఎస్సై కిరణ్‌కుమార్, వారి సిబ్బంది రేగుంట-గొర్రెపల్లి మద్య గల అటవీ దారిలో వాహనాలు తనిఖీ చేస్తుండగా ఒక వ్యక్తి ఎ1 నితిన్ బైక్‌పైన రేగుంట నుండి మల్లాపూర్ వైపు వెళ్తుండగా, అటవి దారిలో అతనిని పట్టుకొని విచారించగా అతని వద్ద గల 4 కిలోల ఎండు గంజాయి ఉన్నది. నిందితుని వద్ద నుండి గంజాయి, సెల్‌ఫోన్, బైక్ స్వాధీన పరుచుకొని విచారించగా అతడు చేసిన నేరం ఒప్పుకున్నాడు. ఇట్టి రెండు కేసులలో 10 కిలలో గంజాయిని, రెండు బైక్‌లను, 6 సెల్‌ఫోన్‌లను జప్తు చేయడమైనది. ఈ రెండు కేసులలో నిందుతుల దగ్గరి నుండి గంజాయి కొన్నవ్యక్తుల గురించి, నిందుతలకు గంజాయి అమ్మిన వ్యక్తుల గురించి దర్యాప్తు జరుగుతుంది.

# చర్మం వలిచి చెప్పులు కుట్టించి తల్లికి బహుమతి

## ఉజ్జయినిలో ఓ యువకుడి అనూహ్య చేష్టలు



**ఉజ్జయిని, మార్చి 23:** మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయిని ప్రాంతానికి చెందిన రౌనక్ గుర్జార్ తల్లిపై ఉన్న ప్రేమను అనూహ్యరీతిలో చాటుకున్నాడు. తన చర్మం వలిచి తల్లికి చెప్పులు కుట్టించి మరీ ఇచ్చాడు. అయోధ్యరాముడినుంచి పొందిన స్పూర్తితోనే తాను ఈపనిచేసినట్లు మీడియా కు చెప్పాడు. తాను ప్రతిరోజూ రామాయణం చదువుతానని, అందులో రాముడి పాత్ర తనను ఎంతో ప్రభావితంచేసిందని, అందులోనే తల్లికి తాను చర్మం ఒలిచి చెప్పులు కుట్టించినా మాతృమూర్తి రుణం తీర్చుకోలేమని చెపుతారని గుర్జార్ చెప్పాడు. అందువల్లనే ఇదే ఆలోచనతో తన చర్మం ఒలిచి తల్లికి చెప్పులు కుట్టించాలని నిర్ణయించుకున్నానని, ఇపుడు అదేవిధంగా చెప్పులు కుట్టించి తన తల్లికి బహుమతిగా ఇచ్చానని చెప్పాడు. స్వర్గం ఎక్కడో ఉండదని, తల్లితండ్రుల పాదాలచెంతనే ఉంటుందని, స్వర్గానికినిచ్చెన వంటివాడు తండ్రి అని, తల్లి ఆపై స్వర్గంగా మారుస్తుందని చెప్పాడు. ఉజ్జయినిలో జరిగిన ఒక కార్యక్రమంలో గుర్జార్ తన చర్మంతో తయారుచేసిన చెప్పులను అందించాడు. ఉజ్జయినిలో 14నుంచి 21వ తేదీవరకూ జరిగిన వేడుకల్లో గుర్జార్ తన తల్లికి తానే స్వయంగా చెప్పులు తొడిగాడు.

# నేటి నుంచి తుదివిడత ఇంటర్ మూల్యాంకనం

## వేగంగా కొనసాగుతున్న మూల్యాంకన ప్రక్రియ

## ఏప్రిల్ 10లోపు ముగిసే అవకాశం

**హైదరాబాద్, మార్చి 23, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఫిబ్రవరి 28 నుంచి ప్రారంభమై మార్చి 19తో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ముగిశాయి. మార్చి 14తో ప్రధాన సబ్జెక్టుల పరీక్షలు ముగియగా.. 15 నుంచి బ్రిడ్జికోర్సు పరీక్షలు ప్రారంభమై 19తో ముగిశాయి. ఈ నెల 16నుంచి ఇంటర్ జవాబుపత్రాల మొదటి విడత మూల్యాంకనం ప్రారంభం అయింది. 20 నుంచి రెండో విడత, 22 నుంచి మూడో విడత మూల్యాంకనం ప్రారంభం కాగా.. నేట (ఆదివారం) నుంచి తుది విడత మూల్యాంకనం ప్రారంభం కానుంది. ఇంటర్ జవాబు పత్రాలకు సంబంధించిన మూల్యాంకనం 16 మార్చి నుంచే ప్రారంభమైంది.

కొత్తగా భద్రాది కొత్తగూడెం జిల్లాలోనూ మూల్యాంకన కేంద్రం ప్రారంభం కాగా.. మొత్తం 16 కేంద్రాల్లో మూల్యాంకన ప్రక్రియ కొనసాగుతోంది. 16 నుంచి విడతల వారీగా లాంగ్వేజెస్, సబ్జెక్టుల మూల్యాంకనాన్ని ప్రారంభించారు. ఈ నెల 16 నుంచి ప్రారంభమైన మూల్యాంకనంలో ఇంగ్లీష్, తెలుగు, హిందీ, గణితం, పొలిటికల్ సైన్స్ జవాబు పత్రాల మూల్యాంకనం ప్రారంభమైంది.

20 నుంచి ఫిజిక్స్, ఎకనామిక్స్ జవాబు పత్రాల మూల్యాంకనం, ఇక మూడో విడతలో మార్చి 22 నుంచి కెమిస్ట్రీ, కామర్స్ జవాబు పత్రాల మూల్యాంనం ప్రారంభం అయింది. ఇక తుది విడత మూల్యాంకనం నేటి(మార్చి24) నుంచి హిస్టరీ, బోటనీ, జువాలజీ జవాబు పత్రాల మూల్యాంకనంను ప్రారంభం కానుంది. ఏప్రిల్ 10లోపుగా మూల్యాంకనాన్ని పూర్తి చేయాలని అధికారులు భావిస్తున్నారు. మూల్యాంకనం ముగిసిన అనంతర ప్రక్రియను ఏప్రిల్ 11 నుంచి కొనసాగించనున్నారు.

# మైనర్ బాలికలపై అత్యాచారం

## నిందితునికి ప్రతి కేసులో 20 యేళ్ల కఠిన కారాగార శిక్ష

## ప్రతి కేసులో రూ.5 వేల జరిమానా

## ముగ్గురు బాధిత బాలికలకు ఒక్కొక్కరికి రూ.3 లక్షల పరిహారం

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** గొల్లపల్లి మండలం దట్నూర్ గ్రామానికి చెందిన కొడిమ్యాల హరికృష్ణ అలియాస్ హరీష్ గ్రామంలో కిరాణా దుకాణాన్ని నిర్వహిస్తుంటాడు. నిత్యవసర సరుకులు కొరకు దుకాణానికి ఒంటరిగా వచ్చే బాలికలను టార్గెట్‌గా చేస్తాడు. బాలికలకు తన సెల్‌ఫోన్ ఇచ్చి గేమ్స్ ఆడుకోమని చెప్పి మెల్లగా దగ్గరికి వచ్చి సెల్‌ఫోన్‌లో బూత్ వీడియోలు బొమ్మలను బాలికలకు చూపెడుతూ వారిపై లైంగిక దాడి చేసేవాడు. బాలికలను బెదిరించి బైక్‌పై ఎక్కించుకొని బహిరంగ ప్రదేశాలకు తీసుకెళ్లి అఘాయిత్యానికి పాల్పడేవాడు. దీని గురించి ఇంట్లో చెబితే పోలీసులు వస్తారు. మీ పరువు పోతుందని బాలికలను భయభ్రాంతులకు గురిచేసి ఎవరికి చెప్పకుండా చేసేవాడు. ఈ విధంగా గ్రామంలోని ముగ్గురు బాలికలపై హరికృష్ణ లైంగిక దాడికి పాల్పడ్డారని గ్రామానికి చెందిన ఒక వ్యక్తి హరికృష్ణ చేస్తున్న వికృతి చేష్టలను గమనించి బాలికల తల్లిదండ్రులను సమాచారం అందించడం జరిగింది. ముగ్గురు బాలికల తల్లులు 2022 ఏప్రిల్ 7వ తేదిన ఇచ్చిన ఫిర్యాదు మేరకు క్రైమ్ నెంబర్ 75/2022, 76/2022, 77/2022, సెక్షన్స్ 376(ఎబి), 506 ఐపిసి సెక్షన్ 5 అండ్ 6 ఆఫ్ పోక్సో చట్టం కింద గొల్లపల్లి పోలీస్ అప్పటి ఎస్సై శ్రీధర్‌రెడ్డి కేసు నమోదు చేయగా ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ కోటేశ్వర్ జగిత్యాల డిఎస్పీ ప్రకాష్ కేసును విచారించడం జరిగింది. పిపి కోర్టు డ్యూటీ అధికారులు సాక్షులను ప్రవేశపెట్టగా సాక్షులను విచారించిన న్యాయమూర్తి నీలిమ నిందితునిపై నేరు రుజువుకాగా నిందితుడికి ఒక్కొక్క కేసుకు 20 సంవత్సరాల చొప్పున కారాగార శిక్ష రూ.5 వేలు జరిమానా, బాధిత బాలికలకు ఒక్కొక్కరికి 3 లక్షల రూపాయల పరిహారం చెల్లించాలని జిల్లా న్యాయమూర్తి నీలిమ తీర్పునిచ్చారు

. ఈ కేసులో పిపిసి బాల త్రిపుర సుందరి, ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్స్‌గా డిఎస్పీ ప్రకాష్, ఇన్స్పెక్టర్ కోటేశ్వర్, ధర్మపురి సిఐ రామ్ నరసింహారెడ్డి, గొల్లపల్లి ఎస్సై సతీష్, సిఎమ్ఎస్ ఎస్సై రాజునాయక్, కోర్టు కానిస్టేబుల్స్ డి.ఎల్లయ్యశ్రీధర్, సిఎమ్ఎస్ కానిస్టేబుల్స్ కిరణ్, రాజులు నిందితులకి శిక్ష పడడంలో కోర్టుకు సాక్షాదారాలు అందించడంలో ప్రముఖ పాత్ర వహించడం జరిగిది.

కేసులో నిందితులకు శిక్ష పడడంలో కృషి చేసిన పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అభినందించారు.

# భద్రాద్రిలో భారీగా గంజాయి పట్టివేత

## రూ.16,66,000ల విలువైన సరకు స్వాధీనం

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :** భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పట్టణంలోని శుక్రవారం ఫారెస్టు చెక్‌పోస్టు వద్ద పట్టణ ఎస్సై విజయ్‌లక్ష్మీ తన సిబ్బందితో వాహనాల తనిఖీలు నిర్వహిస్తుంచారు. ఈ తనిఖీల్లో ఓ బొలెరో వాహనాన్ని తనిఖీ చేయ డం కొరకు ఆపుటకు ప్రయత్నించగా ఆపకుండా వెళ్లాడంతో అనుమానం వచ్చిన పోలీసులు వాహనంను ఆపి తనిఖీ చేసి ప్రభుత్వ నిషేధిత గంజాయి ఉన్నట్లు నిర్ధారించారు. దీంతో వెంటనే వాహనంను, వాహన దారుడిని అదుపులోకి తీసుకుని విచారణ నిమిత్తం పోలీసు స్టేషన్‌కు తరలించారు. విచారణ అనంతరం శనివారం పట్టుబడిన గంజాయి వివరాలను పట్టణ సీఐ సంజీవరావు, ఎస్సై విజయలక్ష్మి పాత్రికేయులకు వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. సిద్దిపేట జిల్లాకు చెందిన కోటగిరి గణేష్ అనే వ్యక్తి డ్రైవింగ్ ద్వారా వచ్చే ఆదాయం ఖర్చులకు సరిపోకపోవడం వలన సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశ్యంతో తన చిన్ననాటిస్నేహితుడు అయిన మహారాష్ట్ర రాష్ట్రంలోని షోలాపూర్‌కు చెందిన రాజన్ అను వ్యక్తిని కలిసి చెప్పగా, అతను గంజాయి వ్యాపారం చేస్తున్నానని, దాని కోసమే ప్రత్యేకంగా కొనుగోలు చేసిన ఏపీ28డీకే 6558 బొలెరో వాహనానికి డ్రైవర్‌గా పనిచేస్తే ఎక్కువ డబ్బులు ఇస్తానని చెప్పడంతో ఒప్పుకుని, అతని వద్ద నుంచి ఆ వాహనంలో బయలుదేరి చింతూరు పరిసర ప్రాంతాల నుంచి గంజాయిని లోడ్ చేసుకుని వెళ్తున్నాడని విచారణలో తేలిందని పేర్కొన్నారు. పట్టుబడిన గంజాయి బరువు 66 కిలోల 670 గ్రాములు ఉందని, దీని విలువ రూ.16,66,000 ఉంటుందని వెల్లడించారు. ఈ విషయమై కేసు నమోదు చేసి గంజాయి రవాణా చేస్తూ పట్టుబడిన గణేష్ అను నిందితుడిని రిమాండ్‌కు తరలించి, రెండో వ్యక్తి గురించి దర్యాప్తు చేపట్టడం జరిగిందని వెల్లడించారు. జిల్లాలోనూ యువత మత్తు పదార్ధాలను వినియోగించే ప్రదేశాలను గుర్తించడం జరిగిందని, ఎవరై నా మత్తుపదార్ధాలను తీసుకొంటున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

# రైతులను దగా చేసిన బిఆర్‌ఎస్ ప్రభుత్వం

## విత్తనాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ తెలంగాణ కిసాన్ సెల్ చైర్మన్ అన్వేష్‌రెడ్డి

**హైదరాబాద్, మార్చి 23,ప్రభాతవార్త:** రైతులకు కేంద్రప్రభుత్వం అమలు చేసే పంటల బీమా పథకం అమలు కాకుండా అడ్డుపడి వరిధాన్యంకు బోనస్ వంటివి చెల్లించకుండా గత ప్రభుత్వం దగా చేసిందని కానీ తెలంగాణలో ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం ఇక రైతుచెల్లించాల్సిన బీమాప్రీమియం వాటను చెల్లిస్తూ కేంద్రపంటలబీమా పథకంలో చేరి రైతుకు న్యాయంచేస్తుందని విత్తనాభివృద్ధికార్పొరేషన్ చైర్మనన తెలంగాణ కిసాన్ సెల్ చైర్మన్ అన్వేష్‌రెడ్డి అన్నారు. శనివారం కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ అన్వేష్‌రెడ్డికి విత్తనాభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ ఇచ్చినందుకు ముఖ్యమంత్రిరేవంత్‌రెడ్డికి డిప్యూటి సిఎం మల్లు భట్టీ విక్రమార్కకు కృతజ్ఞతలు తెలిపారు.

జిల్లా నుంచి వచ్చిన నాయకులు కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడిని సన్మానించారు. ఏప్రిల్ మొదటి వారం నుంచి ఉమ్మడి జిల్లాల వారిగారైతుసదస్సులను ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. లోక్‌సభ ఎన్నికలలో రైతులు బిఆర్‌ఎస్‌ను, బిజెపిని తిరస్కరించి కాంగ్రెస్‌కు ఓటు వేసేందుకు మానసికంగా సిద్దపడ్డారని గత నాలుగు నెలలుగా రైతుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రిరేవంత్‌రెడ్డి ఎనలేని సేవలు చేస్తున్నారని ఆయన తెలిపారు. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన బిజెపి రైతులను అణిచివేస్తున్నదని దుయ్యబట్టారు. సామినాథన్‌కమిటీసిఫార్సులు అమలు చేయలేదని ఆగ్రహంవ్యక్తం చేశారు. రాహుల్ గాంధీమద్దతుధరకు గ్యారెంటీ ఇస్తున్నారని తెలిపారు. రాబోయే లోక్‌సభ ఎన్నికలలో ప్రతి కిసాన్ సెల్ నాయకుడు అభ్యర్థుల గెలుపుకోసం పనిచేయాలని సూచించారు.




# ఐపిఎల్‌లో కోహ్లీ ఖాతాలో మరో సూపర్ రికార్డు

## 12 వేల పరుగులతో 6వ స్థానంలో స్టార్ బ్యాటర్

**హైదరాబాద్, మార్చి 23, ప్రభాతవార్త:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2024 సీజన్ 17లో భాగంగా జరిగిన తొలి మ్యాచ్‌లో రాయల్ చాలెంజర్స్ బెంగుళూరు స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ టీ 20 కెరీర్‌లో మరో ఘనత సాధించారు. తన కెరీర్‌లో 12,000 పరుగుల మైలురాయిని అందుకున్నాడు. 360 ఇన్నింగ్స్‌లో 41.21 యావరేజ్, 133.42 స్ట్రైక్‌రేట్‌తో ఈ మార్క్‌ను అందుకున్నాడు. వేగంగా ఈ మైలు రాయిని అందుకున్న రెండో బ్యాటర్‌గా నిలిచాడు. అంతకుముందుకు క్రిస్ గేల్ 343 ఇన్నింగ్స్‌లో ఈ ఫిట్‌ను అందుకుని ఈ జాబితాలో ముందు నిలిచాడు. ఆ తర్వాతి స్థానాల్లో 13,360 పరుగులతో పాక్ షోయబ్ మాలిక్ 12,900 పరుగులతో విండీస్ పోలార్డ్, 12,319 పరుగులతో ఇంగ్లాండ్ ప్లేయర్ అలెక్స్ హేల్స్, 12,065 పరుగులతో ఆస్ట్రేలియా స్టార్ ఓపెనరల్ డేవిడ్ వార్నర్ ఉన్నారు. ఇప్పుడు ఈ జాబితాలో కోహ్లీ చేరాడు. కోహ్లీ చేసిన మొత్తం 12 వేల పరుగుల్లో 4,037 పరుగులు టీమ్ ఇండియా తరపునవి కాగా, రాయల్ చాలెంజర్స్ బెంగుళూరు తరపున 7,693 పరుగులు, ఇతర టోర్నీల్లో మరో 270 పరుగులు సాధించాడు. ఇక టీమ్ ఇండియా ఆటగాళ్లలో రోహిత్ శర్మ 11,156 పరుగులు చేసి కోహ్లీకి దగ్గరగా ఉన్నాడు. కోహ్లీ టీ 20 కెరీర్‌లో 8 టీ 20 సెంచరీలు ఉన్నాయి. అందులో ఏడు ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లోనే సాధించాడు. మొత్తంగా టీ 20ల్లో అత్యధిక పరుగులు సాధించిన జాబితాలో ఆరో స్థానంలో నిలిచాడు. క్రిస్ గేల్ 14,562 పరుగులతో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. కాగా గత కొద్ది రోజులుగా కోహ్లీ మ్యాచ్‌లకు దూరంగా ఉన్నాడు. కొడుకు పుట్టడంతో రెండు నెలలు ఆటకు అందుబాటులో లేడు. ఈ శుక్రవారమే ఐపీఎల్ 2024 తొలి మ్యాచ్‌కు మైదానంలోకి అడుగుపెట్టాడు. కానీ తన తొలి మ్యాచ్‌లో అంత మంచి ప్రదర్శన చేయలేదనే చెప్పాలి. సాధారణంగా ఫస్ట్ బాల్ నుండే దూకుడు ప్రదర్శన చేసి పరుగులు చేసే కోహ్లీ చెన్నైతో జరిగిన మ్యాచ్‌లో ఆచితూచి బ్యాటింగ్ చేశాడు. ఇన్నింగ్స్ మొదటి బంతికి సింగిల్ తీసిన అతడు నాలుగో ఓవర్ ఫస్ట్ బాల్‌కు కానీ మళ్లీ బ్యాటింగ్‌కు రాలేదు. ఈ లోగా డుప్లెసిస్ 30 పరుగులు సాధించాడు. ఐదో ఓవర్లో డుప్లెసిస్ 35 పరుగుల వద్ద ఔట్ అవ్వగా అప్పటికీ కోహ్లీ 3 పరుగులే చేశాడు. ఆ తర్వాత కూడా నెమ్మదిగానే ఆడాడు. బంతిని మిడిల్ చేయడంలోనూ కాస్త ఇబ్బందిని ఎదుర్కొన్నాడు. చివరకు ముస్తాఫీజుర్ బౌలింగ్‌లో రచిన్‌కు క్యాచ్ ఇచ్చి ఔట్ అయ్యాడు.

# ఐపిఎల్ బరిలో హయ్యెస్ట్ ప్లేయర్

## ఒక్కో బంతికి రూ.7 లక్షల పైగా రేటు

**హైదరాబాద్, మార్చి 23, ప్రభాతవార్త:** ఇండియన్ ప్రీమియర్ లీగ్-2024 (ఐపీఎల్) 17వ సీజను ప్రారంభమైంది. వేలంలో అత్యధిక ధర పలికిన ఆటగాళ్ల ప్రదర్శనలపై ఆశలు పెంచుకున్న అభిమానుల్లో అంచనాలు భారీగా పెరిగిపోతున్నాయి. ఇందులో ఒక్కడై ఐపీఎల్ చరిత్రలోనే అత్యంత ఖరీదైన ఆటగాడిగా ఉన్న స్టార్ పేసర్ మిచెల్ స్టార్క్ పర్ఫార్మెన్స్ కోసం కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) టీమ్ తోపాటు, అభిమానులు తదితరులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఐపీఎల్ 17వ సీజన్‌కు ముందు 2023 చివరల్లో మినీ వేలం నిర్వహించారు. ఈ వేలంలో ఆస్ట్రేలియా ఆటగాళ్లు మిచెల్ స్టార్క్, కమిన్స్ అత్యధిక ధరకు అమ్ముడయ్యారు. అందులో పేసర్ మిచెల్ స్టార్క్ కోసం కోల్‌కతా నైట్ రైడర్స్ ఏకంగా 24.75 కోట్ల రూపాయలు వెచ్చించి వేలంలో పాడుకుంది. ఇది ఐపీఎల్ హిస్టరీలో అత్యధిక ధర కావడం విశేషం. ఈ క్రమంలో



స్టార్క్ వేసే ఒక్కో బంతి విలువ దాదాపు 7.35 లక్షల రూపాయలుగా ఉంటుందని అంచనా. ఐపీఎల్‌లో ఏ జట్టైనా కనీసం 14 మ్యాచ్‌లు ఆడుతుంది. స్టార్క్‌ను భారీ రేటుకు దక్కించుకున్నందున అతడిని ఏ ఒక్క మ్యాచ్‌లోనూ బెంచ్‌కు పరిమితం చేసే ఛాన్స్ లేదు. ఈ లెక్కన స్టార్క్ అన్ని మ్యాచ్‌లను ఆడాల్సి ఉంటుంది. ఇక ప్రతీ మ్యాచ్‌లో ఏ బౌలర్ అయినా గరిష్టంగా 4 ఓవర్లు బౌలింగ్ చేస్తాడు. ఈ లెక్కన ఈ ఐపీఎల్‌న సీజన్‌లో అన్ని మ్యాచ్‌ల్లో కలిపి స్టార్క్ 56 ఓవర్లు బౌలింగ్ చేసే అవకాశం ఉంటుంది. అంటే స్టార్క్ వేసే ఒక్కో బంతికి దాని విలువ సుమారు 7.35 లక్షల రూపాయలుగా లెక్కకట్టారు. కాగా 2012, 2014లో ఐపీఎల్ ట్రోఫీలు గెలిచిన కోల్‌కతా నైట్ రైడర్స్ (కెకెఆర్) మూడో టైటిల్ గెలవాలనే కసితో వేలంలో పోటీపడి మిచెల్ స్టార్క్‌ని అంత భారీ రేటు పెట్టి కొనుగోలు చేసింది. అయితే స్టార్క్ రాయల్ చాలెంజర్స్ బెంగుళూరు తరపున 2014, 2015లో రెండు ఐపీఎల్ సీజన్లలో మాత్రమే ఆడాడు. ఆ తర్వాత 2018లో మరోసారి వేలంలో అమ్ముడైనా, బరిలోకి మాత్రం దిగ లేదు. దీంతో చాలా కాలం తర్వాత బరిలో దిగనున్న స్టార్క్‌పై అభిమానులు గంపెడాశలు పెట్టుకున్నారు. ఈ లెజెండరీ బౌలర్ ఐపీఎల్ రీఎంట్రీతో కోలక్‌కత్తా నైట్ రైడర్స్‌కు మూడో కప్పు అందించడంలో కీలక పాత్ర పోషిస్తాడని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు. ఇక కోల్‌కతా నైట్ రైడర్స్ ఐపీఎల్ 2024లో తొలి మ్యాచ్ ఈ నెల 23వ తేదీన సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో తలపడనుంది.



# స్విస్ ఓపెన్ టోర్నమెంట్‌లో ..
# సెమీస్‌కు శ్రీకాంత్

## ఇంటిదారి పట్టిన ప్రియాన్షు

**హైదరాబాద్, మార్చి 23, ప్రభాతవార్త:** ప్రతిష్టాత్మక స్విస్ ఓపెన్ సూపర్ 300 టోర్నమెంట్‌లో భారత షట్లర్లకు మిశ్రమ ఫలితాలు ఎదురయ్యాయి. స్టార్ ఆటగాడు కిడాంబి శ్రీకాంత్ సెమీ ఫైనల్‌కు దూసుకెళ్లగా యువ కెరటం ప్రియాన్షు రజావత్ క్వార్టర్స్‌లోనే ఇంటిదారి పట్టాడు. కిరణ్ జార్జిలు క్వార్ట్స్‌కు దూసుకెళ్లారు. శనివారం జరిగిన క్వార్టర్స్‌లో భారత స్టార్ ఆటగాడు శ్రీకాంత్ తన రాకెట్ పవర్ చూపించాడు. చైనీస్ తైపీకి చెందిన చియా హావో లీని వరుస సెట్లలో 21-10, 21-14తో చిత్తుగా ఓడించాడు. ఫైనల బెర్తు కోసం చైనీస్ తైపీ షట్లర్ లిన్ చు యూతో తలపడనున్నాడు. ఇక భారత వర్ధమాన ఆటగాడు రజావత్ క్వార్టర్స్ దాట లేకపోయాడు. ఈ టోర్నీలో అద్భుత ఆటతో సెమీస్ చేరేలా కనిపించిన రజావత్ తదుపరి చైనీస్ తైపీ ఆలగాడు చౌ థియెనె చెన్ ధాటికి చేతులెత్తేశాడు. హోరాహోరీగా ఇరువురు మధ్య జరిగిన మ్యాచ్‌లో 15-21, 19-21తో అనూహ్యంగా ఓటమిపాలయ్యాడు.

# ఇటిఎఫ్‌లలో ఫండ్స్ పెట్టుబడులకు సెబి బ్రేక్

**ముంబై, మార్చి 23:** మ్యూచువల్ ఫండ్లలోకి పెట్టుబడులు వెల్లువెత్తుతుండడంతో నియంత్రణ సంస్థ సెబి పలు నిర్ణయాలు తీసుకుంటోంది. లిక్విడేషన్ సహా పలు సమస్యల పరిష్కారానికి ఆచితూచి అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా ఇటిఎఫ్‌ల గురించి ఆయా అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీలకు కీలక ఆదేశాలు జారీ చేసింది. విదేశీ ఇటిఎఫ్‌లలో ఇన్వెస్ట్ చేసే ఫండ్స్‌పై నియంత్రణ సంస్థ సెబి ఆందోళన వ్యక్తం చేసింది. వాటిలోకి పెట్టుబడులు స్వీకరించడాన్ని నిలిపివేయాలని అసోసియేషన్ ఆఫ్ మ్యూచు వల్ ఫండ్స్ ఆఫ్ ఇండియా (ఎఎంఎఫ్ఐ)ని ఆదేశించింది.
ఇందుకు అనుగుణంగా ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరింది. ఇతర దేశాల ఫండ్స్, స్టాక్స్‌లో మ్యూచువల్ ఫండ్ పరిశ్రమ పెట్టుబడి పరిమితి 7 బిలియన్ డాలర్లు. జనవరి 2022లో ఈ లిమిట్‌ను ఇండస్ట్రీ క్రాస్ చేసింది. ఇది ముగిసిన దాదాపు రెండు సంవత్సరాల తర్వాత తాజా చర్యలకు సెబి ప్రతిపాదిం చింది. అయితే ఇప్పుడు విదేశీ ఇటిఎఫ్‌లలో పెట్టుబడి పరి మితి ఒక బిలియన్ డాలర్లను కూడా దాటయబోతుండడం విశేషం. విదేశీ మార్కెట్లలో రెండు రకాల మ్యూచువల్ ఫండ్ పథకాలు పెట్టుబడి పెడుతుంటాయి. వీటిలో




మొదటిదానిలో నేరుగా విదేశాల్లో షేర్లను కొనుగోలు చేస్తాయి. వీటి పరిమితి 7 బిలియన్ డాలర్లు. ఇక రెండో విధానంలో ఒక బిలిన్ డాలర్ల పరిమితి మేరకు ఫండ్ ఆఫ్ ఫండ్స్ విదేశాల్లోని ఇటిఎఫ్‌ల యూనిట్లను కొనుగోలు చేస్తుంటాయి. సెబి తాజా నిర్ణయం ఈ రెండింటిపైనా ప్రభావం చూపుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు.




# రిటైల్ ఇన్వెస్టర్లకు సిప్ ఎంతో మేలు




**ముంబై, మార్చి 23:** స్టాక్ మార్కెట్లలో వస్తున్న భారీ లాభాలను చూసి ఈ మధ్య మ్యూచువల్ ఫండ్స్‌లో ఇన్వెస్ట్ చేసేవారి సంఖ్య పెరు గుతూ పోతోంది. నెలనెలా చిన్న మొత్తంలోనూ పెట్టుబడి పెట్టే సిప్, ఎస్‌డబ్ల్యూపి అనే రెండు పదాలు వినిపిస్తూ ఉంటాయి. కానీ వాటి గురించి చాలా మందికి పూర్తి అవగాహన ఉండదు. మ్యూచువల్ ఫండ్స్ భారీ రిటర్న్ లను జనరేట్ చేయడానికి ముఖ్య కారణం ఆర్థిక క్రమశిక్షణ అని చెప్పవచ్చు. ప్రతి నెలా ఓ క్రమ పద్ధతిలో సిప్ (సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్) ద్వారా పెట్టు బడి పెడు తుండడం వల్ల కాంపౌండింగ్ బెనిఫిట్ పొందవచ్చు. తద్వారా మార్కెట్లు పెరుగుతూ పోతున్న వేళ సిప్ చేస్తూ భారీ కార్పస్ సృష్టించవచ్చు. ఎస్‌డబ్ల్యూపి (సిస్టమాటిక్ విత్‌డ్రాయల్ ప్లాన్) మాత్రం ఇందుకు భిన్నంగా ఉంటుంది. మార్కెట్లు పడిపోయినప్పుడు, ఫండ్స్ సరిగా పెర్ఫార్మ్ చేయని సమయంలో దీని అవసరం ఏర్పడుతుంది. ఎందుకంటే అవి తిరిగి కోలుకోవడానికి ఎక్కువ సమయం పట్టవచ్చు. అదే సమయంలో డబ్బు అవసరం అయితే మొత్తం పోర్ట్‌ఫోలియోని విక్రయించాల్సి న అవసరం లేకుండా ఎస్‌డబ్ల్యూపి సహాయపడుతుంది. సిప్ ఇన్వెస్ట్‌మెంట్ సాధనం అయితే ఎస్‌డబ్ల్యూపి విత్‌డ్రాయల్ ప్రొడక్ట్. రెండింటి కలయికను సరిగ్గా వినియోగిస్తే సులభంగా క్రమశిక్షణతో కూడిన ఆర్థిక స్వాతంత్ర్యం సొంతం అవుతుం ది. మార్కెట్లలో హెచ్చుతగ్గులకు ఏమాత్రం భయపడాల్సి న అవసరం ఉండదు. ప్రారంభ పెట్టు బడి తక్కువే అయినా ఆదాయం పెరిగేకొద్దీ పెట్టుబడిని పెంచుతూ పోతే దీర్ఘ కాలంలో మ్యూచువల్ ఫండ్స్ ద్వారా మంచి రిటర్న్లు జనరేట్ చేయవచ్చని నిపుణులు చెబుతు న్నారు.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Plot No. 12213A, Industrial Estate, JedcherlaMandal, Mahaboobnagar-509301 Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. RNI No. APTE:/2002/09201